Substance, paper. Size, 14⅝ × 9½ inches. Pages, 67. Lines, 39 on a page. Character, Telugu. Condition, very much injured and worm eaten. Appearance, very old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol. 31*a*. The other works herein are—Jangama-Kālaññānamu. 1*a*, Ēgaṇṭivari vacanamulu 13*a*, Rāma-stavarājamu 17*a*, Complete in three āśvāsas.

The story is the same as described under No. 316 ante and R. No. 185*b*. The name of the author is Iṭikala Timmayya, son of Cennama seṭṭy and Lakṣmāmba. Date of transcription—Wednesday the first day of the bright fortnight of the lunar month Śrāvaṇa in the year Pramōdūta.

Name of the Scribe.—Govindappa of Kāvērisamudramu.

Beginning :

క. శ్రీశైల వంశభూషణుఁ-డాశ్రితజన లోకవినుతుఁ డతులితమహిమో
ల్లాసియగు కృష్ణమాహ్వయ-దేశికుఁడిల మాకునిచ్చు దివ్యవరంబుల్.

* * * *

త్రిపుట.

కరులవశమై మెలగుకామినిఁ బ్రాణపదముగ రొమ్మునందిడి
మరులుగొల్పిన శ్రీజనార్దను మదిఁదలంతుఁగా.

* * * *

అటతాళము.

అక్కజముగు వెలఁబోని ఫణిమణు-లనురతలల పేరులు
చక్కఁదాల్చిన హరుని నగరే-శ్వరునిఁగొలుతుఁగా.

* * * *

వ. అని బృందారకవందితచరణారవింద యగు వింధ్యవాసిని నేమని వినుతింపు చున్నాఁడన.

జంపె.

కరివైరి నిజవాము కరసీమ నెలకొన్న
కరివైరి దళశోభితాకారిఁ దలఁతుఁగా.

* * * *

వ. అని కన్యకాపరమేశ్వరి నేమని వర్ణింపుచున్నాఁడు.

అటతాళము.

క్షీరసాగరమందు వెడలిన సిరియనంగ
ముదమునఁ
జేరి వైశ్యకులాబ్ధిఁబొడమిన చెలువఁదలఁతుఁగా.

* * * *

వ. అని గురుకరుణాసముద్రుండగు రామభద్రునకు షష్ట్యంతములు చెప్పెనటు వెటువలెను.

కుఱుచ జంపె.

సురరాజపాలునకుఁ బరమశీలునకుఁగా
దశరథకుమారునకు నసమశూరునకుఁగా.

* * * *

వ. అంకితంబుగా నా యొనర్పంబూనిన కన్యకాపురాణంబను యక్షగానంబునకుఁ గథాక్రమం బెటువలెను.

End :

వ. ఇటువలె (పెనుగొండపురమునందు) సకలజనానందంబై పొలుపొందుచున్న యద్దివ్యమంటప గర్భగృహ మధ్యసింహాసనంబునందు గంగానదీప్రాంత్యంబులనుండి తెచ్చిన లింగంబు శాస్త్రోక్తంబుగాఁ బ్రాణప్రతిష్ఠగావించి తదనంతరంబున నక్కన్యకాపరమేశ్వరికిఁ బ్రతిరూపంబుగా సువర్ణవిగ్రహంబు నిలిపి షోడశోపచారంబు లొనరి గో భూ హిరణ్యాది షోడశ మహాదానంబులు భూసురాగ్రేసరుల కొసంగి నిత్యమహోత్సవంబులు సేయుచు సుఖస్థితినుండి రంత సంతోషాతిశయంబున రాజరాజనరేంద్రుం డమిత బల సమేతంబుగా నేతెంచి యనేక సన్మానంబులు గావించి యష్టాదశ పట్టణంబులకు విరూపాక్షు నభిషిక్తుంజేసి వస్త్రమాల్యాభరణ కర్పూర తాంబూలంబు లందరికిఁ బొందుగా నొసంగి తన నిజపట్టణంబునకుం జనియెనని సాలంకాయన యతివరేణ్యుండు వైశ మునులకుం జెప్పె నివ్విధంబున.

Colophon :

ద్విపద.

అని జానకీమనోహరుని పేరఁ-గనకాంబరుని పేరఁ గమలాక్షు పేర

*　　　*　　　*　　　*

అంకితంబుగసంతతానందముగను-గొంకకీగతిఁ జంద్రకులగోత్రజుండు
రమణీయగుణవార్ధి రాజమాన్యుండు-కొమరొప్ప నిటికెల గురువయాధిపుఁడు
నాతని ప్రియపుత్రుఁ డమితపుణ్యుండు-గోత్రామరశ్రేణి కృపగలవాఁడు
చతురుండు చెన్నమసెట్టి యాఘనుని-సతియగు లక్ష్మాంబ జలజాతనేత్ర
అమ్మహాసాధ్వి గర్భాంబుధియందు-జన్మించె సంపూర్ణ జలజారికరణి
సమ్మతి శ్రీరామ చంద్రు సత్కృపను-దిమ్మనాహ్వయుఁడన ధీరమానసుఁడు
ధరణి శ్రీవిష్ణు దాసానుదాసుండు-సరససుభాషణ శాంతచిత్తంబు [(లు)
లలరుబుచ్చనసంగ నాఖ్యులనంగఁ-గలితసత్పుత్రులు గల (ఘన) యశోధనుఁడు
గురువయాగ్రజుఁడు శ్రీ గురుసేవపరుఁడు-గురుతరవాణిజ్య కులసంభవులను
రక్షించు కన్యకా రమణిచారిత్ర-యక్షగానముఁజెసె నెనయంగ సకల
బాంధవజనవిప్ర పాదసేవకుఁడు-ఆంధ్రకవిశ్రేష్ఠు లాశీర్వదింపఁ
బొందుగాఁ జెప్పెను బొగడొందఁగాను-అందులోపలఁ దృతీయాశ్వాస మయ్యె.

*　　　*　　　*　　　*.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు

పద్యకావ్యముగానున్న కన్యకాపురాణపు కథయే మూఁడాశ్వాసముల యక్షగానముగా రచింపఁబడినది. చెన్నమసెట్టికి లక్ష్మాంబకుఁ గుమారుఁడయిన యిటికల తిమ్మయ్య దీనికిఁ గర్త. ఇతఁడు వైశ్యుఁడు. కవినిగూర్చి విశేషము లుదాహృత గ్రంథభాగమునఁ జూచునది.

గ్రంథాంతమం దీవ్రాఁత గలదు.

"ప్రమోదూతనామ సంవత్సర శ్రావణ శుద్ధ ప్రథమా బుధవారం సరికి కావేరి సముద్రము గోవిందప్ప వ్రాసిన కన్యకచరిత్ర సంపూర్ణము."

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1a జంగమ కాలజ్ఞానము, 13a ఏగంటివారి వచనములు, 17a రామస్తవరాజము.

No. 1844. కపోత వాక్యము.

KAPŌTA VĀKYAMU.

Substance, palm-leaf. Size, $11\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 59. Lines, 6 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

This story which is instructive of high morals is taken from Bhārata-Śāntiparva. It is stated to have been first narrated to Sugrīva by Srī Rāma when Vibhīṣaṇa sought protection of Sri Rāma. The story runs as follows.—Once a hunter saw a couple of birds while hunting in a forest and caught the female one. The male bird finding the hunter suffering from extreme hunger, lit fire and put an end to its life by throwing itself into the fire, in order to become food to the hunter. The hunter was very much moved at this and let free the female bird which also died along with its husband. Thereupon the hunter took to the vow of Mahāprasthāna—marching unto death and put an end to his life.

The author is Balabhadradasi, son of Mailāmba and Sōmayya. He dedicated the work to Chennakēśavaśvāmi worshipped at Kappara.

Beginning :

శ్రీతరుణియును దాను శేషుని శయ్యమీఁద
నెప్పుడు, క్షీరసాగరమందు గల నరసింహుఁదలఁతుఁ.
గరుడవాహనమెక్కి దిక్కుల ఘనతమించి
తానొక, తరుణివాహనమైన శ్రీధరునిఁదలఁతుఁ,

ధరణిసిరియును తరుణులిద్దఱు దప్పకెపుడూ
నిరుగడ, నెఱుకపాటుగ ప్రేమయు నాతని ప్రేమదలంతుఁగా.
అత్తనంటిన దోష మనిజనులాడుకొనఁగా
తెలిసిటు లత్తపై పవళించునాతని నాత్మఁదలంతుఁగా.
భావజగురుడన్ని మాయల బరగి భువిని
మెలగిన, వాసుదేవునికప్పర శ్రీదేవుఁదలంతుఁగా.

ద్విపద.

ఇట్టి శ్రీహరిపాద మాత్మలోపలను-బట్టిసేవింతునా భక్తవత్సలుని
సోమయబసువని సొబగుమీఱఁగను-ప్రేమతో బలభద్రు పేరొప్పఁబెట్టి
కరుణతో మన్నించి గౌరవంబెసగ-వరమిచ్చె నొక మహావాక్య మూహించి

*   *   *   *

అదిపతివ్రతలకు నది పట్టుకొమ్మ-యది పంచమశ్రుతియై జగతిఁబరగుఁ
బక్షులుచేసిన పరోపకార-యక్షగానంబన నెల్లవారెఱుఁగఁ
గప్పర చెన్నుండు కథ తనపేరఁ-జెప్పుచున్నాఁ డిట్టి చరితమంతయును
దప్పొప్పులెఱుఁగను దనదుమీకరుణఁ-జెప్పుచున్నా డీకథ చేకొనివినుఁడి.

క. రఘుపతిపంపున నప్పుడు-అగచరులా యబ్ధిగట్టి యార్చిన భీతిన్
బోగలెగసిపోయి మింటికి-నగములలఘువుడిగి మేను నాఁటకయుండెన్.

*   *   *   *

వ. అని యిట్లు రఘుపతిని అభయమడిగిన విభీషణుని వాక్యంబులు విని డెబ్బది
రెండు కపిసేనలుఁ గోపించి యాకాశంబుచూచిన నప్పు డెటువలెనుండెను.

*   *   *   *

వ. అని సుగ్రీవుండు మఱియేమనుచున్నాఁడు.

జంపె.

*   *   *   *

చనద యీతనిఁగావ మనుజేశ వలదనిన-నినకులాధిపుఁడనియె వనచరునితోటి.

ద్విపద.

*   *   *   *

పక్షులు సహితంబు పగవానినఁగాచె-రక్షింతునేవాని రక్షింపుమనెను.

*   *   *   *

ఆటతాళము.

ఖగములకుఁ బగ గలిగెనెటువలెఁగానలోన । పగతుఁడు
నొగిలె నెటువలెఁగాచెఁ బక్షులు తగవు మొఱయ॥
అనతిమ్మని భానునందనుఁడడుగ రాముఁ । డీ కథ ।
వీనులకు విననింపుగా వినుపింపఁ దొణఁగెన్॥

End:

ద్వి. పక్షుల కెఱుకకుఁ బరమపదంబు
నాఘ్రాణంబున నొసఁగి యరిగెనాస్వామి
యదిగాన నీకథ యగచరేశ్వరుఁడ చదివి నముదముతోఁ జదువంగవిన్న

* * * *

* * ధర్మంబుగలదు చేరు పుణ్యంబులు చెడఁబాతకములు

అని రాఘవుండిట్టులా నీతిచ్చినను విని కపులందరు విస్మయంబంది

* * * *

హనుమంతుతోఁగూడి యావిభీషణునిఁ గొనివచ్చి రాముని కొలువుతోపలికి.

* * * *

అనిన సంతోషించి యారామవిభుఁడు । వనధిబంధించి రావణు సంహరించి

ద్వి. యని మిపాదులు పొగడ నా విభీషణునినకులేశుఁడు ఇంక యేఁగఁబనిచి
తన దేవితోఁగూడి దశరథాత్మజుఁడు ఎనయఁ బుష్పక మెక్కి—గొల్ల వానరులు
తనుఁజేరి కొలువంగఁ దనపురంబునకు-మను జేశుఁడేతెంచె మహిమతోడుతను.

* * * *

విరాళిపదము. * * *

సంతోషము శ్రీహరిదలపఁగఁ బంతములాడుచుఁ బచరించి
శంతుజనకుఁడగు కర్పరనిలయుని—వింతగఁబాడుఁడిమేలల.

Colophon :

ద్వి. అని కథాస్తంభంబు నఖిలలోకముల వినుతికెక్కిన జగద్విఖ్యాతు పేర

* * * *

బలియుదానవ వంశభంజనుఁడగుచుఁ జెలువందు కప్పర చెన్నునిపేర
హరిదాస దాసానుసరణ నియమించు మరువన్నెజాతిని మహివెలయువాఁడు
సుమతి సోమయ్యకు శుభగుణవతికి......మయలాంబికకును బట్టిన్నైనట్టి
ధరవెలయు బలభద్రదాసి శ్రీహరికిఁ బురణింపఁ జెప్పఁగపోతవాక్యంబు
చెలఁగి రఘుపతి మున్ను చెప్పినఫలము గలుగు నీ కథవిన్న ఘనులందరికి(ని).

(వి-వి.)—

సమగ్రము-వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

కిరాతుఁ డొకఁడు వేఁటకేఁగి కపోతదంపతులలో నొకదానిఁ బట్టుటం, రెండవది యాకలిచేఁ జావనున్నబోయ కాహారమగుబ కగ్గిరగిల్చియందుఁ జొచు

టుటయు, నది చూచి బోయమనసు కరcగి, రెండవదాని వల నుండి విడుచుటయు నది కూడc దనపతితో సహగమనము చేయుటయు, బోయ విరక్తుcడై మహాప్రస్థానము జరపి తనువును వీడుటయు నను ప్రశస్త నీతికథ కిది మంచియకృగాన రచనము. శరణాగతుcడ యిన విభీషణుcడు రక్షణార్హుcడని శ్రీరాముడు సుగ్రీవునకుc దెలుపుచు నీ కథను జెప్పు నట్టి రచనమున్నది. అసలీకథ భారత శాంతిపర్వమునసున్నది. మరువన్నె (మరవణ)? జాతివాడును, వెన్నలాంబకు సోమయ్యకుc గొమారుcడును నగు బలభద్రదాసియే తద్గ్రంథకర్త. కప్పుర చెన్న కేశవస్వామికిది సమర్పింతము.

గ్రంథాంతమందీవ్రాcతగలదు :—

విరోధినామ సం॥ మాఘ శు 15 ఆదివారం కపోత వాక్యం మద్ది తాతయ్యగారి ప్రతిచూచి వ్రాసినది.

No. 1845. కపోత వాక్యము.

KAPŌTAVĀKYAMU.

Substance, palm-leaf. Size, $9\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 75. **Lines,** 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

Same work as the above.

Name of the scribe, Tirumalarāju Govindarāju. Date of transcription. Sunday the 5th day of the bright fortnight of the month of kārtika in the year Virodhi.

(వి-వి.)—

సమగ్రము. వ్రాcత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతము లులేవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమం దీవ్రాcతగలదు.—

యల్లమంద కోటీశ్వరా నీవేకలవు. విరోధినామ సంవత్సర కార్తిక శు 5 భానువారం వరకు తిరుమలరాజు గోవిందరాజు కబోదివాక్యం సంపూర్ణం వ్రాసెను.

No. 1846. క్యము.

KAPŌTAVĀKYAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 45. **Lines,** 5 and 6 on a page. Character, Telugu. Condition, injured and wormeaten Appearance very old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

కడపటి మూఁడాకులలో చిత్తూరు గంగాధరకవి భల్లాణ చరిత్ర భాగమును, ధ్యాన శ్లోక మంత్రాదులును గలవు.

No. 1847. కాళింగమర్దనము.

KĀḶINGAMARDANAMU.

Substance, paper. Size, 11¾ × 8¼ inches. Pages, 21. Lines, 26 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Sāraṅgadhara nāṭakamu 1a and 114a Nalanātakamu 136a Vyavasāyaśāstramu 187a. Kṛṣṇavēṣakatha 200a. Gollaveṣakatha 234a. Samudramathanamu 263a. Dādinīveṣakatha 270a. Egantivārivacanamulu 274a.

Complete.

The puranic story of Lord Kṛṣṇa killing the serpant Kālinga is described herein, in the form of Yakṣagāna. The author, Venkaṭāpati has dedicated this work to God Pārthasārathy worshipped in Triplīcaṇe, (Madras).

Beginning.—

శ్రీసతినింగొల్చి శంకరుని భజియించి వారి జాసను మదిని వర్ణనచేసి
గణపతిఁ బూజించి ఘనులయిన యామాని వ్యాసాది సత్కవుల వరుసఁ దలఁచి
ముందుగా సరస్వతిని మదిలోన నూహించి అందముగ శృంగార మమరఁజేసి
భూసురపాదాబ్జ భృంగమై తనరెడి వాసనగల కాళిదాసు దలచి
కృష్ణ చరితంబు వేడ్కల చెలువుమీర పరగఁ జెప్పెద జగములఁ బ్రబాదిమీర
తప్పు గలిగెనేని తగిన నేర్పరులెల్ల నొప్పుమీరఁగ దిద్దుఁడి యొనరవలయు.

ఏకతాళం.

భావముతోఁ దగునే విని నమృతపు తావిని మదిని శ్రీదేవి నుతింతుః
అతులితమగు మునితతులను బ్రోచిన చతురుని గౌరీపతిని భజింతుః.
ఏణాక్షిని మృదుపల్లవపాణిని రాణిని జక్కనివాణి నుతింతుః.

* * * *

వ. అనిక్కృతి రచనాపరుండగు శ్రీపార్థసారథిని యేమని కొనియాడుచున్నాఁడు.

జంపె.

యదుకులంబునఁ బుట్టి యతుల మన్నించుటకు
సదయుఁడై శ్రీపార్థసారథై వెలసెనే.
బృందావనంబునను బొందుగా నెలకొన్న చందనార్చిత పార్థసారథై వెలుసెనే.

* * * *

వ. అని యంకితంబుగా నాయొనర్చంబూనిన మహాప్రబంధంబయిన కాళింగమర్ద నంబను యక్షగానంబునకు కథాక్రమం బెటువలెనుండెను.

అని రుక్మిణీ మనోహరుని పేర ఘనుఁడైన యదువంశ గాంభీర్యు పేర
దేవకీ వసుదేవ తనయుని పేర గోకులంబ్రోచిన గోపాలు పేర
నగధరు పేరఁ బన్నగతల్పు పేర నిగముగోచరు పేర నిఖిలాత్ము పేర
అజగర భోగపర్యంకుని పేర గజరాజ రక్షణకర చక్రుపేర
ఇల తిర్వలిక్కేణి నెలమి వేడుకల చెలుగు వేడుక పార్థసారథి పేర
అంకితలబుగఁ దత్త్వమాద్యం తనియతి పంకజాతుని పాదపద్మ సేవకుడు
సన్నుతిమీరంగ సరసుశ్లోగన్క? వన్నె కెక్కిన నవసింహ వరశాసనుండు
ఘనులయిన వైష్ణవుల కృపదాసుఁడనగ దినకరతేజుడా వెంకటపతి వరేణ్యుడు
చాలుగా శ్రీపార్థసారథి కరుణలాలిత శబ్దార్థరమణమై నొప్ప
పరగంగ సరసాలంకార? సరణికాళింగ హరిచరిత్రంబు

* * * *

విరచించె నీ కథవిఖ్యాతి వెలయు ధరణిలోనా చంద్రతారార్కముగను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులమయము. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

తిరువల్లికేణిలో వెలసిన పార్థసారథిస్వామి పేర వెంకటపతియను నతడీ కాళింగ మర్దన యక్షగానమును రచియించెను.

ఇందీ గ్రంథాంతరములుగలవు.—

1 a, 114 a, సారంగధరనాటకము, 136 a, నల నాటకము, 187 a, వ్యవసాయ శాస్త్రము (పశ్నోత్తరములు) 200 a, కృష్ణవేష కథ, 234 a, గొల్లవేష కథ 263 a, సముద్రమథము, 270 బాది నీ వేషకథ, 274 a, విగంటిహరి వచనములు.

No. 1848. కాళింగ మర్దనము.

KĀLINGA MARDANAMU.

Substance, palm-leaf. Size, $16\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 46 Lines, 5 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol. 45 (a). The other works herein are.—**Kṛṣṇavēṣakatha** 1 (a), Rādhāvēṣakatha 30 (a), Pārijātāpaharanamu 35 (a).

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. పూర్వము వోలె.

ఇంది గ్రంథాంతరములు గలవు:—

1a కృష్ణ వేష కథ, 30a రాధా వేషకథ, 35a పారిజా తా పహరణము.

No. 1849. కిరాతార్జునీయము.

KIRĀTĀRJUNĪYAMU.

Substance, palm-leaf. Size, $11\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 59. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearnce, old. Mode of writing, good and fairly free from mistakes.

Begins on fol. 71(a). The other works herein are.—Śāradākuravañji 1 (a), Śāradakuravañji (Kanarese) 11 (a), Śāradākuravañji **13** (a), Kannadakuravañji 23 (a), Pārijātāpaharaṇamu (Yakṣagānamu) 27 (a), Subhadrāvivāhamu (Yakṣagānamu) 57 (a).

Complete.

Describes Arjuna's fight with God Śiva in the guise of a hunter. The name of the author is Sambayya. For details regarding the author see extracts below.

End :

క. ఇటువలె నన్నలు దమ్ములు-పటురయమున హితులు మతులు బాంధవవితతుల్
నిటలాక్షుని హరికరుణను-చెటులతవర్ధిల్లిరపుడు స్థిరకాలమునన్
అనిలోక భక్తమందారుని పేర-వినుతి కెక్కిన లోకవిఖ్యాతు పేర
నందివాహను పేర నగచాపు పేర-నిందుశేఖరు పేర నీశుని పేర
కరిచర్మధరు పేర గౌరీశు పేర . . . .

సకలజీవాత్మక శంభుని పేర-అంకితంబుగను శాస్త్రాగమ ప్రౌఢ
శంకరవరభక్త చరణసేవకుఁడు-గాటమౌ మోహన కవియైన బొమ్మ
లాట సిద్దయ్యకు నాత్మసంభవుఁడు-యల్లమ్మ సత్పుత్త్రుఁడెల్ల విద్యలకు
బల్లిదుఁడు సిద్దయ్య బలునితమ్ముండు-ప్రతిలేని యట్టి సాంబయ్య రచింప
నతులితంబగు, కిరాతార్జునీయంబు-కథయక్షగానంబుగాఁగవులెల్ల
పృథివినచ్చెరువని పొగడుచునుండ-నీచతురబ్ధిపరీత భూస్థలిని
నాచంద్రతార్కమై యొప్పఁగాత !

Beginning:

ఉ॥ శ్రీనగజాత జాహ్నవియుఁ జీటికిమాటికి వాదు సేయఁగా
మానక యిద్దఱంఘ్రులకు మక్కువ మ్రొక్కుచునల్కదీర్చి యా
మేనక పుత్త్రినంగమున మేటిగ గంగను మౌళినుంచి స
న్మానమొనర్చు శంభుఁడొగి మాకునొసంగు నభీప్సితార్థముల్.

* * * *

ఆటతాళం.

నిత్యనిర్మల మోహనాంగా నిమషంగా-సంతత సత్యశౌచానందరంగా శంభులింగా
దళితదానవమదవిభంగా ధవళితాంగా-లోచన జలజరిపు పావకపతంగా శంభు
లింగా !

* * * *

గీ. అనుచు శంభుని పదములనర్థిఁదలఁచి-యెనయ లేపాక్షి వీరభద్రునికి మ్రొక్కి-
పాకశాసనుఁ గొనియాడి భక్తిమీఱ-రామచంద్రుని వినుతించి రాజసమున

* * * *

తలపేర్లు పులిచార్లుగల చీరమొలజార
తలవంకనెలవంకగల శంభునకును

వ. అంకితంబుగా నా పొకింపం బూనిన కిరాతార్జునీయంబునకుఁ గథాప్రారంభం
బెటువలెను,

త్రిపుట

పాపసంఘము కెల్లదూరము పక్షిమృగసంకుల విహారము
తాపసావలి జీవనం బా ద్వైతవనము,

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు
కొంచెదిగా గలవు.

అర్జునుఁడు కిరాతరూపధారియగు శివునితోఁ బోరాడి పాశుపతాస్త్రమును బడయు కథ యక్షగానముగా బొమ్మలాట సాంబయ్యచే రచింపఁబడెను. ఇది మంచి రచనము గల యక్షగానము. గ్రంథకర్తనుగూర్చి ఉదాహృతగ్రంథభాగమున విశేషములు చూచునది.

ఇందలి గ్రంథాంతరము లివి :—

1a, శారదాకురవంజి, 11a శారదాకురవంజి (కన్నడము), 13 a శారదా కురవంజి, 23a కన్నడ కురవంజియ, 27a, పారిజాతాపహరణము (యక్షగానము), 57 సుభద్రా వివాహము (యక్షగానము).

No. 1850. కిరాతార్జునీయము.

KIRĀTĀRJUNĪYAMU.

Substance, palm-leaf. Size, $10\frac{1}{2} \times 1\frac{3}{4}$ inches. Pages, 20. Lines, 8 on a page. Character; Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు చాలహెచ్చు.

పూర్వము వోలె.

No. 1851. కిరాతార్జునీయము.

KIRĀTĀRJUNĪYAMU.

Substance, palm-leaf. Size; $8\frac{5}{8} \times 1$ inches. Pages 102. Lines, 4 on a page. Character, Telugu. Condition, badly injured: Appearance, old: Mode of writing, good, but full of mistakes:

Begins on fol. 27 (a). The other work herein is Sugrīvavijayamu 1 (a).

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

పూర్వము నో॰ శె. 11-5-24. (7).

ఇందలి గ్రంథాంతరము.

1a సుగ్రీవ విజయము.

No. 1852. కురవంజి.

KURAVAÑJI.

Substance, palm-leaf. Size, 17×1¼ inches. Pages, 234. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Complete.

Deals with some of the principles of Advaita philosophy written in easy yakṣagāna (song) form, fit for stage. It enables the ordinary people to understand high philosophical topics.

The author is Sannidhānamu Jagannātha Kavi, a Velanāṭi Brahmin, who was a disciple of Śankarācarya of Śṛngeri Mutt.

Beginning :

శా. శ్రీ విఘ్నేశ్వరు పాదపద్మములు (సం) సేవించి నాయాత్మలో
భావింతుంబరమేష్ఠి నచ్యుతుని సద్భాలేందుమౌళిందగన్
(శ్రీవాగ్వాణి రమన్ ?) హిమాచల సుతన్ శ్రీలొంద మేలున్నతుల్
గావింతున్ మదిలోని కోర్కెలొనసఁగన్ గావ్యార్థ మీడేర్పఁగన్॥

* * * *

వ. అని యభీష్ట ప్రార్థనంబు చేసి మదీయవంశావతారం బభివర్ణించెద॥

ఉ॥ శ్రీ రఘునాథమూర్తి కృపచే వెలయన్ సిరిగాంచి కీర్తి వి
స్తారతమీఱ సంతతము సాధుజనావనతం జెలంగి శృం
గారకళా ప్రబంధకవిగాయక పండితుఁడైన ధర్మసం
చారుఁడు సన్నిధానకుల చంద్రుఁడు బాలకవీంద్రుఁ డెన్నఁగన్॥

క॥ ఆతనివర్గంబున వి-ఖ్యాతులు నలుగురు జనించి కడుముద మొప్పన్
ధాతసములైరి తెలియఁగ-నాతత్శ్రీ జగ్గకవిని నలవేపొగడన్॥

సీ. గుఱుతుగాఁ గాశ్యపగోత్ర పవిత్రుండు-వెలనాటికులమున వెలయు జగ్గ
కవిసుందరాంబ సద్గర్భ సంభూతులౌ-నలుగురు పుత్రులానంద మొప్ప
నందు నమ్మయకును నదివీగు పేరమ్మ-పుత్రద్వయము నొకపుత్రిఁగాంచె
జగ్గయ్య కనుజు తాజయ సుందరప్పయు-గురులింగమును మహాగుణయుతుండు
నందు జ్యేష్ఠుండు గురు కృపనలరి పరమ-భక్తతతిపాద పద్మముల్ భజనచేసి
జీవయొరుకల కురవంజి చెప్పఁబూని-సావధానతచిత్తుఁడై సంతసమున॥

చ. గురువరపాదుకల్పదినిగూరిమితోడుతఁ బూజవేయుచున్
హరిహరబ్రహ్మ శక్తులను నాత్మఁదలంచి నమస్కరింపుచున్
పరమపవిత్రమై వెలఁగు భక్తగణంబుల సన్నుతింపుచున్
మరిమరి రాజయోగ నిజమర్మములే వివరింతు నేర్పడన్॥

వ. శ్రీమద్వైద వేదాంత రహస్య ప్రవీణానంద పరిపూర్ణ పరిశాంత శ్రీమచ్ఛంకరాచార్య కరుణాకటాక్షవీక్షణాలబ్ధ వరప్రసాద మానసోచిత నియమంబున బుధులసేవ యొనర్చి యథాశక్తి ప్రకారంబున జీవోత్పత్తియును, జీవ ప్రవర్తనయును, జీవన్ముక్తి గోరుటయును, తత్కార్యార్థియై గురుధ్యానంబు సేయుటయును, నిత్యనిరంజన నిరావలంబమైన గురుకృపావిశేషంబువలన నుకర్మయెఱుకుల వేషధారియగుటయును, తదనంతరంబున జీవేశ్వరులు పంచాశద్వర్ణబిందు సంయుక్త చక్రావృతనిర్ణయ ప్రవర్తనయును, తత్త్వమస్యాది వాక్యార్థ సంబోధనయును, మూలప్రకృతి యెరుకుపురుష (వేష ?) ధారియగుటయును, సింగిసింగఁడు జగద్విధికొఱకు వాదప్రతివాదంబులు సల్పుటయును, ద్వంద్వ జీవభావంబును, ద్వంద్వ కర్మపురుషత్వంబును, ఇహపరలోక సంప్రాప్తియును, వివేక కైవల్యముక్తి ప్రాపంబును, సగుణ నిర్గుణభేద నిర్ణయ ప్రమాణ పూర్వకంబైన యెఱుకుల కురవంజియను యక్షగానంబను, మహాప్రబంధంబునందు రాగజ్ఞాన యజ్ఞాన బ్రహ్మజ్ఞానంబులఁ బ్రవర్తిల్లునట్టి కథాక్రమం బెట్టిదనిన॥

తే॥ కర్మమెడలించ నేరని కారణమున దుర్మదాంధత దుష్క్రియల్ దునుముకొఱకు
బుధుల సద్గోష్ఠి సేయంగ బుద్ధిఁదలఁచి జీవసతివచ్చె సంతోషభావమలర॥

End :

వ. ఈలాగున సమ్మతింపం జేసి॥

ఏలపదము.

నీవు నేనుఁగూడి భావనకొలఁది జీవులకొసఁగుచుఁ జెలఁగుచుందామే॥ నీవు॥
సావధానుల ముక్తి సరణినొందించి కేవల బ్రహ్మము కీలుఁదెల్పుదమే॥ నీవు॥

* * * *

కర్మజీవులకెల్లఁ గామ్యములిచ్చి మర్మపెట్టుచు వారి మసలఁజేయుదమే॥ నీవు॥ [నీవు॥
సరససన్నిధి రాజు జగ్గ కవి నెప్పుడు పరమసాయుజ్యమునఁ బ్రబలఁజేయుదమే॥

Colophon:

గద్య॥ ఇది శ్రీమద్వైద వేదాంత రహస్య ప్రణవగృహాంతరాళ నిలయ పరమహంస పరివ్రాజకాచార్య సర్వతంత్ర స్వతంత్ర శృంగభేరీ సింహాసనస్థిత శ్రీమచ్ఛంకరాచార్యవర్య పాదారవింద మకరంద పానమిళింద మానస సన్నిధిరాజు వంశ పారావార రాకాశశాంక అమ్మయ సుపుత్ర జగన్నాథ నామధేయ ప్రణీతంబైన యెఱుకల కురవంజియను యక్షగాన మహాప్రబంధంబునందు సర్వంబును నేకాశ్వాసము॥

క. ఇది విన్న వ్రాసిచదివిన సవముల సుజ్ఞానతత్వ సాధనులగుచున్
ముదమున నిహసుఖములచేఁ బదపడి పరమందు ముక్తిప్రాప్తులు గారే॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

కురవంజియని పేరుగల యీ యక్షగాన మద్వైత వేదాంత ప్రతిపాదకము. ఇందలి విషయానుక్రమణి యుదాహృత గ్రంథభాగమునఁ జూడనగును. ప్రౌఢమయిన వేదాంత విషయము సర్వసులభమగుటకై యిట్లుకొఱవవారి యాటపాటల రూపమున దృశ్యముగా రచింపఁబడినది. కొఱవలొల్లఁ గొందఱకు ఎఱుక చెప్పుట జీవిక. ఇట్టి యక్షగానములందు 'ఎఱుక' చెప్పువారును పాత్రలుగానుందురు. సింగి, సింగఁడుననుకొఱవవారు కథానాయికా నాయకులు. ఈ యక్షగానమును సన్నిధానము జగన్నాథ కవి రచించెను. ఆతఁడు శృంగేరి మఠాధీశ్వరులగు శంకరాచార్యులవారి శిష్యుఁడు- వెలనాటి బ్రాహ్మణుఁడు. గ్రంథమున గ్రంథకర్త యింటిపేరు సన్నిధానమువారని, సన్నిధి రాజు వారని కూడఁ గలదు. ఉదాహృత పద్యములఁ బట్టి గ్రంథకర్తనుగూర్చి విశేషము తెలియఁగనగును.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు.

"నందన సం॥ భాద్రపద శు 15 ఆదివారంనాటికి. ఈ కురవంజి మాజేటి సర్వేశలింగం ఈ చంద్రశేఖరుడు దస్తూరిలను వ్రాసినది".

No. 1853. కురవంజి.

KURAVAÑJI.

Substance, palm-leaf. Size, $12\frac{5}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 141. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly worn eaten. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

Name of the scribe, Parangi Bāpayya.

Date of transcription, Thursday the 15th day of the bright fortnight in the month of Mārgasira in the year Nandana.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథ పాతములు లేవు.

పూర్వము వోలె. 13-9-35.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు.

నందననామ సంవత్సర మార్గశిర శు 15 గురువారం రోజుకు శుభద్రకాళీసమేత ఉప్పాంగల రామలింగార్పణంగా పరంగి బాపయ్య యెరుకల కురవంజీ సంపూర్ణంగా వ్రాసి సమర్పించెను.

No. 1854. కురవంజి.

KURAVAÑJI.

Substance, palm-leaf. Size, $12\frac{1}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 10. Lines, 8 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

In this small work, Goddess Saraswati assumes the Character of a soothsayer, goes to Kuṇḍina nagaram, foretells certain events to Rukmini, who gives her rich presents, meets her husband, also a soothsayer, who comes in search of her, and takes leave of Rukmini.

The name of the author is not known.

Beginning :

నాగేంద్రభూషణు నమరంగదలంచి కమలగర్భునిఁ జాలఁగాంతేనుతించి
విమలభాషాదేవి వేడ్కఁగొనియాడి

* * * * *

చన్న సత్కవులను సన్నుతిచేసి కొరవంజిచెప్పెదఁ గొమరొప్పఁగాను.

వ. ఇట్లు కుండినపురాధీశ్వరుండయిన గోపాలకృష్ణునికి అంకితంబుగా నా యొన ర్పంబూనిన కథాక్రమం బెట్టిదనిన,

End :

వ. అప్పుడు వధూవరులు తమరు భాషించువిధం బెటువలెనుండెను,

ఏ వేషోసింగి యిండేల వచ్చినావో
తోడ రుక్మిణమ్మ పిల్వనంపవస్తిరా !
కాపురమ్ముకొల్ల వుచ్చి గాడుమీఅివచ్చినావు
అప్పదుడ్డుకేను యెఱుకచెప్పవస్తిరా !
ఇంతజాగులెలె యింత తాళకోవె
పంతమునాతోడ బలికేవుయేమికో
సీరుకోడి కాలుకొంటు నెమిలిపిట్ట గిజ్జిగాడు
గోరింకవైదికంటె గువ్వవరిగపిట్టలు
తెల్లకొంగ నల్లచిలక తెలుపలేని పక్షులెల్ల
కల్లగాదుపట్టితెస్తి కాజు పొట్టిపిట్టలు
పరువైనపావురాలు పాలపిట్టయేట్రింత
వరుసవేఁటలాడితెస్తి వన్నెవన్నెపిట్టలు

ఇట్లు జాతీయంపుఁబలుకుల సంతోషంపుట్టించి విహరించుచున్న సమయంబున రుక్మిణీదేవి చిత్తంబురంజిల్లి వధూవరులకు కట్టువర్గంబులు కనకమణిభూషణంబులునొసంగి

సంతుష్టులంజేసిన సంతసిల్లి పరిపూర్ణమనోరథులయిన దేవదేవియయిన రుక్మిణీదేవి నమస్కరించి నిజనివాసంబులకుం జనిరను కథంగల కురవంజి సంపూర్ణం.

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులుగలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సరస్వతీదేవి యెఱుకతరూపుగొని శ్రీకృష్ణదేవుని భార్యయగు రుక్మిణీదేవికి యెఱుకచెప్పుట యిందలి కథ—కర్తపేరెఱుంగరాదు.

No. 1855. కురవంజి.

KURAVAÑJI.

Substance, palm-leaf. Size, $18\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 21. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 5*a*. The other works herein are:—Śaraṇāgatadvipada 1*a*. Viṣṇubhaktacaritramu 16*a*.

Complete.

The philosophical instructions bearing on Viśiṣṭādvaita, given to the wife of the king of Śrīperumbūdūr by Sri Rāmānuja, who is an incarnation of Ādiśēṣa, in the guise of a soothsayer form the theme of this work.

The name of the author is Panihāram Yembārayya.

Beginning :

శ్రీపతియైన యాశ్రిత పారిజాతుఁ
డాపద్విమోచనుం డఖిలాంతరాత్ము
డానందమయుఁడు బ్రహ్మాత్మస్వరూపి
జ్ఞానశక్త్యాదికజ్ఞాతృసంబంధి
సత్యసంకల్పుడా సర్వేశ్వరుండు
నిత్యముక్తులఁగూడి నిత్యానుభవము.
తిరుమేనునిడుకొని తీరుగానుండి
అరసిశేషునిఁబిలిచి యాత్మలదిద్ద
పుడమిలోఁబూదూరఁ బుట్టఁబొమ్మనిన
నొడఁబడియుడయవరొప్పి వేంచేసి
అలముక్తజీవుల కట్లు కైంకర్య
కలనకుసంప్రాప్తి కలిగినవిషయ
భోగులై లీలావిభూతిలోఁ బ్రకృతి
లాగంగ నజ్ఞానలవమింతలేక

పక్షముల్ విఱిగిన పక్షులరీతి
అక్షరజ్ఞాన శక్త్యాదులుదొలఁగి
పలవించుచున్నట్టి బద్ధులఁజూచి
కళమీఱ శ్రీ భాష్యకారులంతటను
కారుణ్యమున నెఱుకగలిగినపురుష
కారరూపముదాల్చి కలయ నారాజు
పాలములో నాతని పాలఁతికి నెఱుక
గఱపనే తెంచిన క్రమమెట్టిదనిన.

మాలవి. అటతాళం.

కొదవయించుకలేని గుణములు కోటిసూర్యప్రకాశమై
మదనగురువేషములునైకొని మర్మములు గనిపించుచున్
వచ్చెనెఱుకతహా !
వచ్చెనెరుకత వారివారికి వచనభూషణలొలుకుచున్
మెచ్చుగలిగిన యాత్మలాభము మేలుఫలముగనందుచున్
వచ్చెనెఱుకతహా !
తిరుగాఁదిరుముడియు నేల్వాయు దీప్తిమెఱయు నుత్తరీయమున్
తోరముగ సప్తకాంచల మరగు దొరయు దోవతికట్టుతో.

End :

వరవరద్వాయమను వరమునివెంట
కురవంజియను కృతికుమతులకొఱకు
పెరియద్వాయంబుతోఁ బ్రియమొప్పఁబూని
ఆర్యత్వమునను మాయాచార్యయాజ్ఞ
వలనెప్పు పణిహారవంశాబ్ధివిధుఁడు
ఆదిపద్మాధినాయకు కటాక్షమున
వర్థిల్లుదురు భక్తవరులు మోదమున.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యముగలదు గ్రంథపాతము రెడనెడగలవు.

ఆదిశేషుఁడు భూమిపై శ్రీ పెరుంబూదూర భాష్యకారులుగా నవతరించి యెఱుకు వేషమున నాయూరిరాజు భార్యకు నెఱుక చెప్పుతెఱఁగున నాధ్యాత్మిక తత్త్వోపదేశము చేయుట యీ యక్షగాన కథావస్తువు. విశిష్టాద్వైత సిద్ధాంతబోధ మిందులో నెరుకచెప్పుట. ఎఱుకువారు కథాప్రయోక్తలుగానుండు యక్షగాన రచనములకు "కురవంజి" యనిపేరు. ఈ తద్గ్రంథకర్త పణిహారం యెంబారయ్య.

గ్రంథాంతమం దీవ్రాఁతగలదు,

" రుధిరోద్గారినామ సంవత్సరం మార్గళి నెల 10 వ తేది దశమీ శుక్రవారంనాడు శోభా వెంకట రెడ్డి కుమారుడు తన స్వహస్త లిఖితంగ వ్రాసి కుమారుడు రంగశాయి నాయడికి వ్రాసియిచ్చిన కురవంజి శాతుమొర సంపూర్ణం."

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1*a* శరణాగతి ద్విపద, 16*a* విష్ణుభక్త చరిత్రము.

No. 1856. కురవంజి.

KURAVAÑJI.

Substance, palm-leaf. Size, 10 × 1¼ inches. Pages, 42. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

Describes the story of the marriage of God Śiva with Pārvati, daughter of Himavanta. The name of the author is Gurusiddhalingamu.

Beginning :

క. శ్రీశైల నాథు ప్రేమను - నాశైల జ్యేష్ఠపుత్త్రినభినుతి చేసిన్
భాసిల్లి ప్రమథవర్యుల - వాసిగవినుతింతు భక్తివాంఛాప్రౌఢిన్.

క. సిరిగిరి భ్రమరయు కరుణను - చరమూర్తిన్ హరికంద సద్గురుకృపచే
వరసిద్ధలింగమింపుగఁ - గురవంజి రచించె సభలఁ గొనియాడంగన్.

క. సోమేశ్వరునవకవులను - భీమన్నను శేషనాథుఁ బ్రియమునఁదలఁతున్
సామజదైత్యవిభంజను - వామాంగముగల్గు నార్యవరు లబ్ధముగాన్.

End :

అనియిట్లు భ్రమరాంబికా మనోనాథు
గొనియాడుచున్నది గోరిక లలర
హరిత కందాహ్వయుండగు సిద్ధలింగ
గురుకర జనితుఁడా గురుసిద్ధలింగ
మతిభక్తి (?) శ్రీగిరి కురవంజి
హితవుగా రచియించె నీప్సితార్థముల
కరుణించు శ్రీ మల్లికార్జునస్వామి
కురవంజివ్రాసినఁ గూర్మిఁ జదివిన
హరుభక్తివిన్నను నంబికానాథు
స్థిరతనైశ్వర్యంబు చెన్నొందుచునుచు

నాయురారోగ్యంబులాభివృద్ధియును
దానిచ్చి యాచంద్రస్థాయిగాఁజూచు.

(వి-వి.)—

సమ్రగము. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము లేదు గ్రంథపార ములు లేవు.

శ్రీ మహాదేవుడు హిమవంతుని పుత్రియగు పార్వతిని వివాహమాడు కథ కురవంజి యక్ష గానరూపమున రచింపఁబడినది. గ్రంథకర్తపేరు గురుసిద్ధలింగము.

No. 1857. కురవంజి.

KURAVAÑJI.

Substance, palm-leaf. Size. $15\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 9. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 21*a*. The other works herein are :—Pātalu, etc. (Songs) 1*a*. Rāmēśvaralingadandakamu 19*a*. Sāmudrikalakṣana, etc. 25*b*. Hanumaddandakamu 29*a*.

Complete.

An allegory, written on the lines of Prabōdha candrōdaya in Sanskrit, describing in the form of yakṣagāna, the marriage of ఓంకార (bridegroom) with మనఃకాంత mind (bride) as narrated by a soothsayer. Some of the topics relating to Yōga and Vēdanta are herein dealt with.

The author is Kōvuri Gangadharakavi, son of Pāpamāmbā and Pullamarāju.

Beginning ;

ఓంకార మహాత్మ్యంబునకు అద్వైత బాహ్యంబైన ముక్తికాంతా మనోవిభుండైన వేదాంతంబునకు కురవంజి కథాక్రమం బెట్టిదనిన:—అవ్వోయవ్వ యెఱుకసాని వచ్చె నట యెఱుకవలెను.

రంగుమీఱఁగ నాత్మ రంజిల్లుచుండ - పొంగుచువచ్చెను పాలుపొందుమటని
పంచభూతంబులు బంధించికట్టి - పంచవింశతి తత్త్వభావంబులనిన
ప్రాణావపానంబు పరగంగఁగూర్చి - వీణ చేఁబట్టుక వెలఁదితావచ్చె
స్థిరమనుపుటికను శిరమునమనిచి - కరయుచేఁబట్టియు గ్రమ మొప్పుచుండ
సమము మనోవాయు సంయోగమగుచు - అమనస్కమనుచును నాపుట్టిదించి
హృదయపద్మంబున నొప్పుతోనునిచి - కదలకకూర్చుండి ఘనముగాఁజెప్పె.

వ. ఇట్లు యెఱుకలసాని మనఃకాంతకు ఎఱుకచెప్పే సమయంబున దేవతాప్రార్థ నంబు చేసెనట యెఱుకవలెను.

శ్రీ వేంకటాధీశ చిత్తంబులోన - భావించి మ్రొక్కెద భక్తితో నిపుడు
కంచివరదరాజ కనకాద్రివాస - పంచరాముల నేను ప్రస్తుతించెదను
శ్రీశైలమల్లేశ శివపారిజాత - శ్రీశైలభ్రమరాంబ చెలువంపు బొమ్మ
అన్నపూర్ణా నిన్ను నాత్మలోఁదలఁతు - వన్నెమీఱఁగ నాత్మ వెన్నునిఁదలఁతు

* * * *

మాచెర్ల చెన్నుని మదిలోనఁదలఁతు - కాచి రక్షించు మీ కంబుకంధరుడ
కారెమపూఁడిలో క్రమముతోనున్న - కోరి చెన్నుని నిన్ను గుఱుతుగాఁదలఁతు

* * * *

ఎలమందకోటప్ప యీశ్వరానిన్ను

* * * *

పరగగోగులపాటి పట్టణవాస - కరుణచేయుము మమ్ముఁ గాలకంఠేశ

* * * *

కలికావతారమై క్రమమొప్పినావు - నీకువందనమయ్యా నీరజాక్షుండ
మాకువాకున నిల్చిమమ్మురక్షించు.

వ. ఊర్ధ్వమూల మధశ్శాఖమనే యుపనిషద్భగవద్వాక్యములు అర్జునునకు జెప్పె దేదే మాయవ్వ కర్మబద్ధుండైన జీవుండు బహురూపంబుల నానాజంతు గర్భంబుల శుక్ల శోణితంబులచేత నండంబై యటుమీదట పిండంబౌను తదనంతరంబు కరచరణంబు లేర్పడును.

End :

వ. శృంగారానికి మనశ్శాంతకు వివాహంబు చేసే క్రమంబెట్టిదనిన :

ద్వి. జోడుమేళంబులు కూడి మ్రోయంగ - యిడపింగళానాడి యెలమిశోభనము
పాటలుపాడెటి పణతులుగలరు - పాటుగా నీమముల్ పరగనేత్రములు
తనువుపందిటిలోన తవనరుగులుధి - మనసున సద్గురుమాటనేసలును
మూలమంత్రమనేటి ముగుదనుగూర్చి - నాలాయమున తెర వరుసతోఁబట్టి
ఖాంగుచుతలబ్రాలు పోసిరచ్చటను

* * * *

శుభశోభనంబాయె శుభముహూర్తమున - అభిమతముగ మేము యెఱుక చెప్పితిమి.

Colophon :

ద్వి. సరసోక్తిగా యజుశ్శాఖాన్వయుండు - గురుతుగా హరిత సగోత్రోద్భవుండు
వరనమై కోనూరి వంశంబునందు - గాంభీర్యనిరతుండు గంగరాజునకు
పుణ్యపుత్రుఁడు పుల్లమరాజుగలఁడు - అతనికిఁగులసతి యగుపాపమాంబ
ఆయింతి గర్భంబునందుదయించి - గంగాధరుండును కవినామచంద్రు
స్థిరబుద్ధితో భక్తిశ్రేష్ఠునిగాను - మీఱఁగఁజేసిన దీనరక్షకుఁడు

బుధులు రాజులు కవిశ్రేష్ఠులుమెచ్చ - బాగుగా నోంకార ప్రణవనాదంబు
శ్రీకరంబుగ మోక్షసిద్ధిని జేయు - నీకథయెవ్వరు వివేకమునను
చదివినభక్తియు సాధించవచ్చు - క్రమ మొప్ప దేవునిఁ గనుఁగొనవచ్చు
చదివివ్రాసిన సత్పురుషులారు - ముదముతో పరమాత్మ మోక్షంబులిచ్చు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

వేదాంత విషయకమైన యీ యక్షగానమం దోంకారమునకు మనశ్శాంతకు వివాహము జరగుటయను కల్పనాకథ ఎఱుకత యొఱుక నెప్పునట్టు రచింపఁబడినది. ఇందు యోగవేదాంత విషయములు గొన్ని వివరింపఁబడినవి. సంస్కృతమునఁగల ప్రబోధ చంద్రోదయాది నాటకముల పద్ధతి కిదియనుకరణ మనవచ్చును. గ్రంథకర్తయగు కోసూరి గంగాధర కవి పాపమాంబా పుల్లమ రాజుల కొడుకు. విశేషముల కుదాహృత గ్రంథభాగముఁ జూచునది.

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1*a* పాటలు మొదలగు చిల్లర, 19*a* రామేశలింగదండకము, 25*b* సాముద్రిక లక్షణము మొదలగు చిల్లర, 29*a* హనుమద్దండకము.

No. 1858. కురవంజి.

KURAVANJI.

Substance, palm-leaf. Size, 13½ × 1¼ inches. Pages, 15. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1 *a*. The other works herein are ;—Guruśiṣya Samvādamu, etc., 8 *a*.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

8a గురుశిష్య సంవాదము, పాటలు వగైరా చిల్లర.

No. 1859. కృష్ణజననము.

KṚṢṆAJANANAMU.

Substance, palm-leaf. Size, $12\frac{1}{2} \times 1\frac{1}{8}$ inches. Pages, 17. Lines, 4 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

About the birth of Sri Kṛsna. The name of the author is not known.

Beginning :

వలనొప్పదేవకి వనిత తెన్నంగ - నెలదప్పినంతలో నెలంతుక మేలు
చిన్నెలు పొడసూపెఁ జెలియ వేవిళ్లు - అన్నంబు ముట్టదు అతివ ప్రియమయిన

End :

మంత్రసానిని బిలువవలె, నమ్మాలార,
మంత్రసానిని బిలువలె నమ్మా !
ఎన్నడూ నేనెఱుగనే అమ్మా, నో
వెన్ని విధములు దిరుగునే,
నిన్న వేళనుంచి నిద్దురయినా పట్టనియ్యదు
కన్న విన్న వారు యేమనుకొన్న నేమిక సిగ్గుపోచదు.
పక్కబిగ బట్టరే, దేవళ్లకయినా
మ్రొక్కి మీఁదులు గట్టరే
అక్కరో ఇక నొప్పులధికము ఒక్క నిమిషము తాళజాలను,
గ్రక్కున కరుణించి యిప్పుడు కక్కసములాడక వేగమె,
మంత్రసానిని బిలువక, స్వతంత్రమేటికి చేసెదరు మీ
మంత్ర తంత్రము పనిగొనదు నడుమంతరము యేమింత లేటికి,
మంత్రసానిని బిలువరమ్మా.
మొగవాడు గల్గెనమ్మా మోహనాంగికి
జగము లెల్లను నేలు శంఖచక్రములున్నవి.
బోటిరో పాటిగాఁజూచి బొడ్డుగోయ్యారే
నేటిగాను వేగమున కాలి నీళ్లు చల్లారే
అంగములు చక్కఁగఁజేసి అంగిలొత్తరే, వేగమున
ఆముదాన వేళ్లు గుడుపరే
రంగైనట్టి నిమ్మపండ్ల రసమునుంచారే
. . . వుపాన్ని నీళ్లు పోనేటంతలోనే పొత్తెళ్లు పరవలె (క?)
కట్టారే బాలెంతకు వాసెన ఘట్టిగా వోశమ్మ, నుదట;
బెట్టారె యిద్దరికి చుక్కబొట్టు వోకొమ్మా !

ఇక్కడికిసరి.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పుల కుప్ప. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

శ్రీకృష్ణుని జననము పుట్టిదియేదో యక్షగానములోనిది గాఁదగును. కర్తపే రెఱుఁగరాదు.

No. 1860. కృష్ణవేషకథ.

KṚṢṆAVĒṢAKATHA.

Substance, palm-leaf. Size, 16⅞ × 1¼ inches. Pages, 57. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured and wormeaten. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 1a of the MS. described under No. 1849 ante.

Complete.

This forms a portion of Bhāgavata Yakṣagāna and describes the story of Kṛṣṇa's search for his eight queens, his union with Radha and such other love episodes.

Beginning :

వ. హాహాహావోరీ మాధవా - యెవరయ్యా స్వామీ॥

వోరీ మాధవా.

క. శ్రీకైవల్య ఫలముల - నేకముగా నొసగి కరుణనేలి జగముల౯
ప్రాకటముగ రక్షించెడి - లోకారాధ్యుండ నన్నెఱుఁగవా సుగుణా.

వ. హోహాహావోరి మాధవా, విన్నావటరా వోరీమాధవా॥
విన్నాను, కొన్నాను, తిన్నాను, మీరుయెవరయ్యా స్వామీ॥
వోరీనన్నెరుఁగ వటరావోరీ మాధవా॥
నేనుయెరుగను గదవయ్యా॥
అయితే తెలియ జెప్పుతునాను వినరావోరీ మాధవా.

సీ. బ్రహ్మాదిసురలసం ప్రార్థనఁగైకొని - వసుదేవసుతుఁడనై వసుధవెలసి
నందనుండని మిగులనానంద మొందగా - పోషింప బాల్య విశేషణమున
పూతనచనుబాలు పుక్కిటనటువిల్చి - కుటిలాత్ము శకటుని కూలదన్ని
మత్తులై పెనగొన్న మద్దుల బడగూల్చి - కంసాదిబలుల దోర్గర్వమణచి
బలుడు మొదలైన యాదవబలముతోడ - ప్రబలియుందుము ద్వారకాపట్టణమున
కార్మిసతి మాకు రుక్మిణీకోమలాంగి - వరుస నాపేరు గోపాలవల్లభుండు.

*　　*　　*

End :

హా రాధా, నేనుపోయి వత్తునటవే - హాకృష్ణా.

ఆది. యేమిశేతు తాళజాల చెన్నకృష్ణా - యెంతగా వేగింతునోయి చెన్నకృష్ణా
ఆలాగేకూడి యుందామే వోరాధా - అతివేగ వచ్చెదనే వోరాధా
వేగముగ రాగదోయి వీరరాఘవా - వేగింపలేనోయి చెన్నకృష్ణా
పోయివత్తునటవే పూబోణీ - పోయివేగ రావోయి చెన్నకృష్ణా.

అటతాళం. సింహాసనంబులు యెక్కడనున్నవి చెన్నకృష్ణా
యిన్నివిధంబులు యిప్పుడె బోయిరావోయి చిన్నికృష్ణా.
రామారాఘవ రాజీవలోచన - కామితవరదా కరివరదా.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ఇది భాగవత యక్షగానములోని భాగమై యుండును. ఇందు కృష్ణుండు తన కష్టభార్యల నన్వేషించుట, రాధంగలయుట మున్నగు కథ గలదు. వెకలి శృంగారముతో నిది పరమ పామర రంజకముగా నున్నది.

ఇందలి గ్రంథాంతరములకై కాళింగమర్దనము చూచునది.

No. 1861. కృష్ణవేషకథ.

KRṢṆAVĒSAKATHA.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 8\frac{1}{4}$ inches. Pages, 30. Lines, 27 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 200a of the MS. described under No. 1847 ante.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందలి గ్రంథాంతరములకు కాళింగమర్దనము చూచునది.

No. 1862. కృష్ణవేషకథ.

KṚṢṆAVĒṢAKATHA.

Substance, paper. Size, 13¼ × 8 inches. Pages, 12. Lines, 23 on a page. Character, Telugu. Condition, fair. Appearance, not old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol 1*a*. The other works herein are : Āndhradīpika 12*a*, Dēśīyapadanighantuvu 23*a*, Vaidyanighantuvu 48*a*, Śivayōgasāramu 108*a*, Caudappaśatakamu 120*a*, Vemanapadyamulu 129*a*, Vijayavilāsa (com.) 141*a*.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు. పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరములివి :—

12*a* ఆంధ్రదీపిక, 23*a* దేశీయపద నిఘంటువు, 48*a* వైద్య నిఘంటువు, 108*a* శివయోగసారము, 120*a* చౌడప్ప శతకము, 129*a* వేమన పద్యములు, 141*a* విజయవిలాస వ్యాఖ్యానము.

No. 1863. కృష్ణవిలాసము.

KṚṢṆAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 14⅜ × 2 inches. Pages, 36. Lines, 10 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

The wonderful deeds of Sri Kṛṣṇa as described in the tenth Skandha of Bhāgavatapurāṇa form the subject of this Yakṣagāna. Compositions, such as ēlalu, daruvulu, tribhangulu, ardhacandrikālu, gobbiḷḷu, etc., which are peculiar to Āndhradēśa, are introduced in this. The name of the author is Vennamudda Ganapati Peddakavi.

Beginning :

శా. శ్రీరామా నిను నెంతు నేనుమదిలో సీతామనోనాయకా
ఘోరాకారమదారిదైత్య హరణా కోట్యర్క తేజోమయా
నీరేజాసన సేవితాంఘ్రి కమలా నీవాడ నన్నేలుమీ
కారుణ్యాకర రాఘవాన్వయమణీ కాకుత్థ్సవంశాగ్రణీ !

వ. ఇట్లు కృతీశ్వరుండైన రామస్వామిని నుతియించి హరిహరబ్రహ్మాదుల నేమని కొనియాడుచున్నాఁడు.

త్రిపుట.

సిరికిఁజెప్పక నురికి మకరిని నరికి వేగమె దరికినీడ్చు
కరికి నభయంబొసగు నరహరికి శరణు
మంటి రథమట గుంటివిల్లట జంటనాలుక యల్లెత్రాడట
కంటిమంటల మరునిఁగెలిచిన ఘనునిఁగొలుతు.

* * * *

వ. ఇటువలె సకల దేవతాప్రార్థనంబును సుకవులకు వందనంబు నాచరించి శ్రీ మన్మహాభాగవతంబునందు శ్రీ కృష్ణలీలలు వర్ణనసేయందలంచియున్నాఁడు.

సీ. నిగమగోచరుఁడైన నీలాద్రినిలయుండు - విప్రవేషముదాల్చి వేడ్కతోను
ఒకచేతఁబెత్తము నుత్తరీయంబును - ముసిముసి నగవుతో మోదమునను
మధ్యాహ్నవేళ నామందిరంబునవచ్చి - దాహంబుదెమ్మంచుఁ దరువులిడుచు
మాధవుచరితలు మంచివాఁడవు నీవు - రచియింపుమిఁకఁజాల రమ్యమౌను
వినుము మాపల్కులన్నియు వీనులలర - కనుము మోక్షంబు శ్రీహరికథలవలన
మనుము సుజ్ఞానివై చాల మక్కుఁదలఁచి - మనసురంజిల్ల నిట్లనె మాధవుండు.

క. నడవడిగలిగిన యప్పుడె - పడయఁగవలె విష్ణుభక్తి పదిలుఁడవైతే
విడువకు కృష్ణునిచరితలు - కడువేడుక వెన్నముద్ద గణపతిపెద్దా !

* * * *

వ. ఆ సమయంబున వ్రేఁతలు పాలున్నేతుల వసంతంబులాడిరట యెటువలెను.

త్రిభంగులు.

పసుపులందఱు మేనఁబూసి, మంచి - పాలు నేతులు చల్లఁబోసి,
బిసరుహాక్షులు గుములుగూడి, దొడ్డ - బిడ్డనుచు వసంతంబులాడి
గోపకాంతలు వగలనేర్చి, శౌరి రూపరేఖలు మదినిజేర్చి
మాపురేపును ముద్దుబాలా, మన - చూపులకు వింతాయెఁజాలా.

వ. అని యిటువలె వసంతంబులాడి 'యల్లో నేరేళ్లు' పాడిరట యెటువలెను.

అల్లో నేరేళ్లల్లో - పల్లవి.

చెలువకృష్ణుండనుచుఁ జెప్పరేమీరు అల్లో నేరేడల్లో
కలివేల్పుమనధారకుఁ గలిగెనే నేఁడు
సిరివరునివలెనితఁడు చెలంగుచున్నాఁడు అల్లో నేరేడల్లో
తరుణి యశోదకు తనయుఁడైనాఁడు

గుతికానివలె నిత్తడుగునియుచున్నాఁడు అల్లో నేరేడల్లో
మింటఁబువ్వులవాన మెలఁతగురిసేనే
వింటిరే భేరీలు వేడ్క మొరసేనే అల్లో నేరేడల్లో

* * * *

పొంగుచును జేజేలు పొగడుచున్నారు
పొంగళ్లుపెట్టుదము పురుడెపుడుదీయ అల్లో నేరేడల్లో

వ. మతిన్నీ వెన్నెలాటపాడిరటి యెటువలెను.

నూకలమ్మను గొల్వగానె వెన్నెలాలో
అక్కలమ్మకు సారెఁబోయా వెన్నెలాలో, ఇపుడు
లెక్కలేని కదుపులాయె వెన్నెలాలో
కుందులమ్మపుణ్యాన వెన్నెలాలో, మన
నందునికి కొడుకుగల్గె వెన్నెలాలో
పొంగళ్లుపెట్టుదము వెన్నెలాలో, మంచి
బోనాముముద్దలంది వెన్నెలాలో,
జాతరాలు సేయవలె వెన్నెలాలో, ఈ
జాతులాన నడవడిని వెన్నెలాలో,

* * * *

అర్ధ చంద్రికలు.

చరులన్ జూచుచు గిరులన్ మేపున్ - కోనలుగడచుచుఁ గానలమేపున్
వేవేయనుచును వేలలుపాడున్ - సంగడిగొల్లం గొంగడులాడుచున్
తేనెలుఫలములు దెమ్మనిపిలుచున్ - జాడలఁబోవుచు నీడలనిలుచున్.

* * * *

గొబ్బి పాట.

గొబ్బిళ్లో కొమ్మలారరారె ముద్దు గుమ్మలారరారె
ఇంతులారరారెమరుని దంతులారరారె గొ॥
అతివలారరారె పసని ప్రతిమలారరారె !
జాణలారరారె చిగురుబోణులారరారె !
ఆశలెల్లఁదీరను ఆకేశవునిఁబాడరె
గబ్బివయసు చెలులురారె గొబ్బిళ్ళాడమీరు.

End :

అంత రామకృష్ణులు యాదవులు తముఁగొలువ మథురాపురంబు ప్రవేశించి రాజమార్గంబున వచ్చునపుడు పురాంగనలు వారల రూపరేఖావిలాసంబులు నూచి మేడల మీదనుండి యామెఱుంగుబోణులేమనుచున్నారు.

సీ. వీఁడటే పూతనవిషము చన్నులపాలు - బాళితోఁ ద్రావిన బాలకుండు
వీఁడటే బలుబండి విఱ్ఱవీఁగుచుఁగాలఁ - దురుసునఁ దన్నిన దుండగీఁడు
వీఁడటే సుడిగాలి విధమెల్లఁ దాఁ దెల్సి - పట్టుక మెడ వ్రేచి పాఱవైచె
వీఁడటే మొన వ్రేల వేగమైఁ గొండెత్తి - జేజేల దొరతీవి చిదిమివైచె
వీఁడు యమునఁ గాళింగుని వెడలనడిచె - వీఁడు దొంగిలెనింటింట వెన్నలెల్ల
వీఁడు కార్చిచ్చు గబళించి వేగ్రమింగె - వీని మహిమలు వివరింపవింతలమ్మ !

నుతిన్నేమనుచున్నాఁడు.

సీ. ఇతఁడటే నీటిలోఁ నీఁదుచు బెళుకుచుఁ - జనువులు దెచ్చిన సాహసుండు
ఇతఁడటే తరిగొండ యెత్తి వీపున నాని - జవ్వంబు (?) పుట్టించు పుణ్యమూర్తి
ఇతఁడటే కొమ్మున నిలయెత్తి రక్కసుఁ - దునిమి కింకలు వెట్టు దుండగీఁడు
ఇతఁడటే......యింపుతోఁ గంభాన - వెడలి కీలించిన వేషధారి
గబ్బిరాజులు చెలరేగ నుబ్బులణఁచె - నంపకోలను మున్నీటి నాచినాఁడు
ఇతఁడు వ్రేఁతల కెల్లను నింటిమగఁడు - ఇతఁడు బుద్ధుఁడు కలికని యెంచఁదగును.

(వి-వి.)—

ఆసమ్రగము. తుదిపట్టుకొంచెము తక్కువేమో ! వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతము లంతగాలేవు.

కృష్ణవిలాసమని పేరుగల యీ యక్షగానమున భాగవత దశమస్కంధమునఁగల్గు కృష్ణలీలలు వర్ణితములైనవి. ఇందు ఏలలు, పదములు, త్రిభంగులు, అర్ధ చంద్రికలు, అల్లో నేరేళ్లు, గొబ్బిళ్లు, వెన్నెల పదములు, మొదలగు ఆంధ్రదేశ రచనలు కొన్ని గలవు. గ్రంథకర్త వెన్నముద్ద గణపతి పెద్ద కవి.

No. 1864. గంగాగౌరీవిలాసము.

GANGĀGAURĪVILĀSAMU.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 19. Lines, 23 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 275*a*. The manuscript contains also fragments of a large number of miscellaneous works.

Incomplete.

The marriage of God Śiva with Ganga and Gauri, and their amorous sports are described in this. The name of the author is Pedakemparaya.

Beginning :

శా. శ్రీ గౌరీపతి చంద్రశేఖరసతీ చిత్తాబ్జరోలంబ స
న్నాగాధీశ్వర హారమారమథనా నాకేశసంసేవితా

యోగీంద్రార్చిత పాదపద్మయుగళా యోషామయార్ధాంగ
. . . . . హిరియకెంపన్నృపతిన్ రక్షించు సోమేశ్వరా.

క. . . . . ద - గంగాగౌరీవిలాసకథ మృదువచనా
నారంబులుద్దిజడ న - ట్లారజముగఁ గవులుపొగడ నతులప్రౌఢిన్.

క. సుకవులకు సారమైబహు - కుకవుల కెదశూలమై యకుంఠితధారై
చకితచకిత వాద్యములై - వికసించును బెద్దకెంప విభుసత్కవితల్.

క. గంగాగౌరివిలాసము - సంగతిఁబద పద్యములకు సరసతమీఱన్
రంగద్భూషణములు వెలఁ - గంగా పెదకెంప రాయఘనుఁడొనరించెన్.

క. తనప్రాణేశుని వెదకుచు - వనితామణిగంగ వచ్చువైఖరియేలా
గన నెల్లనాఁడు నేఁడనఁ - గనఁగొనవలె సకలజనులు కాంక్షరహించన్.

అటతాళం - అర్ధరేకు.

శంకారునిఁజూపరె నవమీనాం కునిఁజూపరె॥ ౧॥
ఈశునిఁజూపరె నాప్రాణేశునిఁజూపరె॥ ౨॥

* * * *

End:

క. అంగజుకేళినిమది యు - ప్పొంగఁగరతి నేలి సోలిబోటిరపిల్లన్
బంగారు గిండిఁబట్టుక - ముంగిటికిని వెడలెఁజాలముర పెంబలరన్.

(ఐ-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

శివుఁడు గంగాగౌరుల వివాహమాడుట, వారితో వినోదించుట ! వారి సవతి తన పుఁడగవు ననురీతిని శృంగారప్రధానముగా నీయక్షగానముగలదు. కర్త పెద కెంప రాయఁడు.

ఇందు చిల్లరవిషయము లనేకములు గలవు. ఈ పుస్తకమునకు ‘ చిల్లర కావ్యముల పుస్తకము ’ అని పేరు.

No. 1865. గరుడాచలవిలాసము.

GARUDĀCALAVILĀSAMU.

Substance, paper. Size, 7¾ × 7½ inches. Pages, 43. Lines, 16 on a page. Character, Telugu. Condition, Slightly injured. Appearance, old. Mode of writing, good but full mistakes.

Begins on fol. 1*a*. The other works herein are : **Ramacandra-śatakamu** 49*a*, Mannārukṛṣṇaśatakamu **65*a***, Gēyamulu **87*a***, **Gōvyā**ghra caritra **114*b***. Nṛsimhadaṇḍakamu **124*a***.

Complete.

A very popular but not of a high standard of yakṣagāna describing the marriage of God Nṛsimha worshipped at Ahobila, with a girl belonging to the Cencu tribe. The author is Obayamantrī of Nandavaramu.

Beginning :

క. శ్రీ గరుడాచలదేవుం - డాగమవేద్యుండు దురితహరుఁడు నృసింహుం
డా గజవరదుండనిశము - బాగుగమముఁ బ్రోచు సత్కృపామతితోడన్.

వ. మఱిన్ని దేవతా సార్వభౌము నేమనికొనియాడుచున్నాఁడు.

అటతాళము.

పటుల జగదాధారనరహరిభవవిదూరా
యగణిత భవవిదూరా! నరహరి
చటులదైత్యవిదార గరుడాచలవిహారా!

* * * *

వ. అని యిట్లు దేవతాప్రార్థనంబుచేసి కవీశ్వరుండు కృతికధీశ్వరుండైన గరుడాచలేశ్వరునకు షష్ఠ్యంతంబులు రచించెనట యెటువలెను.

జంపె.

సురరాజసంస్తుతికి సురుచిరాసమమతికి
కరుణారసోన్నతికి గరుడాద్రిపతికిన్.

* * * *

వ. అంకితంబుగానా యొనర్పంబూనిన గరుడాచల విలాసంబను యక్షగానంబు నకుఁగథాక్రమంబెట్టిదనిన.

జంపె.

రథగజాశ్వపదాతి । రమణీయసంకులము
పృథులపుణ్యస్థలము పెదయహోబలము.

* * * *

నలువొందునట నాదినారాయణుండు

* * * *

బలువిడియుక్కుగంబంబున వెడలి - చలమున హేమకస్యపుఁజీరియచలుఁ
జెలరేఁగి నవనారసింహరూపమున - మెలఁగుచు లక్ష్మీసమేతుఁడైతాను
వేదాచలంబుపై విహరింతుననుచు - నాఁడటుఁదలపోయనతిముదంబునను
ఖరివారకులును సంభ్రమలీలబెగడఁ - గరమర్థి విడుదులుగావించిరెలమి.

End :

ఆటతాళము.

చెంచుబలగము నేలివారిలోఁ జెలియతాను ।
మెలఁగుచుఁ చెంచుయోబళపతియనంగఁ బ్రసిద్ధికెక్కెన్ ॥
ధరణిలోఁ దనునమ్మికొలిచిన దాసులకును ।
వరములుఁ కరుణతో నొసఁగుచును విఖ్యాతుఁడగుచు ॥
సత్యమూర్తియనంగ గరుడాచలమునందు
చాయక నిత్యనిరుపమ వైభవంబుల నెగడుచుండెన్ ॥

Colophon :

ద్వి. అనుచు నా సకలలోకాధీశు పేర
వనజభవామరవందితు పేర

. . . .

సన్నుతిమీఱంగ సరసులోననఁగ
వన్నెకెక్కిన నందవర శాస నుండు
చెన్నమాంబాగర్భసింధు చంద్రుండు
ఉన్నతకీర్తియనుజ్జ్వలగుణుఁడు
దినకరతేజుఁడాది నవహోబ
ఘనునియోబయమంత్రి కవివరేణ్యుండు
గరుడేశ్వరుని పాదకమలంబులకును
బరమభక్తిని సమర్పణముగాఁ జేసి
విరచించెనీ కథవిఖ్యాతి వెలయ
ధరణిలో నాచంద్రతారార్కముగను ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది, తప్పులుచాలఁగలవు. అక్కడక్కడ గ్రంథపాతములునుగలవు. వ్రాఁత కాగిదమున కొక ప్రక్కనేకలదు. పాఠభేదములు పెక్కులు బంతులనడుమఁ జేర్పఁబడినవి.

అహోబలస్వామియగు నృసింహదేవుఁ డొక చెంచుకన్నియను గరుడాచలమునఁ బెండ్లాడుకథ యిందుగలదు. ఈ యక్షగానము మిక్కిలి ప్రచారముగలది. గ్రంథకర్త నందవరపు—ఓబయమంత్రి—దీన ప్రతి భేదములు చాల పాఠభేదములుకలవి.

ఇందే గ్రంథాంతరములుగలవు. 49*a* రామచంద్రశతకము, 65*a* మన్నారుకృష్ణశతకము, 87*a* గేయములు, 114*b* గోవ్యాఘ్రచరిత్ర, 124*a* నృసింహదండకము,

No. 1866. గరుడాచలవిలాసము.

GARUDĀCALAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 11⅜ × 1⅜ inches. Pages, 55. Lines, 6 on a page Character, Telugu. Condition, Slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above, but contains different readings.

Date of transcription.—Thursday, the new moon day of the month Bhādrapada in the year Sarvajit.

Name of the Scribe, Parangi Bāvayya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్నది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వ వర్ణితమైనాని రెండిటికిని పాఠభేదము లున్నవి.

సర్వజిన్నామ సం॥ భాద్రపద బహుళామావాస్య గురువారంనాడు పరంగిబావయ్య ప్రతి లేఖనము ముగించినట్లు గ్రంథాంతమందు గలదు.

No. 1867. గరుడాచలవిలాసము.

GARUDĀCALAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1⅛ inches. Pages, 38. Lines, 5 on a page Character, Telugu. Condition, Slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Same work as the above.

Date of transcription—Thursday, the fourth day of the first half of the lunar month of jyesṭha in the year Saumya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

సౌమ్యనామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ చతుర్థి గురువారమునాటి కిది వ్రాయఁబడెను.

No. 1868. గరుడాచలవిలాసము.

GARUDĀCALAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 13 × 1¼ inches. Pages, 12. Lines, 6 on a page Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 9(a). The other works herein are—Vēmanapadyamulu 1(a) Ramakirtana 13(a).

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

ఆసమగ్రము. వ్రాతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వముకొంత.

ఇందలి గ్రంథాంతరములు.

1a వేమన పద్యములు, 13 a రామకీర్తన.

No. 1869. గరుడాచలవిలాసము

GARUDĀCALAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1¼ inches. Pages, 36. Lines, 5 on a page Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

ఆసమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వముకొంత.

No. 1870. గురునంబిచరిత్ర.

GURUNAMBI CARITRA.

Substance, paper. Size, 11¾ × 8 inches. Pages, 36. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing good and fairly free from mistakes.

Begins on fol. 301(a). The other works herein are—Daśāvatāra-caritra 1(a). Mollarāmāyanamu 63 (a). Bālabhāgavatamu 126 (a). Balarāmacaritra (Prabandharājasirōbhūṣaṇamu, 173 (b). Sāmba-vilāsamu 229(a). Sārangadhara caritra 255(a). Guruparampara 280(a) Lingadhāranacarca 319 (a). Sugrivavijayamu 325 (a).

Complete.

Describes the story of Sundaramūrtinayanar also known as Udavanambi and Paramanāci two great devotees of śiva. Regali Nimmanātha, son of Parvatalinga is the author.

Beginning :

క. ధవళగిరిసన్నివాసుని - ధవళోరగభూషితాంగు ధవళాంశుధరున్
ధవళభసిత త్రిపుండ్రుని - ధవళాంగునిఁ జూచి కల్కి దైవముఁగొలుతున్.

వ. అట్టిదేవు కారుణ్యంబున రాచవీటి పట్టణంబు నభివర్ణించెద నెటువలెను ;

జంపె.

సారమగు తను వేడు, సజ్జనుల మదివీడు
కారాధిపిడుజోడు, శ్రీరాచవీడు.
నవసరంబులకీడు భజియింపనొనగూడు
శివభక్తతతిజోడు శ్రీరాచవీడు.
ఆగమంబులజోడు, అఘములను నుఱుమాడు
శ్రీగిరికి నైదోడు శ్రీరాచవీడు.

* * * *

వ. ఇట్టిదేవుని కారుణ్యంబున రాచవీటి పట్టణంబున కధీశ్వరుండయిన వీరభద్రేశ్వరుం గీర్తించెద నెటువలెను,

జంపె.

కరుణాసముద్ర దయస్థలితవిజయోన్నిద్ర
స్థిరతరమహారౌద్ర శ్రీ వీరభద్రా !
నాలుక శ్రీరుద్రమహిమాదికాచ్ఛిద్ర
శ్రీరస్తు శతరుద్ర శ్రీ వీరభద్ర !

. . . . శ్రీ వీరేశునకును—అంకితంబుగా నాయొనర్పంబూనిన వడయనంబెన్న చరిత్రయను యక్షగానంబునకుఁ గథాక్రమం బెటువలెను ;

సీ. శ్రీరజతాచల సింహాసనస్థుండు - గౌరీవివాహ సంకల్పితంబు
చేసిన హర్యజ జీమూతవాహన - ప్రముఖాదు లతులసంభ్రమములోడ
పదునాల్గులోకముల్ మురమందఁ బార్వతీ - పరమేశ్వరుల పెండ్లి ప్రకటితముగ
వేదోక్తిఁ గావించి విశ్వేశుఁ బెండ్లి కు - మారుఁ జేసిన ముఖమంటపమున
నిల్వుటద్దంబు కెదురుగా నిల్చునంత - పార్వతీశుల ప్రతిబింబ భావములకుఁ
బ్రాణ మొసఁగియు సుందర ప్రమథులనుచుఁ - గూర్మి వేరిడి సేవ గైకొనుచునుండె.

* * * *

త్రిపుట

సుందరుండొక రుద్రకన్యకఁ జూచి శృంగారంపు వనకరు
బృందమధ్యమునందుఁ బొందిన చందమెఱిఁగి,

దేవదేవుండనియె నత్తిరునావలూరనుపురము సేనను
భూవిభుఁడుపాలించు మర్త్యంబునను వేడ్కన్
పాళినచటను మీరు మానవులై జనించి సుఖించుఁడని శశి
మౌళిసుందరి సుందరులకా మహిమదెలిపెన్.

*   *   *   *

ఎఱుకల జంపె.

ఆఱునెలలు మల్లెనేని యూరిలోకి వచ్చెజడా
యూరియింటికరుగ నాకొమారు వడుగుసేయ
యత్న పెట్టినారు చూడు పాపకర్మలెల్ల రాజ
రత్నమా పరామరించు రమణ మా మొఱాలకించు
మనఁగనంతలోనె బాప అల్ల వచ్చి రాజసముఖ
మనకరోపమునను గినికి యతనిఁదిట్టి కొట్టబోవ.

*   *   *   *

పాళికేకులు.

తాళములు మద్దెలలు ఢక్కయుఁదాంబురల్ వాయింపఁగా
తాళమాన మొకింత దప్పక వాలుగంటి నటింపగా,
ధిమికిధిమికిటా. ధిమికిధిమికిత ధిన్నతోంగణ దివిజాలంబరపదమున
నమరిచూడఁగఁ బరమనాంచా రాడెనతులిత ముదమునా !
ధిమికిధిమికిటా.
వనితచక్కఁదనాల కుప్పనివరులు పురజను లెంచఁగా
కనినఋణమే తీరదనుచును జనులు తను నుతియించఁగా
ధిమికిధిమికిటా !

*   *   *   *

జంపె.

ఉపనయము చెంతగల కావేరియుదకమున
వైవచ్చె బాహ్మణ స్త్రీ యొక్కతెయును,—
నొడయనంబెన్న నా యొడయనంబెన్న నా
కొడుకనంబెన్న యెక్కడ దాగియున్నా—

*   *   *

అటుల కుమార నిను నేటిపాల్ సేసి యే
నాటికిని మఱతునని బోటి వెతపడఁగా.

కని నంబి సతిదుఃఖమునకు వివరము దెలిసి
కానెను బరిచారకులఁ బిలిచి గ్రక్కునను,—

*   *   *   *

వ. అంత నాకావేరీ తీరంబుననున్న పుణ్యాంగనలు ధవళంబుఁ బాడిరటు యెంతువరెను.—

ధవళం.

జయజయా జ్ఞాన సంపన్నా - జయజయా నిన్ను బుధు లెన్నా
జయము నీపదములూ గన్నా - జయహాసు వాఁడయనం బెన్నా.

*   *   *   *

జంపె.

పరసతుల వరియింప నరకమని మొఱపెట్టు
దారయుశాస్త్రిను తెల్లఁ దుంగలోఁ ద్రోక్కక
పరనారి చంటిలోఁ బరమేశుఁ బరికించి
పరమచారుఁడు నంబి పరమపదమేఁగెఁ.
శివహత్య చేసి మును చిఱుతొండ భక్తుండు
పశుపతినిగూడెఁ దన పట్టణముతోడఁ
గోటండు తండ్రి తలగొట్టి కైలాసము క
వాటములు దెఱవ శశిజూటులోఁ గలసెఁ.

*   *   *   *

End :

ద్విపద.

పరమనాంచారియుఁబైనమైవచ్చి - నరపతివెంటనే నంబెన్నఁగలనె
ఆరాయఁడునసంఖ్యాతమాహాత్మ్య - రారాధనముల నిహముమఱచియుండి
ననిదక్షయజ్ఞాప హారునిపేర - మునుకొని విశ్వతో ముఖమూర్తి పేర
వలనగు కళ్యాణ వాసునిపేర - వినుతింప శ్రీరాచవీటినివాస
ఘనభద్రకాళికా కాంతునిపేర - నంకితంబుగసదా చారైకవర్తి
శంకరపిడుపర్తి సద్గురుమూర్తి - కరజాతుఁడగు చండి కలికేశుపేర
పరకవీశ్వరుఁడు పర్వతలింగసుతుఁడు - నిరుపమరెగళిగ నిమ్మనాథుండు
నరసురాద్భుత గురునంబి చరిత్ర - యక్షగానముచేసె ననుపమప్రీతి
దనిత నాచంద్ర తారార్కముగను - నిదివిన్నఁ జదివిన నీప్సితార్థములు
సదమలమతులకు సమకూర్చు శివుఁడు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

సుందరమూర్తినాయనారని, ఉదయనంబి యని పేర్లుగల ద్రవిడశివభక్తుని చరిత్ర మిందు వర్ణింపఁబడినది. పార్వతీపరమేశ్వరుల ప్రతిబింబములే సుందరమూర్తి పరమనాచి యనువారుగా జన్మించుట, సుందరమూర్తి, పరమనాచి యొక్క యను రాగవిలాసములు, తిరునావలూరి వాల్మీకేశ్వరుఁడు వారికిఁ గుంటెనతనము చేయుట, తుదకు వారికి శివలోకప్రాప్తి యనుకథా విషయమిందుఁ గలదు. పర్వతలింగము పుత్రుఁడగు రంగళిగ నిమ్మనాథుఁడు చుండి కలికేశ్వరస్వామి కంకితముగా దీని రచించెను. ఇందు గొన్ని దేశిరచనలు గలవు. ఉదాహృత గ్రంథ భాగమున వాని తీరుచూడఁ దగును.

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1a దశావతార చరిత్ర, **63a** మొల్లరామాయణము, **126a** బాలభాగవతము, **173b** బలరామ చరిత్ర (ప్రబంధరాజ శిరోభూషణము), **229a** సాంబవిలాసనము, **255a** సారంగధర చరిత్ర (ద్విపద), **280** గురుపరంపర, **319** లింగధారణచర్చ, **325a** సుగ్రీవ విజయము.

No. 1871. గురునంబిచరిత్ర.

GURUNAMBICARITRA.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅜ inches. Pages, 33. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Complete.

Same work as the above.

Date of transcription :—Wednesday the twelfth day in the second half of the lunar month Mārgasira in the year Vibhava. Name of the scribe—Lingayya, son of Ayyagāri Rājappa.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వముకోశ.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

"విభవనామ సం॥ మార్గశీర్ష బ ౧౨ బు॥ సాయంత్రం వర్కు వడియనంబెన్న చరిత్ర యక్షగానం పుస్తకం అయ్యగారి రాజప్ప కుమారుడు లింగయ్య వ్రాశి గుమ్మడి పెద్దయ్యకు ఇచ్చెను."

No. 1872. గురునంబిచరిత్ర.

GURUNAMBICARITRA.

Substance, palm-leaf. Size, 15 × 1 inches. Pages, 59. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Complete.

Same work as the above.

Date of transcription :—Saturday the third day in the first half of the lunar month Vaiśākha in the year Bhāva. Name of the scribe—Mājēṭi Sarvēśalingam.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

గ్రంథాంతమందీ వ్రాంతగలదు :—

"భావనామ సంవత్సర వైశాఖ శు॥ 3 స్థిరవారాన యీ వడియనంబి చరిత్ర యక్షగానం సంపూర్ణంగా మాజేటి సర్వేశలింగం వ్రాశెను."

No. 1873. గొల్లవేషకథ.

GOLLAVĒṢAKATHA.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 8\frac{1}{4}$ inches. Pages, 44. Lines, 27 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair, but full of mistakes.

Begins on fol. 234*a* of the MS. described under No. 1861 ante.

Complete.

Works entitled గొల్లవేషము కథ, భామవేషము కథ, భామకలాపము etc., are all varieties of poetic composition known as Yakṣagāna. Of the ten kinds of dramatic composition in Sanskrit. "Vīthi" is similar to the Telugu Yakṣagāna. It usually begins with the entrance of a shepherd girl in a street with a pot of butter-milk. Then a Brahmin (of the nature of a clown) meets herland begins to converse with her in a humourous manner,

enquiring her caste, manners, etc. Towards the end a ruffian called Konḍa (supposed to be one who collects customs duty) stops the girl, insists her to pay the duty, and talks all sorts of vulgar, while she tries n a clever way to evade him. Finally the mother-in-law of the girl appears on the scene and takes away her daughter-in-law. The immodest and vulgar talks of Sunkari Konḍa only show the mean character of the persons in charge of the collection of customs in those days. The author Bhārati Rāmarāju has dedicated this work to Sri Hari worshipped at Potladurti.

Beginning :

క. గణవదను నేకదంతుని
త్రిజగన్నుతుఁబరమపురుషుఁ ద్రిపురారి సుతున్
భుజగేంద్ర హారు. గణపతి
విజితేంద్రునిఁ (ప్రియు)? గొల్తు సకల విద్యలకెల్లన్.

క. శ్రీపోట్లదుర్తి హరికరు
ణాపూర్ణ కటాక్షలీల నవరసఘటితన్
భూపతులు మెచ్చఁ జెప్పెద
వేపూనియు గొల్లభామవేష మనంగన్.

(ఆటతాళం॥ సారంగా రాగంవల్లనె యీ గొల్ల కలాపం యావత్తూ వినకలి చేస్తున్నారు. కొందరు ప్రత్యేకంగా రాగములు పాడుతారు.)

గొల్లభామ వచ్చెనూ
చల్లో యని - గొల్లభామ వచ్చెనూ
గొల్లభామ వచ్చె - పల్లవపాణిరే
పల్లెవాడనుంచి - చల్లలమ్ముకొనుచు (గొల్ల)
ముంగివెన్నెలచీర - చెంగులు జారగ
రంగుల రవిక చ - నుంగవ మెఱయఁగ. (గొల్ల)

* * * *

End :

వ. ఆయత్తా యిట్లాగంతా నన్ను చికాకుజేసి, క్యాకబరన్నాడే, లంజ, తొత్తు, నిన్ను గాడిదెలుగొట్ట, నిన్ను గుర్రాలు కుక్కలు మొత్త అనక క్యాకబరన్నాడే.

ఆట. కొండాడెందుండి వచ్చెనే కోడాల నేడు (కొండా)
నాముద్దు పిచ్చికొని కొడుకే మాటలన్నాడే
నీ కొంగు బట్టినాడట పేకొమ్ము నా కొడుకూ (కొండా)

నీ పిడత పగలకొడుతు వొంటికొడువూ నీకొడుకు
వాడు పొయ్యేవాడుగాడో చల్లపోయరాదటే (కొండా)

ద్విపద. అనిసుంకరిని మారి నాగోపజరత - తనకోడలికి బుద్ధి తగజెప్పుకొనుచు
నెమ్మితో తోడ్కొని నిజపురికేగె - సమ్మదంబుగనుండె సమ్మతులుగలిగి.

Colophon :

అనిరమాపతిపేర నఖిలేశుపేర - స్థిరదయా గురుపేర శ్రీపొట్లదుర్తి
హరిపేర జన్మ సౌఖ్యంబందుకొఱకుఁ - బ్రవిమలమతిని భారతిరామరాజు
కవి రచియించె సత్కవుల సమ్మతిని - ఇరివొందునీగొల్ల వేషంబుకథయు
ధరణిలో నాచంద్ర తారార్కముగను.

ఆది తాళం

దధిమథనా - మధుసూదనా ॥ కృష్ణా
దధిమథనా యం - బుధిశయనా ॥ కృష్ణా

* * * *

హార్తిహర్తిహ - స్ఫూర్తిమూర్తి ము
మూర్తికీర్తిశ్రీ - బొట్లధూర్తి హరి (దధిమథనా)
రామా రాఘవ - రాజీవలోచన
కామితఫలదా - కరివరదా.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

గొల్లవేషము కథ, భామవేషము కథ, భామ కలాపము అని పేరులుగల గేయ రచనములిట్టివి యక్షగాన భేదములలోఁ జేరినవే యనవచ్చును. సంస్కృతమున దశరూపకములలోనిదగు వీథి ఇట్టిదే. ఇందు బ్రాహ్మణ వీథిలో నొక గొల్ల పడుచు చల్ల కడవఁదాల్చి చల్లనమ్ముకొనుచుఁ బోవుచుండుటయు, నొక బ్రాహ్మణుఁడు (ఈతఁడు విదూషకప్రాయుఁడు) ఆమె కులజాత్యాచార వ్యవహారాదులఁ బ్రశ్నించుట, యామె బదులు చెప్పుట, గాపెక్కు వింతవింతల ప్రసంగములుంగలవు. ఇందు తుదిని కొండఁడని పేరుగల ధూర్తుఁడు త్రోవ నడ్డగించి చల్ల యమ్మకపు సుంకము దెమ్మని యా గొల్ల పడుచును నిర్బంధించుచు బందుబూతు ప్రసంగముల జరపుట, ఆమె చతురముగా దప్పించుకొనఁజూచుటయు, ఆమె యత్తగారంతటవచ్చి కోడలిని దోడుకొనిపోవుటయునను తీరునఁ గథముగియును. ఇందు సుంకరికొండని రోఁత సంభాషణము, గ్రంథమున నా కాలమునాటి సుంకరుల ధౌర్త్యమును దెలుపును. ఏతద్గ్రంథకర్త భారతి రామరాజు, పొట్లదుర్తి శ్రీహరికిది సమర్పితము.

ఇది 'యానాము' అను గ్రామమున లభించిన పుస్తకమని గ్రంథారంభమునఁ గలదు.

ఇందిలి గ్రంథాంతరములకు కృష్ణవేష కథ చూచునది.

No. 1874. గొల్లవేష కథ.

GOLLAVĒṢA KATHA.

Substance, palm-leaf. Size, 16¾ × 1⅛ inches. Pages, 96. Lines, 5 on a page Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair and fairly free from mistakes.

Begins on fol. 1 (a). The other work herein is—Gollavēsakatha (a different work) 49 (a).

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగాలేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరము.

49 (a) గొల్లవేష కథ (వేఱురచన).

No. 1875. గొల్లవేష కథ.

GOLLAVĒṢA KATHA.

Substance, paper. Size, 11¾ × 8½ inches. Pages, 12. Lines, 27 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good, but full of mistakes.

Begins on fol. 256 (a) of the Ms: described under No. 1861 ante.

Incomplete. A small portion is wanting at the end.

Similar to the work described under No. 1873 ante. But the story of Sunkari Konda is not found in this. The name of the author is not known.

Beginning:

ద్విపద. శ్రీకరంబైనట్టి క్షితిమండలమున - పెక్కువ సంపదల్ విలసిల్లి యెల్ల
జనులకు సుఖములు సాగియే కాల - భోగముల్ జెందియే పొదలుచుండెడు
హరిమాయనగరంబు అళకాపురంబు - సుర రాజునీడు భాసురపతిప్రోలు
మొదలైన దేవతా ముఖ్యవాసమునా - కుదరక కరుణించుకూడను సుమీ
పాడిపంటల తల్లి భాగ్యములకల్లి - వేడుక విలసిల్లి పెదచల్లివల్లి
రేపల్లె మాపల్లె వ్రేలు నందుండు - దీపింప పండ్రెండు స్థిరమైన గొల్ల
కులములుగలవవి కూర్మి వినుపింతూ.

End :

శ్లో. స్వర్గాధి నాథస్య సురాగ్రజస్య కపర్దినో యక్షపతేర్మురారేః
తేషాంచ యోషాజన సంతతీనాం త్రికంయథా దుర్లభమాశు నూత్నం.

టీక. స్వర్గాధి నాథస్య। స్వర్గస్య అధినాథః స్వర్గాధి నాథః। తస్య స్వర్గాధి నాథస్య। స్వర్గాధి నాథయోః। స్వర్గాధి నాథానాం। స్వర్గాధి నాథశబ్దః। అకారాంతః పుల్లింగో షష్ఠ్యేకవచనాంతః। స్వర్గాస్వర్గానకు అధినాథస్య ప్రభువైనటువంటి। దేవేంద్రునియొక్క.

* * * *

యేషాంచ వీరలయొక్క యోషాజనసంతతీనాం స్త్రీజనసమూహానకు నూత్నం సజ్జన సమ్మంధమైనటువంటి త్రికంచమూయొక్క చల్లయథా నిరంతరముసూ్న అశు శీఘ్రంగా నున్న దుర్లభం లభించేది ప్రయాసంగదవయ్యా.

(వి-వి.)—

అసమగ్రము. తుదకట్టు కొంతకొంతగా నున్నట్టున్నది. వ్రాత మంచిది. తప్పులు చాలఁ గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది నెం 1873 రున వర్ణితమైన గ్రంథమును బోలినదే. రెండు రచనములు వేఱువేఱు తెలుఁగులవి. ఇందు తుదిని సుంకరి కొండనికథ గానరాదు. దీని కర్త పేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములకు కృష్ణవేష కథ చూచునది.

No. 1876. గొల్లవేష కథ.

GOLLAVĒṢA KATHA

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 28. Lines, 4 on a page, Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair, but full of mistakes.

Begins on fol. 49 (a). The other work herein is Gollovēsakatha (different work).

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వవర్ణిత ప్రతికిది మాతృక (1873).

1 (a) గొల్లవేష కథ (వేరొకరచనము).

No. 1877. గొల్లవేష కథ.

GOLLAVĒṢA KATHA

Substance, palm-leaf. Size, 12½ × 1¼ inches. Pages, 15. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured and worm eaten. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 1 (a). The other works herein are :—Samudra-mathanamu 8 (a). Sri Krsnunipavvaḷimpusēva 14 (a) Grāmadēvatadaṇ-dakamu 25 (a). Rajarajesvaripadyamulu 28 (b).

Incomplete.

Similar to the work described under No. 1873 ante. But the vulgar conversation of Sunkari konda is not found in this. Tammaya of Āēreyapura is the author.

Beginning :

ఉ. అంజలిచేసి మ్రొక్కెద మదంబకు దివ్య సరోజమాలికా
పుంజసుగంధ గంధకచ పుష్పరస భ్రమరీ కదంబకున్
రంజిత కంఠహార నవరత్న విడంబిత వజ్రకింకిణీ
మంజుల మేఖలావలయ మధ్యనితంబకు శారదాంబకున్.

దరువు. గొల్లభామ వచ్చెను । పల్లవపాణి । గొల్లభామ వచ్చెను॥
గొల్లభామ వచ్చె । ముల్లోకములవా
రెల్ల మెచ్చ చల్ల । చల్లోయనుచూను గొల్లభా॥

*   *   *   *

హాళిక నాత్రేయ । పురిగోపాలుని
కేళికిచాకన్న । గీటుమా నీవేళ గొల్లభామ॥

క. జనులార సరసవిద్వ - జ్జనులార సమస్తసభలఁ జాతురిమెఱయన్
వినరయ్య గొల్ల కథగాఁ - దనరెడు నాత్రేయపురపు తమ్మయకవితన్.

*   *   *   *

End:

ద్విపద   *   *   *   *

మొదవెఱ్ఱగొల్లలు ముష్టి గొల్లలును - పెదవీటి గొల్లలు పెయ్య గొల్లలును
కోటికోటులు మందగొల్లలు పాక - నాటిగొల్లలును పూనాటి గొల్లలును
అలికంప గొల్లలు నాల గొల్లలును - ఇలపూడి సజ్జగొడీ జాతులైన
గొల్లల పండ్రెండు కులములలోన - గొల్లగామే మెఱ్ఱ గొల్లలమయ్య
రాజులెల్లను మెచ్చ రాణింతుమయ్య - మాజాతి కొక్క నీమంబున్నదయ్య
రవిజూచియును మ్రొక్కరాదదిగాక - రవికయుదొడగంగ రాదెప్పుడైన
చుక్కబొట్టెప్పుడుంచుట లేదు నుదుట - ముక్కుకు వగమీఱ ముక్కఱ లేదు
తల్లెరుగమ్మెలేర్పడ బెట్టరాదు - అడ్డగట్టును లేదు ఆడుగుఱ్ఱమును.

ఎడ్డెలకై యొద్దు నెక్కఁగరాదు - పరికింప హనుమంత బసవ శంకరిము
సరస సింహతలాట జయనామములును - బిరుదులు గలవయ్య పేర్వేరమాకు
వరుసతో నీరీతి వర్తింతుమయ్య.

*　　　*　　　*　　　*

End:

సీ. సకలామయసమూహసంహారచక్రవి - స్తరపరాక్రమము యాత్రక్రగుణము
శుభ్రాభ్రహిమశశిస్ఫురిత తేజః పుంజ - కౌముదీ సంపూర్ణ కాంతిపరము
ఘనసార జాత వికస్వర పుష్పాగ్ర - ఘుమఘుమ పరిమళ ఘూర్ణితంబు
జీవనాధార సంజీవనద్రవ్యౌష-ధక్రియ దేహసుందరరసంబు
షడ్రసోపేతమగు వస్తుసాగరంబు - బహుసుధాసార రుచికర పానకంబు
కయినయాచల్లయిది దేవతార్పితంబు - అనుభవింపుడిజనులుమీకగునుశుభము.

*　　　*　　　*　　　*

ఆ. ఉదయకాలమందు నొక మునికోపాన - శాపదగ్ధుఁడైన జాడదేడ
సౌరిదిప్రొద్దు పొడుపుసూర్యునిఁ గనుఁగొని-మ్రొక్క వేయరాదె ముద్దుగుమ్మ.

తే. పాలలోపల శశిపుట్టెఁ బాలలోనఁ - బంకజారాతి పుట్టె కల్పద్రుమంబు
పుట్టెసుధపుట్టెఁగా ప్రొద్దు ప్రొద్దులేచి - వినవెపాల్కడవకు మ్రొక్క వేయువమ్మ.

(వి-వి.)—

అసమగ్రము. ప్రాఁతతిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

నె 1873, 1875 రుల వర్ణితమగు గ్రంథమువంటిదే యిది. కాని సుంకరికొండని రోఁత సంవాదమిందు లేదు. ఆత్రేయపురపు తమ్మయ దీనికర్త.

ఇందీ గ్రంథాంతరము గలదు.

8 (a) సముద్రమథనము. 14 (a) శ్రీకృష్ణునిపవ్వళింపుసేవ, 25 (a) గ్రామదేవతా దండకము, 28 (b) రాజరాజేశ్వరీ పద్యములు.

No. 1878. గొల్లవేషకథ.

GOLLAVĒṢAKATHA.

Substance, palm-leaf. Size, $16\frac{5}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, **27**. Lines, 5 on a page. **Character**, Telugu. Condition, injured. Appearance, old. **Mode of writing, bad and full** of mistakes

Begins on fol. 1 (a). The other works herein Samudramathanamu 15 (a), Gēyamulu 43 (a).

Complete.

Similar to the work described under No. 1873 ante but the mode of composition is different. In the mode of composition it resembles the work described under No. 1877 ante. The name of the author is not known.

Beginning :

గొల్లవారము గొల్లవారము గొల్లవారమయా ఓబాపనయ్యా.

క. వారము వొకనాటిది శని - వారము మరునాడుజేయు నాటంవారం
వారము మతిగలశేతుము - వారముగా మయ్య గొల్లవారము ధాత్రిన్.

దరువు. గొల్లభామ వచ్చెనూ - పాలోయని గొల్లభామ వచ్చెనూ
గొల్లభామవచ్చె ములోల్లకములవా - రెల్ల మెచ్చగొల్ల చలోల్లయనుచూను.

* * * *

పొంగడాగా నాత్రేయపురిగోపాలుని - మాటికిదాకన్ను గీటుచు యీవేళ్ల.

End :

ముజ్జగంబులు గొల్లలయా బాపనయ్యా.

తే. ముజ్జగంబులు బొజ్జలో గలిగియున్న - యిజ్జగము లేలుచున్నట్టి యీశ్వరుండు
యదుకులంబున జన్మించినందుచేత - జగతిపైనున్న జనులెల్ల గొల్లలధిప.

* * * *

క. గొల్లలు ధర్మగుణజ్ఞులు - గొల్లలు పుణ్యాత్ములవని గోపాలకులున్
గొల్లలె యెక్కువధీరులు - గొల్లలకును సాటియెవరు కోరినతింపన్.

(టి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులుహెచ్చు. శైథిల్యము గ్రంథపాతములులేవు.

ఇది నెం 1873-75 రుల వర్ణితమయిన గ్రంథమును బోలినదే. ఆ కథయె, కాని రచనము వేఱు. నెం 1877 రున వర్ణితమయినదానితో దీనికిఁ గొంత రచనాసామ్యము గలదు. గ్రంథకర్తపే రెందుఁ గానరాదు.

గ్రంథాదిని "ఇది యేడిదభాగవతము" అనియు, గ్రంథాంతమున, "విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ షష్ఠీ సోమవారమునాటికి జదువబడినదనియు" వ్రాఁత గలదు.

పైఁ జెప్పఁబడిన 'యేడిద' గోదావరీ మండలమునఁగల గ్రామమయియుండును. ఏతద్ ఈ గ్రంథకర్త యాయూరివాడు గాఁదగును.

ఇందు గ్రంథాంతరములు గలవు.

15a సముద్రమథనము, 43a గేయములు.

No. 1879. గొల్లవేషకథ.

GOLLAVĒṢAKATHA.

Substance, paper. Size, 16⅝ × 1½ inches. Pages, 26. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured and worm eaten. Appearance, old. Mode of writing, good, but full of mistakes.

Begins on fol. 1 (*a*). The other work herein is Samudramathanakatha 15(*a*).

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతచక్కనిది. తప్పులు చాలగలవు. శైథిల్యము గ్రంథపాతములులేవు.

ఇది నెం 1878 రున వర్ణితమైనదే. కాని అక్కడక్కడ కొంతకొంత భేదము గానవచ్చుచున్నది. ఇదియు 'ఏడిద భాగవతము' అనియే పేర్కొనబడినది. 'దుగ్గిరాల రంగసాని కూతురు శ్యామలాంబ తాడిపర్తి చలమయ్యయొద్ద నీగ్రంథము చదివి పార్థివసంవత్సర పుష్య బహుళైకాదశీ శుక్రవారమునాటికి ముగించినట్లు చివర వ్రాంతగలదు.

ఇందు గ్రంథాంతరముగలదు. 15(a) సముద్రమథన కథ.

No. 1880. చిక్కదేవరాజ విలాసము.

CIKADĒVARĀJAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 14⅞ × 1⅜ inches. Pages, 66. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Incomplete.

Deals with the life of Cikadēvarāya, King of Mysore, who ruled also over Srirangapaṭṭana. It contains also a few historical details. The name of the author is not known.

Beginning :

శా. శ్రీరంగైక విహారి శౌరి భువనశ్రీమం కరప్రాభవో
దారస్ఫారకృపాకటాక్షములచేతన్ విశ్వవిశ్వంభరా

ధౌరంధర్యకళావిశేష విలసద్బాహార్గళుండైన మై
సూరి శ్రీచికదేవరాయలకు నిచ్చుఁ శాశ్వతైశ్వర్యముల్.

* * * *

వ. శ్రీ మన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర ప్రౌఢప్రతాపతపన శ్రీ వీరచికదేవ మహారాయ మహామండలాఖండలుపేర షష్ఠ్యంతంబులు రచియించెనటు లెట్టులనిన.

క. శ్రీమంతున కవిరతనత - సామంతున కఖిలవిమత జనవనజవనీ
హేమంతున కత్యద్భుత - ధీమంతున కనుపమాన ధృతిమంతునకున్.

* * * *

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన శ్రీచికదేవరాయ విలాసాభిధానంబును శృంగారరసప్రధానంబునునగు యక్షగానంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

End:

సీ. కురువిరాటవరాటకరహాటనృపజూట - తటకిరీటములపైఁ దాఁకితాఁకి
చోళనేపాళపాంచాలభూపాలవి - స్ఫాలఫాలములపై వ్రాలివ్రాలి
అంగగౌళకళింగవంగబంగాళరా - డుత్తమాంగములపై నురికియురికి
కుకురనాశకరూశకోసలక్ష్మాధీశ - మాంసలాంసములపై మలసిమలసి
యెవ్వని భుజాల జయలక్ష్మి యెనసియుండు
నతఁడు పొగడొందు నెందును నసమసమర
విస్ఫురమదాంధసింధుర విఘటితారి
రణజయవిహారి! చికదేవరాయ శౌరి.

మ. అఖిలాశాతతయంబునం గలుగువాకారరేఖాకళా
ఘనకీర్తి ప్రతిభావిశేషములు వర్ణింపఁ శ్రీరంగప
ట్టణసామ్రాజ్య ధురంధరుండవయి వేడ్కన్ ధాత్రిఁ బాలింపుమన్
మనుమీ శ్రీచికదేవరాయనృపచంద్రా! సాంద్రతేజోనిధీ!

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత బాగుగా నున్నది. తప్పులు లేవు. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు గలవు.

ఇది శ్రీరంగపట్టణము నేలిన మైసూరి చికదేవరాయని ప్రశంసాత్మకముగా నెవరో రచించినది. ఇందుఁ గొన్ని చరిత్రాంశము లెఱుఁగనగును. కర్తపే రిందుఁ గానరాదు.

No. 1881. జలక్రీడ.

JALAKRĪDA.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 11. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured and worm eaten. Appearance very old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 9 (b). The other works herein are Rukmiṇīvēṣakatha 1(a) Savatulakayyamu 15(a).

Complete.

Describes the Bhāgavata story of Sri Kriṣṇa taking away the cloths of Gopis when they were bathing. The name of the author is not known. Some of the stanzas of Bammera Pōtana's Bhagavata are included in this.

Beginning :

క. మామా వలువలుముట్టకు - మామా కొనిపోకుపోకు మన్నింపుదయన్
మా మానమేలకొనిరాదు - మా మానసహరణమేల మానర కృష్ణా.

* * * *

దరువు. అవుకృష్ణా చీరెలుగొని మమ్ము - ఆరడి బెట్టితివి కాను
మ, మ్మారడి బెట్టితివి కాను.
కూరిమి నాపైఁ గలయింతులే మిము - ఆరడియనుమ . . . రే॥
కూరిమి నెప్పుడు దొరకుదువోయని - కోరి భజింతుము కృష్ణయ్యా.
కోరిభజించినవారికి శుభములు - కొంగుమల్లెగాదటా రే॥
చిన్ననాఁటనుండి వలయించెద మిము - జిక్కించుకొంటిమి కృష్ణయ్యా॥
మిము॥

కన్నెలార మీ కౌగిటఁజేర్చిన - ఘనతాకు యెక్కనగలదా॥ మీ॥
వాలాయముగ నిన్నెకోరిన వనితలము౯ - శ్రీ కృష్ణయ్య॥ మేము॥
మేలుగవ్రజఘోకేశుడనై మిమ్మే మేలుదునిఖగతులారా॥ మి॥
మానము హరియించెద మిము బట్టక - మానము మదనగోపాలా॥ మిము॥
మానకపోతే మరిమేలాయెను - మానవతులజేసె దాను॥ మిము మానవతు॥
అవురా కృష్ణా.

End :

మ. వ్రతముల్సేయుచు నొక్కమాటయిన నెవ్వాని న్విచారించినన్
వ్రతభంగంబులు మానునట్టివర దుర్వాహాత్ములీక్షించి సం
గతచేలాప్లవనంబునేఁడు వ్రతభంగంబంచు శంకించి ఫా
లతటీన్యస్తకరాబ్జలై సరసలీలన్ మ్రొక్కిరట్లిందరున్.

తే. ఎలమి మేఘుడు రొదురుయేతెంచినపూడె - చిరతరంబుగ నడియేరు లడ్డమటంచె
సలలితంబుగ గజమని పలికితీవు - సింహమని తెలిసివచ్చునె చిగురుబోణి.

Colophon :

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే కాని తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

శ్రీ భాగవతమందలి గోపికావస్త్రాపహరణకథ ననుసరించి రచితమయిన యక్షగానరచన మిది. కర్త పేరెఱుంగరాదు. బమ్మెర పోతరాజుగారి భాగవతములోని పద్యములిందుఁ గొన్ని చేరినది.

ఇందే గ్రంథాంతరములు గలవు :—

1a రుక్మిణీవేషకథ. 15a సవతుల కయ్యము.

No. 1882. జలక్రీడ.

JALAKRĪDA.

Substance, palm-leaf. Size, 15⅛ × 1⅜ inches. Pages, 13. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol. 8*b*. The other works herein are Rukminīvēśakatha 1*a*. Savatulakayyamu 18*a*. Erukalavēśakatha 31*a*.

Complete.

Same work as the above. The work has been dedicated to God Vīrarāghavaswami worshipped at Trivellore.

Beginning :

వీడుగో వీడుగో నమ్మలారా, మా చిన్ని కృష్ణుఁడు
వీడుగో వీడుగో నమ్మలారా !

ద్విపద.

జయదీనమందార జగదేకవీర
నయగుణసముదార నందకుమార
యేమయ్య నీకిదె యేము మ్రొక్కెదము
మా మనవాలించి మా కోకలిమ్ము
వట్టి నీరాడేటి వనితల చీర
లట్టె కొంపోవ న్యాయముగాదు నీకు

పరులెవ్వరైన నీ పనికిఁ జొచ్చినను

*   *   *   *

పనులిఖువంటివి భావ్యంబుగాదు - మా వలువలు మాకు మగుడ నిమ్మసిని

End :

అందమైన సందిటి దఁడలందుకోవె చెలుంతకారి
కుందనంపు బొమ్మా నీ వెందుఁబోయేవే
కందువాతో నిన్నుఁ జూచి కరగింది నా మనాసు
అందమైనా సందిటి దండ లందె వుంచరా !
ఊరిపేరు తిరువళ్ళూరు ఉవిదరో వినావే నా
పేరు వీరరాఘవుఁడు ప్రేమతో వినవే !

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

శ్రీ కృష్ణుఁడు జలక్రీడలాడు గోపికల వస్త్రములు హరించు కథ యిందు వర్ణితము. ఏతద్రచయిత తిరువళ్లూరి ప్రాంతపువాఁడు కావచ్చును. తిరువళ్లూరి వీరరాఘవస్వామి పేర నిందలి రచనములు గలవు.

ఇందలి గ్రంథాంతరము లివి :—

1a రుక్మిణీవేషకథ. 18a సవతుల కయ్యము, 31a ఎఱుకులవేషకథ.

No. 1883. జ్ఞానకురవంజి.

JNĀNAKURAVANJI.

Substance, palm-leaf. Size, 16½ × 1¼ inches. Pages, 11. Lines, 7 and 8 on a page. Character, Telugu. Condition, injured and worm eaten. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Incomplete.

A small portion in the beginning is wanting. Deals with the Advaita philosophy supposed to have been related by a gipsy. Sannidhiraju Jagannāthakavi a disciple of Śaṅkarācārya of Sṛngerimutt, is the author.

Beginning :

చోడిగాడు వచ్చేను సొంపుపెంపు హెచ్చేను
చోడిగాడు వచ్చె నిడుగో నాడకాడ జాడదెలియ

నాడి పాడుకొంటు వెఱ్ఱి కోడిగముల వాడవాడ
నాడెముగను నెఱుక జెప్పు చేడె విడనాడె నింక
నేడు పువ్వుబోడితోడ వేడుకలర క్రీడలాడ॥ బో॥
వెక్కిరించు వక్క మొగము తక్కు చెక్కు ద్వక్కు నిక్కి
నిక్కి చూచు చెల్ల దిక్కు లొక్కసారె వలపు
చిక్కటిల్లు మిక్కుటంపు డొక్క లెదర పిక్కలదర
చొక్కముగను ద్రొక్కు చిందు తక్కులాడి నెక్కడనుచు॥ బోడిగాడు॥

End :

భ్రమలఁ జెందినందువల్లను జన్మానకు వచ్చును గనుక పుణ్యపాపసంయుక్తులంజేసి మానవకోటిని మనము ఇద్దఱము బడిస్తూవుండవలెనే సింగి! ఎవరి భావనల కొలందిని వారిని మునుపు చెప్పిన క్రమంబున మోక్షకర్మాలు రెంటినిన్ని త్రిప్పవలెనే సింగి

ఏల

నీవూ నేనూ గూడీ భావనా కొలఁదీ
కేవల బ్రహ్మాన గీలు కొల్పుదమూ॥ నీవు॥
సారెసారెకు వా రీ సరసాసంగములా
తీగాగా జగమూలా ద్రిప్పుచుందామే
జ్ఞానమార్గుల కెల్లా ధ్యానామూ లొసగే
మానకా మోక్షార్థ మహిమ దెల్పుదమూ॥ నీవు॥
మానవాగణములనూ మమత నొందించీ
పూని భ్రాంతులలోనఁ బొరలఁ జేయుదమూ॥ నీవూ నేనూ గూడి॥

Colophon :

శ్రీమద్వైతవేదాంత రహస్య ప్రణవగుహాంతరాళనిలయ పరమహంస పరివ్రాజకా చార్యవర్య సర్వతంత్ర స్వతంత్ర శృంగ భేరీ సింహాసనస్థిత శ్రీమచ్ఛంకరాచార్య పాదార విందమకరంద పానమిళిందాయమానమానస సన్నిధి రాజవంశపారావార రాకాశశాంక తిమ్మయ సుపుత్త్రి జగన్నాథనామధేయ ప్రణీతంబైన జ్ఞానయోఱుకల కురవంజియను మహా ప్రబంధంబునందు సర్వంబు నేకాశ్వాసము సంపూర్ణము.

గ్రంథాంతరమం దిట్లు గలదు :—

'శ్రీమద్గురు వక్కలగడ్డ వీరేశలింగేభ్యోనమః బహుధాన్యనామ సం॥ మాఘ శు 10 సు॥ మెండు తాతయ్య జీవయోఱుకలకథ సంపూర్ణంగా వ్రాసెను.'

(వి.వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాత ములు లేవు.

అద్వైత వేదాంతమును ఎఱుకతయెఱుకరూపముగా నిందు వివరింపఁబడెను. శృంగేరీ మఠాధీశ్వరులయిన శంకరాచార్యులవారి శిష్యుఁడగు సన్నిధిరాజు జగన్నాథకవి దీనికిఁ గర్త. గ్రంథమునఁ దొలిభాగమిందు లేదు.

No. 1884. జ్ఞానకురవంజి.

JNĀNAKURAVANJI.

Substance, palm-leaf. Size, 16½ × 1¼ inches. Pages, 55. Lines, 6, 7 & 8 on a page. Character, Telugu. Condition, injured and worm eaten. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Incomplete.

Same work as that described under No. 1852 ante. Date of transcription, Friday the 8th day in the second half of the Lunar month Phālguna in the year Bahudhānya.

Name of the scribe—Mendu Tatayya.

(వి-వి.)

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె 1852.

గ్రంథాంతమం దీ వ్రాఁతగలదు :—

"బహుధాన్య నామ సంవత్సర ఫాల్గుణ బ 8 శు॥ వరకు ప్రతినున్న క్రమానను మెండు తాతయ్య వ్రాసెను. ఎరుకల కురవంజి వ్రాసెను. పూజారి జగ్గయ్యగారు చెప్పిన జ్ఞానయెరుకల కురవంజి సంపూర్ణము."

No. 1886. త్రిపురసంహారము.

TRIPURASAMHĀRAMU.

Substance, palm-leaf. Size, 14 × 1¼ inches. Pages, 3. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing fair and fairly free from mistakes.

Begins on fol. 71*a*. The other work herein is Pāṭalu (songs), etc., 1*a*.

Incomplete.

The story of the destruction of the three cities by God Siva is described herein. The name of the author is not known.

Beginning:

శ్రీశైలలింగ మీచరితా కథామృతము జీవనము బహు జన్మపావనంబు
సంగీత సాహిత్య సకల విద్యలగురువు గణనాయకుని మదిఁగనిభజింతు
కావ్య చందంబులు గణపద్ధతులు దెలియ వ్యాసాదిమునులకెల్లాను
మ్రొక్కేను కాళిదాసాది కవుల కెల్లాను
త్రిపుర సంహారంబు తెనుఁగునరచియింతు వినయముగ జనులకు విన్నవింతు.

End :

పురహరుండేఁడని పురుషోత్తముఁడు పిల్చి జయభేరి వేయించె జగతి మెఱయ
తలఁచిన కార్యంబు తత్క్షణములోనాయె తేరు మరలింపుమని తెలియఁబలికె
కైలాసగిరి త్రోవకై చనిరి సురలెల్ల గూలాలాలూ పాడూచూ నడచిరీ
రాతిరి శివుని జోలాలూ పాడూదాముసిరీ !

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

శివుని త్రిపుర సంహార కథ యిందు వర్ణితము. కర్త పేరెఱుఁగరాదు.

1 (a) పాటలు వగైరాలు.

———

No. **1886.** దాదినీవేష కథ.

DĀDINĪVĒṢA KATHA.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 8\frac{1}{4}$ inches. Pages, 5. Lines, 25 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good, but too full of mistakes.

Begins on fol. 270 (b) of the MS. described under No. 1847 ante.

Complete.

The story in this runs as follows,—At the instigation of the King of Magadha, a thief known as 'Pagalucukka' kidnaps the daughter of King Bhoja of Ujini (Ugjain). On the way the King of Māḷva, who had been out for a hunting happens to see this, rescues and restores her to her father, Bhoja. Thereupon King Bhoja who was very much pleased, gives his daugther to the King of Māḷava in marriage.

It is not clean how this work came to be known as దాదినీ వేషకథ.

Beginning:

క. శ్రీ వారణ వక్త్రు పద శ్రీ వర్ణుపదలమ్ము లాత్మ సేవించెద కా
శ్రీ వర్ణ గాత్రుడనుదగు శ్రీ వర్ణుఁదలంత భీష్టసిద్ధి యొసంగన్.

వ. అని నుతియించి రాజకంఠీరవుండనందగు నాంభోజ రాజ కుమారియగు నీలావతి విజయంబను నాటకంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన—

ద్వి. శ్రీకర మగధ దేశేశ్వరుడైన యా కీర్తితుని చెంతకట రొక్కనాఁడు
పౌరోహితుండొచ్చి ప్రకటించిపలికి ఓ రాజచంద్ర నీ కుర్వీలోపలను
సకల రాజ్యంబులు జంభారివిభవ మకలంకముగ గలదైనను వినుము
ఇట్టి నీ సంపదకైనదైన లేమ పుట్టియున్నది విన్కు భోజరాజునకు
ఆలేమనీ యింతియై యుండెనేని చాలభాసిల్లు నీ సంపద లెల్ల
అని తెల్పిచనినయ్య వనీశ్వరుండు మనమున హర్షించి మమతరెట్టించి
పిన్న పెద్దలనంపి ప్రియమొప్ప వెళ్ల నన్నరనాయకుండటుగూడదనిన

*   *   *   *

దర్వు. ఆట తాళం.

దర్వు. బాలనమ్మా, నె బాలనమ్మా బాలనపకీర్తి పాలైతినమ్మా
దొడ్డరాజు బిడ్డానైతీ చెడ్డదొంగాచై చిక్కితీ
మానధనమూ గలిగీనపుడే, మానవతికి బట్టినట్టి
పీడు దెచ్చుటెరుగాలేక, ఆడుకుందూరెల్లా వారూ
హీనుచేత జిక్కినపుడే యెక్కువాలు చెప్పనేమీ
బంతికాడై కర్ణాకరుడూ ప్రాప్తమయ్యే దేమిసేతు
రాజరాజైనా భోజారాజునకు తలవంపులాయే
పరమూపావనుడై అల్లంపాటి మదన యాజూనే బాలనమ్మా !

End:

దండును మరలించి తోడ్కొని వుజిని, మాంకాళి పట్టణమందలి జార
శంకలు మాని యజ్ఞ న నాయకుండు, మాళవపతిని సన్మానించినాఁడు
జాలి మాన్పితివయ్య సద్బాంధవుడవు కనుక నా పుత్రిక గైకొమ్ము ఇత్తు
ననుచాద మొప్ప వివాహంబుచేసె సురలు కిన్నరులు భూసురులు గీర్తింప
పరమాత్మఁ డర్లమపాటీశు కరుణ వెలయుదు రీకథవిన్నఁజదివిన
కలిమియు బలిమియొక్కటి . . . తలఁపగా నాచంద్ర తారార్కముగను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పుల కుప్ప. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఉజినీ (ఉజ్జయినీ) మహాకాళ పట్టణమేలెడు భోజరాజు కూతును, పగలుచుక్క యను దొంగ మగధ రాజు ప్రేరణమున దొంగతనముగా ఎత్తుకొని వచ్చుచుండగా త్రోవ

లో వేఁట వెడలిన మాళవ రాజు చూచి దొంగను తొలగించి యామెను ఉజ్జయినీ మహాకాళీ పట్టణమునకుఁ జేర్చుటయు తన్నగరాధీశ్వరుఁడగు భోజరాజు ముదితుఁడై తనకూతు నా మాళవ రాజున కిచ్చి పెండ్లి చేయుటయు నిందలి కథ. దీనికి చాదినీవేష కథయని పేరేల వచ్చెనో తెలియదు. పగటి భాగవతాలాడువారీ వేషము వేయుదురు. అర్లమపాటీశ్వరుని కంకితముగా నిందలి దర్వులు ద్విపదలు గలవు.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1847 రు చూచునది.

No. 1887. దారుకావన క్రీడ.

DĀRUKĀVANAKRĪDA.

Substance, palm-leaf. Size, 8½ × 1 inches. Pages, 50. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Complete.

The amorous sports of God Śiva in the forest Dāru are described in this. The author is Pālanki Pinakabōdi. For details regarding the author see extracts below.

Beginning:

శ్రీసుధాంశుధారు సుప్రకాశు రొంపిచెర్ల శంక
రేశు దురితనాశు గగనకేశుఁ గొలిచెదా !
కొండయందుఁబుట్టి పైఁడి కొండవిల్తుఁ జెట్టవట్టి
కొండఁగాపురంబునున్న కొమ్మఁగొల్చెదా ?
విద్దెలెల్ల నేర్చి చాల బుద్ధిమంతుఁడైన శివుని
పెద్ద కొడుకు నేకదంతుఁ బ్రేమఁబొగడెదా !
దక్షసంహారకారు దైవతాధ్యక్షుసుజన
రక్షురాచవీటి వీరభద్రు నెన్నెదా !
సుకవివరుల వినుతి చేసి కువిజనుల గేలిచేసి
యొక్కనువల నేరచింప నూహసేయుచు
నుత్కళంబు నేర్పరింతు మహిని గులజులయినవారు
సత్కులంబు శైవమనుచు సన్నుతింపఁగా !
శైవకులపయోధి పూర్ణచంద్రుఁడనఁగ వెలసి హీ
లా విలాసమందు బాలంకయనఁగనూ
అతని కులవధూటి పర్వతమ్మ గర్భమునను వెలయ
సుతులు ఆఱుగురు విఖ్యాసుర యశోనిధుల్

వారిలోన నతుల ధర్మవర్తనుండు మానఘనుఁడు
చారుకీర్తి యన్న దానచక్రవర్తనక్
రాజసమున వెలసె నీధరాజనంబు లెల్లఁ బొగడ
రాజధరుని కృపను గుజ్జము గణేశుఁడూ
అతనిభార్య సోమమాంబ అన్నపూర్ణ యనగమించి
సుతులమమ్ముఁగనెనువి బుధనుతుల ముప్వురిక్
అన్నమాంబ కీర్తి సంపన్నుడైన పెదకపోది
యన్ననైతి నేను రాచన్న గారికిక్
పేరు పినకపోదియంద్రు పెద్దలెల్ల నన్నుఁజూచి
పేరుకలావిద్యలందుఁ బెద్దయందురూ
శంకరేశ్వరుని వరప్రసాదమునఁగవిత్వమేను
శంకలేక పూనినాఁడ సరసు లౌననక్
మారసంహరుండు తొల్లి దారు వనములోన మునుల
చారుముఖులతో రమించు జార విద్యలక్
తేటగనేనే సువాలపాటగా రచించువాడ
పాటలాగంధు లెల్లఁ బ్రౌఢిఁ బాడఁగా
హరుఁడు వాక్కునాఁడు తారకా చలంబునందు తనకు
నర్హమైన రత్న సింహాసనంబునా

End:

ఈ సువాల నిత్యమును జఠించువారికెల్లఁ గృత్తి
వానుఁ డిచ్చు నడిగినట్టి కాంథితార్థముల్
దారువనము క్రీడలనఁ గ దనరనుండు నీసువాల
పూరితముగ నా చంద్ర తారకమ్ముగా
జయతుజయతు పార్వతీశ జయతుజయతు సుప్రకాశ
జయతుజయతు రొంపిచెర్ల శంకరేశ్వరా !
జయతు జయతు సద్విచార జయతుజయతు దురితమార
జయతుజయతు రొంపిచెర్ల శంకరేశ్వరా !
జయతు గానలోల జయతు జయతు సుప్రతాప జయతు
జయతుజయతు రొంపిచెర్ల శంకరేశ్వరా !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతము లేవు.

శివుఁడు దారువనమున జరపిన శృంగార విహారము లిందు వర్ణింపఁబడినది. పాలంకి పినకలోదియను కవి దీని రచించెను. ఆతని వంశవృత్తాంత ముదాహృత గ్రంథభాగమునఁ జూడనగును. కవి యీ రచనమును 'సుఖలి' యని పేర్కొనెను. ఇది గేయ రచనమగుటచే యక్షగానములఁ జేర్పఁబడినది.

No. 1888. నంజరాజయశోభూషణము.

NANJARĀJAYAŚŌBHŪṢAṆAMU.

Substance, palm-leaf. Size, 17¼ × 1½ inches. Pages, 53. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good, but not free from mistakes.

Complete.

This is a Telugu rendering of the model drama contained in the Sanskrit work called Nañjarāja Yaśōbhuṣana, on poetics, written by Narasimhaśāstri (who had the title of Ahinava Kālidāsa) in honour of Nanjarāja, King of Mysore. The name of the author is not known.

Beginning :

శ్రీరంగపట్నం ప్రభుత్వంచేసిన నంజరాజు చరిత్ర, శ్రీరంగపట్నం అని ఒకపట్నం. అనాదియమై కావేరీతీరమందు ఉండెను. ఆ పట్నమందు అనేక దినములనుంచి బహు భాగ్యవంతుడున్ను భగవద . . . డున్ను అయిన నంజరాజు అనేరాజు ప్రభుత్వం చేస్తూ ఉండెను. ఆ పట్నమందు ఆదిరంగస్వామి అనే శ్రీరంగనాథస్వామి స్వయం వ్యక్తమై ఉండును. ఆ స్వామియందు నిండా భక్తికలిగి సకల ఉత్సవాలు . . . . . . ఆ విద్వాంసులలో సకల శాస్త్రాలు చదువుకున్న బ్రాహ్మణుడు శివరామ శాస్త్రులు అని పేరు గలిగి ఉండును. ఆయన కుమారుడు నవీన కాళిదాసు అని పేరుగల్గిన నరసింహ శాస్త్రులు. నేను మీ విషయంగా ప్రబంధ నిర్మాణం చేస్తానని ప్రభువుతో మందలించినాఁడు. ఆ తర్వాత ఆ ప్రభువు బహుసంతోషపడి సకల బహుమానం చేసి తాంబూలం చేతికి ఇచ్చి ప్రబంధ నిర్మాణం చెయ్యుమన్నాఁడు. ఆ శాస్త్రుల్లు ప్రబంధంచేసి ఆ ప్రబంధాన్కు నంజరాజ యశోభూషణం అని నామంచేసెను.

End :

నీకు ఇంకా యేమి ప్రియంచేతును అని చెప్పినాఁడు. రాజున్ను జ్యోతిర్మయేశ్వరుడియొక్క అనుగ్రహంచేత మూడు లోకాలయందున్ను పూజ్యురాలు అయిన యీ స్త్రీ నాచేత పొందఁబడెను. దీనికంటె నాకు ఏమి యిష్టార్థము ఉన్నది అని చెప్పినాడు. ఈ కథాంతమందు సకల బ్రాహ్మలు ఆశీర్వాదంచేసి బహుమతిపొంది తమతమ దేశాలకు పోయినారు. రాజున్ను అనేక బ్రాహ్మణాశీర్వాదంవల్ల సుఖంగా ప్రభుత్వం చేస్తూ అనేక దినములు మైసూరు అనే పట్నంలో ఉన్నాడు. సకల దేశాలయం

దున్న ధర్మాలుచేస్తూ ఉన్ననాడు అయెను. ఈ రాజు ప్రభుత్వం చేస్తూ ఉండే టప్పుడు నిత్యా ఒక గజదానమున్ను పది గోదానములున్ను విద్వాంసులకు ఇస్తూ వచ్చినవాఁడాయెను. గజదానానికి వేయి వరహాలు దక్షిణ, ఒక గోదానానికి నూట పదహారు వరహాలు దక్షిణ, ఈ ప్రకారంబు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

మైసూరి ప్రభువగు నంజరాజు పేర, అభినవ కాళిదాస బిరుదాంకితుఁడగు నరసింహ శాస్త్రి రచియించిన నంజరాజ యశోభూషణమను సంస్కృతాలంకార శాస్త్రి గ్రంథమందలి నాటకోదాహరణమున కిది యాంధ్రవచనానువాదము. కర్త పేరెఱుఁగరాదు. వ్యవహార భాషలో నీరచనము గలదు.

No. 1889. నల చరిత్రము.

NALACARITRAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 176. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, not old. Mode of writing, good, but full of mistakes.

Complete.

The story of King Nala is described in this, beginning from his marriage with Damayanti, the loss of his kingdom in a game of dice with his cousin Puṣkara to his getting back the kingdom after undergoing many troubles. The name of the author is not known.

Beginning :

క. శ్రీమించు బిల్వపురమునఁ - బ్రేమతో భక్తులను నేలి ప్రియమలరంగా
నేమఱక వరములొసఁగెడు - కామేశుని దలఁచి నేను కథ రచియింతున్.

క. గజవదను నేకదంతునిఁ - ద్రిజగన్నుతుఁ బరమపురుషుఁ ద్రిపురారిసుతున్
భుజగేంద్రహారు గణపతి - విజితేంద్రియుఁగొలుతు సకల విద్యలకెల్లన్.

* * * *

చ. కలకల నవ్వుమోము తెలిగన్నులు కన్నులఁజూచినంతనే
తొలఁగును పాపపుంజములు తోడనె కల్గు సమస్త సంపదల్
ఇలనినునంటి దైవమిఁక నెన్నఁగలేదు రమామనోహరా
విలసిత భావ వయ్యపురి వేంకటనాయక శైలనాయకా !

ద్వి. శ్రీకరంబుగ సదాశివునిఁ బూజించి
కోకిలాంబను మదిఁగోరి నుతించి
హేరంబదేవు మహేశు వీరేశు
తోరంబు షణ్ముఖు స్తోత్రంబుచేసి
సాకల్యగుణయగు శారదఁగొలిచి

* * * *

వ. అని యీ విధంబున నుతియించి నేనేర్చు తెలుంగునఁ గావించు నీ నల నాటకంబునకుఁ గథాక్రమం బెటువలెను.

ద్వి. శ్రీసుధాకరకుల శీలధర్మజుఁడు
అనుయోధనునిచే నవని తానోడి
లలనతోఁ బర్ణశాలను నేవురుండ

End :

దరువు.

వచ్చేవిభవము చూడరే, రాజేంద్రుడంత
వచ్చే విభవముచూడరే
వచ్చేవిభవముచూడు, వరుసతోడుత నేడు
మచ్చికతోనుకడు, ముచ్చటగాను జూడు ॥ వచ్చే ॥
పన్నగపుష్కరునిగూడి పగడసాలలాడివేగ
నెన్నగతన రాజ్యమును దా నేలుకొంటకువేడ్క॥
సురల దీవనలువడసి సుందరముగఁజూడ
అరుదుగ రాజేంద్రుడట్టి పూర్ణచంద్రునివలెను. వచ్చే.

ద్వి. అంతఁ బుష్కరుఁడు తానంతయుఁదెలిసి
చింతచే మదిలోన శీఘ్రంబుగాను
నలరాజు ముందుగా నరుదెంచివేగ
కళవళముునుబొంది కడుభీతినొంది
కావవే నను రాజ కంఠీరవేంద్ర
నీవె గతియనుచును, నిదెవచ్చెనాను
నావల్ల వచ్చినట? నరనాథకాదు
భూవల్లభామీకు బొందెని తెల్పు
శరణసొచ్చితి దేవశీఘ్రంబుగాను
కరుణతో ననుఁబ్రోవు కారుణ్యమూర్తి.

వ. శరణుశరణయ్యా రాజా నేనుచేసిన తప్పులెల్లా వొప్పుగాగైకొని నన్ను రక్షించి మీ రాజ్యం మీరే యేలుకోరయ్యా మహారాజా.

హాహా కోరి రారా కేతినాయడా యీ పుష్కర రాజుకు సకలబౌమతులూ చేసి అంపి-రారాకోరి అసమయంబున,

ద్వి. అప్పుడు రాజేంద్రుఁ డానందమంది
ఒప్పుతో దమయంతి యువిదనుగూడి
సురలెల్లఁ బొగడగా సుస్థిరంబుగను
అరయగా నపు డెంతొ ఆనందమంద
చట్టుముమీరగా సంతోషముగను
పట్టముగట్టుక పరగంగ వేడ్క
దానంబులును చాలఁ దనరఁగా వేడ్క
మనమున పుప్పొంగి మతివొప్పుచుండె.

వ. ఆడదనంబున రాజుకుపురజనులు శోభనం బాడిరట యెటువలెను.

శోభనమే నరసునకు సురుచిరాకారునకు
శోభనమే దమయంతీ - సుందరీ రమణునకు
సుందరాకారునకు కందర్పతేజునకు
కరుణావిధేయునకు శోభనమే !
మంగళమే జయామంగళమే.

*　　*　　*　　*

మంగళమే జయమంగళం నిత్య
మంగళమే శుభమంగళం.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులమయము. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

నలమహారాజు కథయిందు వర్ణింపఁబడినది. నలదమయంతీ వివాహాదిగా నలుఁడు పుష్కరునికి రాజ్యమోడిపోయి యడవులపాలై యిడుమలఁబడి తుదకు మరల రాజ్యమును దమయంతిని బడయుటదాఁక నీకథ కలదు. దీని రచనము మిక్కిలి నీరసమును తప్పులమయమునుగానున్నది. కర్త పేరు లేదు. బిల్వపురమున వెలసిన కోకిలాంబా కామేశ్వర దేవులిందు స్తుతింపఁబడిరి.

No. 1890. నల నాటకము.

NALANĀTAKAMU.

Substance, paper. Size, 11¾ × 8¼ inches. Pages, 100. Lines, 26 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of **writing, good but** not free from **mistakes.**

Begins on fol. 136*a* of the MS. described under No. 1847 ante.

Complete.

Describes the story of King Nala beginning from the loss of his kingdom in a game of dice with his cousin Puṣkara, to the end, i.e., his regaining the kingdom after many troubles. The name of the auhtor is not known.

క. శ్రీమించు బిల్వపురమున - ప్రేమతో భక్తులను నేలి ప్రియమలరంగా
నేమరకవరము లొసఁగెడి - కామేశునిఁదలఁచి నేను కథ రచియింతున్.

* * * *

చ. కలకల నవ్వుమోము తెలిగన్నులుకన్నులఁ జూచినంతనే
తొలఁగును బాపపుంజములు తోడనెకల్గు సమస్త సంపదల్
ఇల నినువంటిదైవమిఁక నెన్నఁగలేదు రమామనోహరా
విలసితభావ ! వయ్యపురి వెంకటనాయకశైలనాయకా !

* * * *

కురుచ జంపె - నాట రాగము.

జయపార్వతి తనూజ, జయభక్తకృతపూజ
జయసుధాకరతేజ జయవిఘ్నరాజా ! జయజయా,
జయసదాజితకామ, జయదేవతాస్తోమ
జయవినాయకనామ జయగుణోద్ధామ !
జయశైల జారమణ, జయమునిస్తుతచరణ,
జయబిల్వపురిధురీణ జయభుజగభరణా
జయమదనమదభంగ జయతువృషభతురంగ
జయగౌరి హృద్భృంగ జయకోమలాంగా
శ్రీ వెలయ మిము భజనసేయు జనులకునెల్ల
నీవు దిక్కుగదమ్మ నిఖిలజగదంబా !
భూవలయమున నిన్నుఁ బొగడనేరనినన్ను
ప్రోవుదయ శ్రీబిల్వపురికోకిలాంబా ! జయజయా !

వ. అని యీ విధంబు నసుతియించి నానేర్చు తెలుంగున నేఁ గావించు నళ నాటకంబునకుఁగథా క్రమంబెటువలెను ;

* * * *

వ. హో వినరయ్య సభాస్థాన సంపన్నులయినటువంటి విద్వాంసులు భట్లు గాయకులు పఠియాచకులు ఇతిహాసులు పురాణీకులు కలిగినటువంటి మహానుభావు లెల్లావిశే

టట్టుగా ఈ నళచరిత్రంబు నాటకంబుగా నా నేర్చుపాటి వినిపిస్తున్నాను. తప్పులెల్లా ఒప్పుగా గైకొని చూడ నవధరించరయ్యా సభా—ఆసమయంబున నళమహారాజు నా స్థానంబునకు పిన్న పెద్దయయిన కేతినాయండు వచ్చేమార్గం బేటువలెను.

End:

ద్విపద. అప్పుడు రాజేంద్రుడానందమంది ఒప్పుతోదమయంతి యువిదనుగూడి
సురవెల్లఁబొగడగా సుస్థిరంబుగను అరయఁగానప్పుడెంతో యానందమొంద
చట్టముమారఁగా సంతోషముగను పట్టముగట్టుక పరగంగవేడ్క
దానంబులను జేయఁదనరఁగావేడ్క మనసునసుప్పొంగిమతియొప్పుచుండె

వ. అతదనంతరంబున పురజనులు రాజుకు శోభనంబాడిరటు రూటువలెను.

శోభనమెసరసునకు సురచిరాకారునకు
శోభనమెదమయంతీ సుందరీరమణునకు
సుందరాకారునకు కందర్పతేజునకు
కరుణావిధేయునకు శోభనమే.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథ పాతము లేవు.

నల మహారాజు కలిప్రేరణచే పుష్కరునితో జూదమాడి సర్వస్వమును గోల్పోయి దమయంతితో నరణ్యమున కరుగుట మొదలుగా నల మహారాజు మరల దమయంతీ సహితుఁడై రాజ్యమును బడయుట దాఁకఁగల కథయిందు వర్ణితమయినది. గ్రంథ కర్త పేరిందు గానరాదు. బిల్వపురిని వెలసిన కోకిలాంబయందు స్తుతింపబడినది.

ఇందలి గ్రంథాంతరములకు నె 1847 రు చూచునది.

No. 1891. నిజలింగ చిక్కయ్య కథ.

NIJALINGA CIKKAVYA KATHA.

Substance, palm-leaf. Size, $9\frac{5}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 102. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, not old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as that described under R. No. 279.

Date of transcription.—Monday the Second day in the first half of the lunar month Māgha in the year Vijaya.

Name of the Scribe,—Parangi Bāpayya.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 279 రున వర్ణితము.

గ్రంథాంతమున నిట్లు వ్రాయఁబడినది.

"శ్రీ విజయనామ సం॥ మాఘ శు 2 విదియా సోమవారం రోజుకు శ్రీ భద్రకాళీ సమేతం ఉపాంగల రామలింగార్పణంగా కురంగి బాపయ్య నిజలింగ చిక్కయ్య కథ యక్షగానం సంపూర్ణంగా వ్రాశి సమర్పించెను."

No. 1892. నిజలింగ చిక్కయ్య కథ.

NIJALINGA CIKKAYYA KATHA.

Substance, palm-leaf. Size, 14¼ × 1¼ inches. Pages, 101. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

Date of transcription—Thursday the Seventh day of the second half of the lunar month Magha in the year Frājotpatti.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము కొంతగలదు. గ్రంథపాతములును గలవు.

పూర్వము లేదు.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు.

"ప్రజోత్పత్తి నామ సంవత్సర మాఘ బ 7 గు॥ చదువుల లింగయ్య ప్రతిక్రమాన నిజలింగ కథ సంపూర్ణంగా వ్రాసినాను."

No. 1893. నిజలింగ చిక్కయ్య కథ.

NIJALIṆGA CIKKAYYA KATHA.

Substance, palm-leaf. Size, 16⅜ × 1⅝ inches, Pages, 26. Lines, 9 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత బాగుగానున్నది. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమందిట్లు గలదు.

" నందన సం॥ ఆని నెల 11 తేది శుక్రవారం వరకు ఈలించేటి రాచ వేటయ్య వ్రాసిన నిజలింగ చిక్కయ్య చరిత్ర."

No. 1894. నిజలింగ చిక్కయ్య కథ.

NIJALINGA CIKKAYYA KATHA.

Substance paper. Size, 12⅝ × 7⅞ inches. Pages, 43. Lines, 18 on a page. Character, Telugu. Condition, most injured. Appearance, new. Mode of writing, good.

Begins on fol. 157 (*a*). The other works herein are.—Hariścandropākhyānamu 1*a*. Padminipariṇayamu 133 *a*. Uttararāmāyanamu 181 *a*.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. పాఠభేదములు బంతుల నడుమ నిలికింపఁబడినవి. గ్రంథ పాతములు లేవు. శైథిల్యము లేదు. ఈ ప్రతి 1841 సం॥ మూఁడు ప్రతుల పాఠ భేదములతో వ్రాయింపఁబడినదట. గ్రంథారంభమున రెండు పత్రములందు బ్రవున్ దొరగారింగ్లీషున కథా సంగ్రహము వ్రాసిరి.

పూర్వము వోలె.

ఇందలి గ్రంథాంతరము లివి.

1 a-హరిశ్చంద్రోపాఖ్యానము, 133-a పద్మినీపరిణయము, 181-a ఉత్తర రామాయణము.

No. 1895. నిజలింగ చిక్కయ్య కథ.

NIJALINGA CIKKAYYA KATHA.

Substance, palm-leaf. Size, 15⅜ × 1½ inches. Pages, 31. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing bad and full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. పూర్ణము కాలె.

గ్రంథాంతమందీ వ్రాంత కలదు :—

“చిత్రభానునామ సంవత్సర ఆషాఢ శు 5 అ॥ బడ్ల సూకనగారి ప్రతిని వ్రాసిన చిక్కయ్య కథా. మాదేటి రాముడు వ్రాసిన పొస్తకం.”

తుదను రెండు పుటలలో చాటు శ్లోకములు గొన్నియును, 6 పుటలలో భవాని శంకర వచనములు కొన్నియును గలవు.

No. 1896. నౌకా చరిత్రము.

NAUKĀ CARITRAM.

Substance, paper. Size, 8⅜ × 6¼ inches. Pages, 48. Lines, 13 on a page. Character, Telugu. Condition, most injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 185 of the Ms. described under No. 1520 ante.

Complete.

The story described in this runs as follows:—

Once Sri Kṛṣṇa along with Gopis was floating in a pleasure boat in the waters of the River Yamuna, and while Sri Krisṇa was playing on his flute, the Gopis were listening at the divine music completely for getting there own selves. At that time the water began to enter into the boat through a hole at the bottom. Then the Gopis stopped the water, by removing all their garments and putting them in to the whole and made a complete surrender of themselves to Sri Kṛṣṇa. Pleased at the devotion of the Gopis, Sri Kṛṣṇa warded off the danger.

The famous Tyagaraju of Kakarla is the author.

Beginning:

నాట రాగము.

క. శ్రీగణనాథ పరాత్పర. వాగీశ సురేశవంద్య వరగుణసాంద్రా
వేగమె నినుఁగొల్చెదనను బాగుగఁ బాలింపవయ్య పార్వతి తనయా!

* * * *

క. మ్రొక్కెద దేశికవరునకు మ్రొక్కెద ధర్మార్థకామమోక్షప్రదకున్
మ్రొక్కెదఁ బదముల కనిశము మ్రొక్కెద శ్రీరామకృష్ణమోదాఖ్యునికిన్.

క. ఇలసత్కవులకు మ్రొక్కఁదఁ దెలియక పద్యములు కృష్ణదేవునిపై నే
లలితముగా రచియించిన పలుకులఁదప్పొప్పులున్నఁ బాటింపరయా !

క. కాకర్లాంబుధిచంద్రుఁడు శ్రీకరుఁడగు త్యాగరాజ చిత్తనివేశా !
నాకాచరిత మునర్చిత శ్రీకాంతా చిత్తగింపు శ్రీరఘురామా !

క. ధరలో హరికృతి నాకా చరితంబును విన్నవారు సన్మార్గముచేఁ
జిరజీవులై చెలంగుచు వరనుత ధనములను బడసివర్ధిల్లుదురా !

ఎరుకల కాంబోది రాగము.

శా. లోకానుగ్రహకారియై మునురమాలోలుండు నందాత్మజుం
డాకాంతామణులన్ రమింపమదిలో నాహ్లాద సంయుక్తుఁడై
పాకారిప్రముఖుల్ మునీంద్రగణముల్ బ్రహ్మేశ్వరుల్ మెచ్చఁగా
నాకాక్రీడనసల్పె గోపికలతో నారాయణుండత్తఱిన్.

శా. చిత్రంబేమని విన్నవింతు వినరే చిన్మాత్రుఁడా కృష్ణుచా
రిత్రం బెల్లవినంగ నిందు సుఖముల్ రేపల్లెలోఁ దోఁచఁగాఁ
బత్రాహారముచేత నిర్మమతులై బ్రహ్మజ్ఞు లీ రీతిగా
బుత్రాగారధనంబులన్ మఱచిరే పుణ్యాత్మకా గోపికల్.

పంతువరాళి రాగము.

వ. ఆ సమయంబునఁ బరమాత్ముఁడైన కృష్ణదేవుండు గోపికలయందుఁ బ్రేమగల వాఁడై వేణుగానంబు సేయుచున్నాఁడు.

* * * *

వ. అంతట గోపికామణులు శ్రీకృష్ణదేవునిఁదోడ్కొని ఆటుపాటలతో వేంచేసే మార్గంబెటువలెను.

దరువు; సురటి, ఆది.

శృంగారించుకొని వెడలిరి, శ్రీకృష్ణునితోనూ
అంగరంగ వైభోగముతో గో
పాంగనామణులు ఎంతో సొగసుగ. శృంగారిం॥
నవ్వుచు కులుకుచు నొకతా, కొప్పున
పువ్వులు ముడుచుచు నొకతా
దువ్వుచు కురులను నొకతా, కృష్ణుని
రవ్వసేయుచు నొకతా, వేడ్కగ. శృంగారించుకొ॥

దర్బ్వా-పున్నాగ, ఆది.

గంధము పుయ్యరుగా, పన్నీరు, గంధము పుయ్యరుగా,

అందమైన యదునంద నుతునిపై, కుందర దన లిరవందగ పరిమళ గంధముపు యృరుగా॥

తిలకము దిద్దరుగా, కస్తురి, తిలకము దిద్దరుగా,

కలకలమను ముఖ కళగని సొక్కుచు, పలుకులనమృతము లొలికేస్వామికి, తిలకము॥

చేలము గట్టరుగా, బంగరు, చేలము గట్టరుగా,

మాలిమితో గోపాల బాలురతో, ఆలమేపిన విశాలనయనునికి, చేలము॥

హారతు లెత్తరుగా, ముత్యాల హారతు లెత్తరుగా,

నారీమణులకు లారము యావన (?) వారక మొసగేవారి జాతునికి, హారతు॥

పూజలు సేయరుగా, మనసార, పూజలు,

జాజులు మరి విర జాజులు డవనము, రాజితముగ త్యాగరాజ నుతునిపై, పూజలు సేయరుగా॥

End:

వ. అంతట గోపికామణులు అత్యంత కుతూహలముచే శ్రీకృష్ణదేవునిం దోడ్కొని విడిదిలోనుంచి మంగళం పాడేదెటుకలెను.

సురటి-రాగం.

మాకులముల కీకవరములిచ్చిన నీకు మంగళం జయమంగళం,

మాకులంబ్రోచిన మదనజనక నీకు మంగళం జయ॥

మదగజ గమనమానిత సద్గుణా, నీకు మంగళం,

మదన మోహన రహిత మంజుళరూప మణి నీకు మంగళం,

మనసిజ వైరి మానస సదనా నీకు మంగళం,

మనవిని విని మమ్మేలుకొన్న నీకు మంగళం.

మా మనసుల నెలకొన్న కృష్ణా నీకు మంగళం,

మా మనోహరపాలిత త్యాగరాజా మంగళం జయమంగళం.

త్యాగరాజ కృతాంపుణ్యాం కథాం సాధు మనోహరామ్,

యేశృణ్వన్తి నరాలోకే తేషాం కృష్ణః ప్రసీదతు.

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులుగలవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

నౌకా చరిత్రమనిపేరుగ యీ మనోహర యక్షగానమునందలి కథా సారమిది ! గోపికలు శ్రీకృష్ణునితో యమునానదిపై నౌకా విహారము సల్పుట, శ్రీకృష్ణుని మురళీ గానమున గోపికలానంద పరవశలగుట, ఓడలో రంధ్రమేర్పడి లోనికి నీరువచ్చుట, కృష్ణోద్బోధమున గోపికలు తమ రవికలను చీరలను, ఆ రంధ్రమునం జొప్పించి నీరు నిలు

ఘుటు, శ్రీ కృష్ణునికి గోపికలాత్మార్పణము చేసికొనుట, ఆపదఁబాయుట, శ్రీ కృష్ణుని మం గళముపాడుట, ఏ తద్గ్రంథకర్త సుప్రఖ్యాతుడగు కాకర్ల త్యాగరాజు.

ఇందలి గ్రంథాంతరములకు, నెం 1520 రు చూచునది.

No. 1897. పద్మినీ పరిణయము.

PADMINĪ PARIṆAYAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 7\frac{7}{8}$ inches. Pages, 48. Lines, 20 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol. 133(a) of the Ms. described under No. 1894 ante.

Complete.

The story of Sri Ranganathaswāmi marrying Padminidēvi, daughter of Rāyacauhattamallu is given in this. Vēnkaṭapaṭi Kavi is the author.

Beginning:

ఉ. శ్రీ కుచదేశ కుంకుమ విచిత్రతరోపమ చిత్రితాంబు భే
లాకలిత ప్రమోదగతిలక్షణ నీరచరాంక పత్రముల్
శ్రీకరనక్రకుండల విశేషములొందు కపోల పాలికల్
లోకము మెచ్చఁగల్గుహరి లో భజియించెద నిష్టసిద్ధికిన్.

వ. అని కృతి కర్తయగు రంగభర్త నేమని కీర్తింపుచున్నాఁడు.

అటతాళం.

రజనిచరకులయోధ తిమిరశరజనిరోధ, జయజయ,

* * * *

భయవిరాజునకు సురపద సార్వభౌమునకు
రయవదరి ధామునకు రంగధామునకు,

వ. సమర్పణంబుగా నా యొనర్పంబూనిన పద్మినీ పరిణయంబను యక్షగానంబునకు నిధాన ప్రధానంబగు కథావిధంబెట్టిదనిన.

End:

జంపె.

పసిడిచే నిర్మింపఁబడిన తండులము లి
వసుధయందున్నాటి యరువదికలశం లొసఁగెన్.
అసమాన రత్న దివ్యాంబరాభరణములు
లీసమెప్పఁ బెక్కువాహనములు నొసంగెన్.
సతతంబు నారతులు సలుప నృత్యంబాడ
వితత కూపాంగ నలి వేవేల నొసఁగెన్.

వ. మఱియుం దక్కిన యుచితంబులు సలిపి రమణీయమణిమయగోపుర ప్రాకార మంటపంబు లనేకంబుగట్టించి సకల భోగోత్సవంబు లెసంగ సమకట్టించి జగజ్జనకుండగు రంగవిభునకు లోకైక జననియగు పద్మినీ పద్మలోచనకుం దనకలుగు సంపదలుసమర్పించి రాయచౌహత్తమల్లుండనెడి రాజవల్లభుండు పరమవిజ్ఞానానంద సంపదం జెంది భక్తింపరత గాంచి తత్పాద తాత్పర్యుండై యుండెనపుడు మఱి న్నెటువలెను.

క. గురుభక్తిం బద్మినీసతి చరితము జనులెవ్వరైనఁ జదివిన వినినన్,
సరసగతి వ్రాసినను శ్రీ హరికరుణ భీష్టములు మహత్త్వము గాదున్.

ద్విపద. అని భక్తజన రక్షణాధారు పేర ననుపమ ధర్మ దయాధారు పేర
నతుల కౌస్తుభ రత్న హారుని పేర నతిలోక కీర్తి విహారుని పేర
నందనీ కృతవచో నాథుని పేర నందక చక్రసనాథుని పేర
నీరజ మిత్రాబ్జ నేత్రుని పేర నీరంధ్ర సౌవర్ణ నేత్రుని పేర

* * * *

దారిద్ర్యహర రంగధాముని పేర
నంకితంబుగ సమస్తార్య కైంకర్య సంకలితాది కేశవనాథపాద
పంకేజపూజనా భవ్యమానసుండు పంకదూరస్థైర్య భట్టరాచార్య
మానితాలంబి రామాయణనంబి సూను వెంకటనంబి సుకృతి నందనుండు
పరమవైష్ణవ పాదపద్మ సేవకుండు సరస వెంకటపతి సత్కవీశ్వరుండు
ప్రచురోక్తిం జెప్పిన పద్మినీ పరిణయ చరిత్రమనియెడి యక్షగానంబు
చారుసుధారసా సారంబురీతి నారవితారాబ్దమై యొప్పుఁ గాత!

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులుగలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

రాయచౌహత్తమల్లుండను రాజుకుమార్తను పద్మినీదేవిని శ్రీ రంగనాథస్వామి కళ్యాణమాడుట యిందలి కథ ఏ తద్గ్రంథకర్త వేంకటపతి కవి. విశేషములకు దాహృత గ్రంథభాగములం జూచునది.

ఇందలి గ్రంథాంతరములకు నెం. 1894 రు చూచునది.

No. 1898. పవళింపు సేవ.

PAVALIMPUSĒVA.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{2}$ inches. Pages, 9. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Begins on fol. 14 (*a*) of the Ms. described under No. 1877 ante.

Complete.

The last item of worship is to make the God and his wife to go to bed. The work under notice contains songs sung on such occasions. The songs are meant for the worship of Venugopālaswāmi at Cocanada. The name of the author is not known.

Beginning:

గుమ్మ కాంభోది రాగము—అటతాళము.

సుందరాంగి నీ కెవ్వాని, విందుచేసి చనుబంతు
అందనియ్యావే యీ వేళనూ, ఓ మోహనాంగి !
కుందనంపుగోలుసు లిచ్చేనే,
మందెమేళమూ చేసేవూ, మామగారున్నారిచోట,
కందువా మాటాలాడాకురా, గోపాలదేవా,
వందనము చేసేద పోరా !

* * * *

తూరుపు దిగ్భాగాదీశ, ఐరావతారూఢ శచీ
సమేత దేవేంద్రా ఓహోహోయీ, కాకినాడ
పట్టణమందు శ్రీవేణుగోపాలస్వామివారు
రుక్మిణీసమేతంగా పవ్వళించియున్నారు, నీ స్థ
లమందు జాగ్రత ! జాగ్రత ! ఓహోయీ !

End:

నందివాహనారూఢ ! పార్వతీసమేత, సాంబశివా ఓహోహోహోయీ కాకినాడ పట్టణమందు శ్రీవేణుగోపాలస్వామివారు లక్షణా సమేతంగా పవ్వళించియున్నారు. నీ స్థలమందు జాగ్రత, జాగ్రత, ఓహో హోయీ ! రుక్మిణీ జాంబవతీ సత్యభామా కాళిందీ మిత్రవిందా సుదంతా భద్రా లక్షణాసమేత శ్రీవేణుగోపాలాయనమః.

తర్వాత మూఁడు పుటలలో వేణుగోపాలస్వామివారిమీది లాలిపాటలున్నవి.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

దేవాలయములలో పవళింపుసేవ, అని రాత్రివేళ, స్వామిని అమ్మవారిని, పెజ్జపైఁ బరుండఁబెట్టి జరపు నుత్సవమునఁ బాడఁబడు పాటలు, జగ్గెరా లిందుఁగలవు. కాకినాడలో వెలసిన వేణుగోపాలస్వామివారి సేవకై యిది రచితము. కర్తపేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములకు నె 1877 రు చూడునది.

No. 1899. పారిజాత ప్రబంధము.

PĀRIJĀTA PRABANDHAMU.

Substance, paper. Size, 11⅝ × 6⅞ inches. Pages, 112. Lines, 22 on a page. Character, Telugu. Condition, injured, and worm eaten. Appearance, old. Mode of writing, good, but full of mistakes.

Complete.

Same work as that described under R. No. 550; where it is named as "Āṭabhāgavatam". This is one of the popular yakṣagānas usually staged in villages.

Beginning:

కీర్తన. అంబుజాసనురాణి హరిరాణి, కొలువగా అబావో భ్రమరాంబావో!
తుంబూరు నారదాదులు హెచ్చిపాడేరు అంబావో!

తే. సరస నరుకూరు నుత్తధీవరుని గాళ మాంబతనయుండ విశ్వకర్మాన్వయుండ
నమితయశుఁడను నారాయణాఖ్యకవిని నేరచించుకథాక్రమంబెట్టిదనిన,

వ ఇట్లు పారిజాత ప్రబంధంబను యక్షగానంబునకుఁ కథాక్రమం బెట్టిదనిన,

End:

ద్వి. అనియిట్టులీకథ నాద్యంతముగను జనమేజయునకు వైశంపాయనుండు
వినిపించెనయ్య కోవిదజనాధార ఘనవెలుగోటి బంగరుయాచనృపతి
తనయకుమారేచ ధరణీతలేంద్ర వినవయ్య యిది జగద్వినుతప్రభావ
మిదిపుణ్యచారిత్ర మిది బుధస్తోత్ర మిది జన్మసాఫల్య మెవ్వరువిన్న
జదివిన వ్రాసిన జనులకునెల్ల ముదమునాయువ భీష్టము సమకూడి
ధరణిలో నాచంద్ర తారార్కముగను పరమకళ్యాణులై ప్రబలియుండుదురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు చాలఁగలవు. శైథిల్యము మిక్కిలి హెచ్చు. అందుచే గ్రంథపాతము లేర్పడినవి. గ్రంథారంభము తొమ్మిది పుటల తర్వాత నున్నది. తొలి తొమ్మిది పుటల గ్రంథము తర్వాతఁ జేర్చవలసినది.

ఇది ఆర్ నె 560 రున వర్ణితము.—ఈ ప్రతిలోనిది 'ఆట భాగవత'మని పేర్కొనఁబడినది. ఇది గ్రామములలోఁ బ్రదర్శింపఁబడు యక్షగానములలోఁ బ్రధానమయినది.

No. 1900 పారిజాత కథ.

PĀRIJĀTA KATHA.

Substance, palm-leaf. Size, 15¾ × 1¼ inches. Pages 10. Lines, 6 on a page, Character, Telugu. Condition, much injured and worm eaten. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Similar to the work described under No. 1899.

Beginning:

ద్విపద. . . . . రము నఁ

బూని తెల్లని కాంచ పుష్పనాళంబు మసలిగాదలి రేకు మానిపైఁబెట్టి
పొసగించి నిండుపోవునఁబడకుండ బిసముతో నాడను బిగియించికట్టి
మొగలి పుష్పాడిమందు మునివ్రేళ్లఁబట్టి మొగినాళమునఁబోసి మొదలుతాటించి
కలువలీగె సలాకుగాఁ గఘటించి మలయుచు వెలిబొడ్డు మల్లెపూగుండ్లు
వేసిరంజకమతి వేగాననూటి వాసికెక్కిన మరువంపు పూనిప్పు
జేసివాదరలోనఁజెక్కితుపాకి మోసుగానెత్తి రొమ్మునతండు . .
గాలువేనుక యొక కనుమూసికరుణ మాలియు నొక కనుమాత్రంబె దెరచి
జోకఁ బాపమటంచుఁ జూడక చెలఁగి రాకేందుముఖి మిఠారంపుపాలిండ్లు
సందు కాకీయనూటి చక్కఁగాఁజూచి కందువతోరంజకము తకుక్కనఁగ
వెసడమీయన వేసినందు . . . . . .
కుసుమ కోమలికులుకు గుబ్బలనడుమఁ దాఁకినహాయని ధరణిమూర్ఛిల్లె.

End:

ద్వి. వలకొప్పఁగాను దేవతలసన్నిధికిఁ గొలఁదిమీఱంగ సద్గురులసన్నిధికి
ధరణిలోరిక్త హస్తములవచ్చుటకుఁ బరువడిశాస్త్ర సమ్మతిగాదు గనుక
గరిమతో నింద్రలోకమునకుఁబోయి సరసిజేక్షణ పారిజాత పుష్పంబు
స్థిరమొప్పఁగానుక దెచ్చితిననుచుఁ గరమొప్పనొసఁగె శ్రీకాంతుఁడంతటను
భావంబులో సత్యభామను దలఁచి యీవిరిగొనిపోయియింతికియ్య
నీయింతిచూచి సహింపదీమాట న్యాయంబటంచును
మానసమునందలంచి యొడయ రుక్మిణియింతికినియ్య
తొడమీఁదనిడుకొని సంతోషంబుమీర.

(వి-వి.)---

అసమగ్రము. 18 నుండి 20 దాక సంఖ్యలుగల యీ యాకులకు వెనుక ముందుల నుండవలసిన యాకులు పోయియుండును. వ్రాఁత చక్కనిది. తప్పులు గలవు శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది నెం 1899 రున వర్ణితమయిన గ్రంథమును బోలినదే. కాని యిది యల్ప భాగమాత్రమే. ఇందును నరుహరి మురారి ప్రస్తుతికలదు.

No. 1901. పారిజాత కథ.

PĀRIJĀTA KATHA.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 58. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode writing, fair, but full of mistakes.

Complete.

Similar to the work described above.

Nandavaramu Singana who lived at Bukkapaṭṭana, is the **author.** The work has been dedicated to God Kṛṣṇa worshipped at Kambham.

Beginning:

క. తిరుమల రంగాచార్యుల తిరువడిఘుళు దలఁచి కృష్ణదేవునికరుణన్
ధరబుక్క పట్టణంబున శృం (?) గారముగ (?) పారిజాత కథ సెంపొందన్.

గీ. చంద్రకాంత శిలామయ జగతిమీఁద వరుసతోడుత నుద్యానవనము చెంత
బలసియింతులుచుట్టును గొలువుసేయఁ గొలనఁగూర్చుండె గోపాలకృష్ణుడపుడు.

సీ. వసుదేవదేవకీ వరగర్భజలధికిఁ బున్నమ చంద్రుఁడై యున్నవాడు
లాలించి పదహారువేల గోపస్త్రీలఁ జెలఁగుచు రతికేళి సలుపువాఁడు
చాణూరమల్లుల సమయించికంసని దారుఁడైకోర్కులఁ దనరువాఁడు
సురయక్షకిన్నర వరమానిజనులు నుతించ లోకములు రక్షించువాఁడు
దేవతాసార్వభౌముఁడు దివిజనుతుఁడు సౌరిదిఁ జల్లనిచూపులఁజూచువాఁడు
భక్తజనములపాలికల్పకమితండు కృష్ణదేవుండు మమ్ము రక్షించుఁగాత !

వ. ఆ ద్వారకాపురం బెటువలెనంటేను,

* * * *

సీ. పలుమారుచెలులనేఁ బంపి వేసారితి రాకయున్నాఁడు పరాకుచేసి
కమ్మకస్తురిపువ్వు కానుకలంపినా అవియైనఁదనకేల నంట డాయె
సారెసారెకువాని దూరివేసారితిఁ జెవిఁజేర్పఁ డేమాటఁ జిత్తగించి
మక్కువవానికి మ్రొక్కి వేసారితి కొంతైనదయయుంచి కూడఁడాయె
వానికిని నేనదగులని వలచియుంటి తానునిచ్చిన బాసలు తప్పిమఱచె
నెందరెందఱు రతికేళి యిందుముఖులు రాఁడు గోపాలకృష్ణుఁడురాపుఁజేసి.

* * * *

ఘంటా రాగం—పదం జంపె.

గగనముగమునసండి దిగివచ్చెన్, వచ్చి మగువ రుక్మిణినేలమెచ్చెన్, మెచ్చి
తగుపారిజాతమేలిచ్చెన్, ఇచ్చి జగడముల తవిసి మచ్చరమేలబెంచెన్
ఇక నేటిమాటలో యమ్మా అల్లి, వగమీరు కృష్ణునిది వలపతమమ్మా.

* * * *

జంపె తాళం.

విరహవేదనచేత మరుగుసొచ్చినవారి తఱిమికొలువులఁజూడఁదగునయ్యా నీకు !
చందమామా ! ఓ చందమామా ! (సల్లవి.)
ఓ చందమామయ్య ! నీ చందములుమాని నాచెంతఁ జేర్పవలె నాప్రాణవిభుని,
చందమామ !

* * * *

End:

కీర్తింపఁగంభము కృష్ణునిపేర నంకితంబుగఁజేసె హరిపాదయుగళ
పంకజభక్తుఁ డొబళమంత్రిసుతుఁడు నందవారాఖ్యుండు నారాయణుండు
అందమౌ బుక్కపట్టణవిహారుండు అతనినందనుఁడు సింగన కవీశ్వరుడు
చతురతనాచంద్ర తారార్కముగను.

శోభనపాటలు.

అజునకువేదము లతివేడుకనిచ్చు సుజనస్తుతునకును,శోభన మే,

స— * * * * *

పురుషోత్తమునకు బుక్కపట్నముహరి సురుచిరాగమునకు శోభన మే.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

అబద్దాలు చాలవున్నవి ప్రతిచూచి దిద్దుకోవలసినది. కోపం శాయవద్దు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతిన్ననిది. తప్పులు చాలఁగలవు. శైథిల్యము గ్రంథపాత
ములు లేవు.

ఇది పూర్వ వర్ణితములగు గ్రంథములను బోలినదే. అదే కథ ; రచనము వేఱు,
బుక్కపట్టణ వాస్తవ్యుఁడగు నందవరము సింగన దీనికిఁ గర్త. కంభము కృష్ణదేవున
కిది సమర్పితము.

No. 1902. పారిజాత కథ.

PĀRIJĀTA KATHA.

Substance, palm-leaf. Size, 15½ × 1¼ inches. **Pages, 80. Lines, 4 and 5 on a page. Character, Telugu.** Condition, much injured. **Appearance, very old. Mode of writing, good but not free from mistakes.**

Complete.

Same work as that described under No. 1901 ante.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. శైథిల్యము, గ్రంథపాతములు కొలఁదిగాఁగలవు.

ఇది నై 1901 రున వర్ణితమయిన గ్రంథమే. దానికిది మాతృక.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

“ విరోధికృతునామ సంవత్సరం భాద్రపద శుద్ధ అష్టమి మంగళవారమును బుక్క
పట్టణం పారిజాతం వ్రాసి నిరపరినది. ఈ పుస్తకం కలవాయి కాళహస్తి భట్టుని
కొమారుడు పాపయ్యది ”

No. 1903. పారిజాతము.

PĀRIJĀTAMU.

Substance, palm-leaf. Size, 12¾ × 1⅛ inches. Pages, 22. Lines, 7, 8 on a page. Character, Telugu. Condition, injured and slightly worm eaten Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

The same story of the seizure of the pārijāta tree contained in the poetical work " Pārijātāpaharaña " of Mukkutimmana, is herein written in the form of Yakaṣagāna. The name of the author is not known.

Beginning :

శ్రీ గౌరిపుత్రు నంచితను చారిత్రు వాగీశనుతుమేరు వాకౌరదారు (?)

*   *   *   *

అనియిట్లు గణనాథు నతిరమ్యముగను పూజించి కీర్తించి పొందుగా నేడు
నా జన్మమిలఁ బావనంబుగానాదు భావంబులో గన పారిజాతంబు
యక్షగానము చేతునని సంతపిల్ల.

*   *   *   *

ఆదౌ దేవకి దేవిగర్భ జననం గోపీ గృహేవర్ధనం
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణమ్ !
కంసచ్ఛేదనకౌరవాదిహరణం కుంతీసుతాపాలనం
ఏ తద్భాగవతం పురాణకథితం శ్రీకృష్ణ లీలామృతమ్ ॥

*   *   *   *

కాంభోజి రాగం, త్రిపుట.

ఎన్నాడు వానికి ఏలలా నైతినో వెన్నెలారో, వాడు
నన్నెదదలచడు నేనేమి చేతును వెన్నెలారో !
చాలాగా నమ్మితాచక్కని చెలిమికి వెన్నెలారో, నా
మేలును నింతైన మనసు నుంచడాయె వెన్నెలారో
వలపునిల్పరాదు వశముగాదు ఇంక వెన్నెలారో.

*   *   *   *

పదం.

మనవి నొక్కటి చెప్పేనే రామచిలుకా, నా
మనవి గైకొనవే వో రామ చిలుకా !
ఉజ్జరం గొట్టేనే వో రామ చిలుకా, వాని
బుజ్జగించి తోడితేవె రామ చిలుకా !

ఆహారము నైవద్యాయె రామచిలుకా, నా
  హారములు నీ కిచ్చేనే వో రామచిలుకా !
మందులిమారి రుక్మిణియా రామచిలుకా, దాని
  మందులు తనకెక్కెనయ్యో రామచిలుకా !

*   *   *   *

End :

. . కుసుమంబు రుక్మిణి కొప్పునసంచి - రసికత గాంచియు రాత్రుప్రావేళ
యేగతి వేగింతు నెట్లోర్తు ననుచు - కౌగిలి నెంత కట్టిడినయిన
దిగనాడ నొల్లదు దిక్కునీవనుమి - ధనమిచ్చు వుచ్చుకోఁ దగవుగాకనుమి
చనవిచ్చి తప్పిన సతులోర్వఁ గలరె - అని విన్నపము నేయ నంపించెనపుడు

ఉ. శ్రీమతు బుద్ధిమంతునకుఁ జిల్కలరాజుకు వన్నెకానికిన్
  కాముని రూపవంతునకుఁ గౌఁగిటనుంచిన యెమ్మెకానికిన్
  నాపుది ప్రాణనాథ నిను నమ్మితిఁ జైకొని విన్నవించుమా
  ప్రేమకటాక్ష ముంచుమని వేగమే జాబులు చిత్తగింపుమా !

చ. కిలకలపల్కు చిల్కకును గేరెడు మన్మథుచేతి ముల్కికిన్
  నిలుకడలేని గాలికిని నిగ్గులవెన్నెలగుండె జాలికిన్
  నళినదళాక్షి తాళగలనా పతికివ్విధ మెల్లఁ జెప్పుమా
  చిలుకలతాళి యిచ్చెదను శ్రీ జగదీశునిఁ దోడితేఁగదే !

వ. అప్పుడు మాధవితోను అన్ని వృత్తాంతాలు తెలియఁజెప్పి కృష్ణరాయుని వద్దికి
  సత్యభామ చింతిస్తుండెను.

మ. మానిన చీరగట్టుకొని—

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్యము. గ్రంథ పాఠములు గలవు.

ముక్కు తిమ్మనకవి పారిజాతాపహరణ ప్రబంధములోని కథయే యక్షగాన రూపమునుగలదు. రచయిత పేరెఱుఁగరాదు. ఇది నెం 1901 రున వర్ణితమగు గ్రంథమును బోలినది.

గ్రంథాంతమున రెండాకులమీద నీక్రింది
జూపఁబడిన యారంభ భాగములుగల పాటలున్నవి :—

I. మంత్రములా నెల్లా మూలాము రామమంత్రము

II. పాహిరామ ప్రభో ! పాహిరామ ప్రభో

III. అప్పనయ్యా భద్రగిరి విజయరామా, అనివారితామ మామీద నీ ప్రేమా !

IV. చిన్ని ముద్దులగోపాల కృష్ణా ! చేరారాగదరా ! నన్ను గన్నతండ్రి దృష్టి తాకేనయ్యా నావద్దనే వుండుమీ గోపాలా.

No. 1904. పారిజాతము.

PĀRIJĀTAMU.

Substance, palm-leaf. **Size**, 9¼ × 1 inches. **Pages**, 160. **Lines**, 4, 5 on a page. **Character**, Telugu. **Condition**, very much injured, **Appearance**, very old. **Mode of writing**, good but full of mistakes.

Incomplete.

Similar to the work described under No. 1903 ante. Some of the verses and prose passages appear in both the works, taken perhaps from a common source.

Beginning:

సకల సురగణ యక్షకిన్నర సేవితాపద పంకజా
నిఖిలమునిగణ వనసరోరుహ నిలయ ఆగమగోచరా !
శరన శరణు అహల్యాపావన శరణు దశరథ నందనా
శరణు తాటకి ప్రాణహరణా శరణు సీతావల్లభా ! శర॥

తరణివంశపయోధిసోమ దనుజకుంజర కేసరీ
కరుణాసాగర ఆదిదేవా కామితాఫలదాయకా !
త్రిజగకంటక దనుజసంహార దేవతాభయవారణా
భుజగకంకణ వినుత సింహగిరి విజయ శ్రీరఘునాయకా !

వ. అంతట రుక్మిణీ సత్యభామా జాంబవతీ మిత్రవిందా కాళింది లక్షణా భద్రలు వీరు యెనమండ్రు పట్టపు దేవులు చెలికత్తెలతో యెవ్వరెవ్వరి పేర్లు చెప్పుచున్న విధం బెఱువలెను.

End:

ద్వి. అనుచు ఆలోచించి అజుండును హరుడు అప్పుడు గారాబుహర్షంబుగాను
మదనునిపల్లను మట్టగుననుచు చిత్తజుగొలిచెను శీఘ్రంబుగాను
ఈవార్తలెల్లను నెఱుంగగాంజెప్పి పంపిరి మదనుని భాగుగానపుడు
తన బలంబులు వెంటc దగులుచురాగ అతివేగమునవచ్చి

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు చాలఁగలవు. శైథిల్యము. కడు హెచ్చు. చాల ప్రాఁత ప్రతి. ఆకులు చాల చినిఁగిపోయినవి. గ్రంథపాతములు చాలఁ గలవు.

ఇది నె 1903 రున వర్ణితమగు గ్రంథము వంటిదే. రెండింటను గొన్ని గద్యపద్యములు సరిపోవును. అవి రెండింటను వేరు గ్రంథములనుండి కైకొనఁబడి యుండవచ్చును. అసమగ్రము చాల శిథిలము నగుటచే నింతకంటె దీని దెలియదగిన విషయము లేదు.

No. 1905. పారిజాతాపహరణము.

PĀRIJĀTĀPAHARANAMU.

Substance, palm-leaf. Size, $11\frac{1}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 46. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not bad, but full of mistakes.

Begins on fol. 27 (a) of the Ms. described under No. 1849 ante.

Inoomplete.

This is a Yakṣagana based on the poetic work, Pārijātāpaharaṇa of Mukku Timmanna. The name of the author is not known.

సీ. శ్రీమించు బంగారు చేలగట్టిన మేటి శేషాచలంబుపైఁ జెలఁగుజాణ
సంగతి నలమేలుమంగనేలెడుసామి యురమునఁబూఁ బోఁడి నుంచువేల్పు
చేరుడు బియ్యాలఁ జిత్తముంచినవాఁడు నడుగుమొక్కులచేత నలరు తండ్రి
విరిదామరలఁ బోలు వెడఁదకన్నులవాఁడు జలజ సుదర్శనోజ్జ్వలను రేఁడు.

గీ. వితతసురపతి ముఖ్యసద్విబుధమకుట ! రాజ నవరత్న దీపవిరాజితాంఘ్రి
వేంకటేశుండు సిరులింటవెలయఁ జేసి యించువేడుక-మమ్ము రక్షించుఁగాత !

వ. అని కృతిరచనాపరుండు కృతినాయకుండైన వేంకటనాయకు నేమని కొని యాడుచున్నాఁడు.

త్రిపుట.

మేలువాఁడయి చూడఁగల యలమేలుమంగను నేలుసామిని
వాలుప్రేమను జుట్టుగుడు సొవాలువాని ॥

* * * *

జంపె.

మొక్కినంతనె యింద్ర ముఖ్యులౌ దేవతల-నిక్కంపుఁ బూజలను నీకైన శిరమూ
మ్రుగువ యొంచఁగలేక మిగుల ననద్దతో - తగదనక వామ పాదంబుతో ద్రోచె ॥

భామినీరోఁ గలదెరా పురుషులింతులపట్ల - తాము నేరము సేయఁ దాళుకోఁగలరే
అలుకగలిగిన చెలులకరిదియే యుచితమా - మఱియు వ్యాపారంబు మఱచియుండు [దురే
చానపదహంతిచేత మేనఁబుల కలునిండ - దానవారాతి యంతమునితోఁ [బలికెఁ.

యకతాళి.

తరుణిరోభవదీయ దాసునినన్నును - సరసిజసమమృదు చరణంబునను
త్రోసిన నాకు సంతోసమెఱ్ఱెనను - ఓసతి నాతనువునఁగలపులకల్
తాకిన నొచ్చుగదాయని పలికెద - తేకువ కోపము దీరదెమదిని.

యాలపదాలు.

దూరుసేసి మారూదేసి - చేరీమ్రోసి నేరాడాసి
కీరావారమేమి సేతురా ! ఓకంసవైరి - వారమేలు ఎట్లు దాతురా !
నిదురారాదుగడరా వాడు - లెదురాగాదుపదరానాదు
ముదురూ వెన్న విల్లూచేరఁగా, ఓకంసవైరి - ఉదుట వయసు మొలయలు [మీఁఱఁగా.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతయొకమాదిరిగానున్నదిగాని తప్పులు మెండు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు గలవు.

ముక్కు తిమ్మన పారిజాతాపహరణ ప్రబంధ రచనము పద్ధతినే యీ యక్షగానము గలదు. అందలి రచనావిధానము లిందుఁ జూపబడినవి. కర్త పేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతములకు నెం 1849 రు చూచునది.

No. 1906. పారిజాతద్విపద.

PĀRIJĀTADVIPADA.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{5}{8}$ inches. Pages, 2. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and not free from mistakes.

Begins on fol. 31(*a*). The other works herein are :—Bhāmāvēṣakatha 1 (*a*). Radhavēsakatha 10 (*a*). Hindustani songs 32 (*a*). **Murkhapañca-kamu** 33(*a*). Bhadrādrirāmacurnika 35 (*a*).

Incomplete.

This incomplete work appears to be a portion of a complete Yakṣa gāna bearing on the puranic story of the seizure of the Pạrijāta tree by Sri Kṛṣṇa from the pleasure garden of Indhra. The other two works beginning on fol. 1 (a) and 10 (a) are also perhaps, portions of the same work.

Beginning:

ద్విపద. శ్రీ గోపికాధీశ జితదానవేశ నాగేంద్రశయన యో నాగేంద్రవినుత
నాగారి మర్దన నాగేంద్రగమన బాగొప్ప మెుక్కెదఁ బంకజనేత్ర
పరగంగ సురపతి పట్టణంబరయఁ గరమొప్పవీక్షింపఁ గడుఁజిత్రమయ్యె

*　　　*　　　*　　　*

అట్టు నాకంబున కమరవల్లభుఁడు మట్టుగా నాస్థాన మంటపంబునను

*　　　*　　　*　　　*

సలలిత సామ్రాజ్య సకలవైభవము లలరుచుఁ గొలువుకూటంబుననంత
అమరేంద్ర యెఱుఁగవాయాది కాలమునఁ బ్రమదంబుతో నేను బదిరూపులందు
భువిని జతుర్యుగంబులను బోల్పొంద నవతారములఁ జెందునంచునే నాది

*　　　*　　　*　　　*

End:

ఇలఁగాఁచితిఁ దలంప నిపుడు కృష్ణావతారమై వేడ్కతో ద్వారకయందు
ధీరతతో వసుదేవనందనుఁడనైపుట్టి వ్రేపల్లెయందు నింపొంద
గోపబాలురఁ గూడుకొని ప్రేమతోడ నందునియింట నానందంబు మీఱఁ
బొందుగా నీడేరి పాలుపందనందు యదుకులోత్తముఁడనై యేలినయట్టి
సుదతులు పెక్కండ్రు సుందరీమణులు ఆమీఁదటనుగల రష్టభామినులు
ఆమాని నీమణులందఱియందుఁ బరగ రుక్మిణి సత్యభామల మిగుల
వరుస మన్ననచేసి వర్తింపుచుందు నరయఁగా నారదుఁడతివేగమునను
నరుదెంచి పారిజాతము భక్తినొసఁగ నారయ రుక్మిణికది యిచ్చియంత
వారిజాక్షికినిచ్చు వంతుకుసత్య భామకిచ్చెదనని పారిజాతంబు
నేమించుకొని వస్తినే నిందువేగ॥

(వి-వి.)—

వ్రాఁత మంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పారిజాతాపహరణ కథాంశముగల యీ ద్విపదరచనా భాగమేదేని యక్షగానములోనిదిగావచ్చును. ఈ సంపుటమందే 1 (a), 10 (a) పుటలలో ఆరంభములుగల భామావేష కథ, రాధావేష కథ, యను గ్రంథములకిది సంబంధించినదియేని కావచ్చును.

ఇందలి గ్రంథాంతరము లివి :—

1 (a) భామావేశ కథ, 10 (a), రాధావేష కథ, 32 (a), హిందుస్తాని పాటలు, 33 (a), మూర్ఖ పంచకము, 35 (a) భద్రాది రామచూర్ణిక.

No. 1907. పార్థసారథి విజయము.

PĀRTHASĀRATHI VIJAYAMU.

Substance, paper. Size, 11¾ × 7¼ inches. Pages, 606. Lines, 22 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, very good and fairly free from mistakes.

Complete.

Based on the Bhāgavata of Bammera Pōtana. The story of the tenth Skandha is herein written in the form of Yakṣagāna. The author is Kuppaṇakavi, son of Narasamāmba and Vēnkatēśvaraya, and a disciple of Kastūriranga. He was a devotee of God Narasimha worshipped at Triplicane (Madras). He has dedicated this work to Vēnkaṭacalapati who ruled at Cōlapuram.

C.P. Brown states at the end of the work that it was transcribed in the year 1840, A.D.

Beginning:

శా. శ్రీలక్ష్మీవదనారవిందము నిజశ్రీదివ్యసౌందర్యని
ర్వేల స్ఫూర్తిని ముద్దుగుల్క జగతీవిఖ్యాత మిత్రాకృతిన్
జాలన్ రంజిలు పార్థసారథి యశశ్శోభాగ్య సద్వైభవ
శ్రీలన్ సానుజు వేంకటాచలవిభున్ జెల్వొందగాఁ బ్రోవుతన్ ||

* * * *

మంగళం|| . . . . . .

కైరవపుష్కరిణీ | ఘనకేళీలోలునికి మారజనకునికి | మంగళం||
స్థిరభాస్కరవిమాన | దివ్యమందిరునికి మరువనివానికి | మంగళం||
శ్రీనృసింహాకృతికి | శ్రీరుక్మిణీపతికి మానితధృతికిని | మంగళం||
కాయజగురునికి | కంససంహారునికి మాయాపురవరునికి | మంగళం||

* * * *

ద్విపద. . . . .

అందమైనట్టి మహాభాగవతము నందలి తనరు కృష్ణావతారైక
కథితమై ఘనభద్ర కరమైనదివ్య కథలెల్ల దశమమౌ స్కంధంబుగాన
నవి తెనిగింప నే నాత్మ నూహించి ప్రవిమలధీయుక్తిఁ బరగుచున్నంత—

* * * *

శ్రీవిలసితగుణ శ్రీధురంధరుఁడు శ్రీవేంకటాచల క్షితి పాలవర్యుఁ
డనువొండ నొక్క నాఁడనుజు మంత్రి జనములు మిత్రులు సత్కవీంద్రులును
హిత నిజాశ్రిత పురోహిత బంధువితతు లతిశయంబుగను జెన్నలరఁ గొల్వుండి
నను నరసింహార్యునాసమున్నతుని ఘన సత్కవిత్వలక్షణ విచక్షణునిఁ
గనుపూరిరంగ సత్కవి శిష్యభూప కస్తుత్యుఁ గుప్పన కవిని రప్పించి
పలికెనిట్లని భవద్భవ్యసాహిత్య కలనాచమత్కృతి గాంచికాంచియును
మతిమతివినఁగ నెమ్మది నాసపొడమె నరసి రామాయణ యక్షగానంబు
నచలితంబుగ మదీయాంకితంబుగను రచియించిరొసఁగి తారవితారకముగఁ
గావుననీవంటి కవివరాగ్రణిని నీవంటిమిత్రుని నే నెందుఁగానఁ
బరికింప శ్రీమహాభాగవతంబు హరికతి ప్రియమగు నందునను జూడ
నలదశమస్కంధ మతిచిత్రమదియు నలినలోచనుని కృష్ణావతారైక
చిరతర లీలావిశేష సంపదల భరితమై యెందును బ్రతిలేకయుండుఁ
గాననమ్మహనీయ కథయెల్లయక్షగానప్రబంధంబుగా సంఘటించి
జననుతంబుగఁ బార్థసారథివిజయ మనుపేరఁ దనర మదంకితంబుగను
నొసఁగుమటంచు సమున్నతరత్న లసితభూషణములు లాలితవస్తు
లతులితాంబర చతురంత యానాదు లతిదయ మీఱ నెయ్యమునవొసంగి
మన్ననచేయ నమ్మహనీయుఁగాంచి పన్నుగా నిట్లనిపల్కితి నెలమి

* * * *

గొనకొన్న యాత్రేయ గోత్రంబునందు జనియించునీదు వంశజుల వైభవము
లభినుతించెద . . . . .

* * * *

వారలలోఁ జాలవన్నియకెక్కె భూరితేజమున దామోదరాధీశుఁ
డాతఁడు చోళపు రావనుండగుచు ఖ్యాతిగామీఱెఁ దత్కారణంబునను
బొగడొందగను జోళపురమువారనుచు నెగడిరి ధరలోన నీవారలెల్ల
నట్టి శ్రీదామోదరాధిపమణికిఁ బుట్టె శ్రీహరిదాస భూపాలమౌళి
యామహాత్మునికిఁ గామాక్షిమాంబికకు దామోదరేంద్రుండు తనయుఁడై పొడమె
నతఁడు పార్వతమ్మ నలర వరించెఁ బ్రతిలేక యతనికి రామకృష్ణేంద్రుఁ
డెనలేనిధృతివన్నె కెక్కె శీలమున ననఘుఁడౌ తిరువేంకటాధిపమౌళి
దినపతిద్యుతివాను దేకాఖ్యనృపతి ఘనుఁడు కృష్ణేంద్రుండు కలిగిరెంతయును
వారలలో వైభవంబుచేఁ బ్రబలె వీరుఁడైనట్టి తిర్వేంకటేంద్రుండు

* * * *

అలరునాతిరువేంకటాధీశమణికి నలువొందునట్టి శ్రీనల్లమాంబికకు
నీవుజన్మించితెన్నికమీఱఁగాను నినుసన్నుతింపఁగా నెవ్వారిశక్య

మనువొంద శ్రీలక్ష్మమాంబికామణికి ననఘగోపాల నారాయణచంద్రు

లెనలేని రామానుజేంద్రుడుంగలిగి రాయనుజులు ముప్పురతిభక్తినేవ

సేయంగఁగీర్తి గంజిల్లవర్ధిల్లె దటువంటినీకు నీయనుజమ్మలకును

బటుయశోవిజయ లాభంబులుగోరి ఘనభాగవత యక్షగానప్రబంధ

మనువుగావించి త్వదంకితంబుగను దనివొందనిచ్చెదఁ దగనాలకించి

* * * *

నరనుతుఁడైనచూ నరసింహుకరుణ మెఱయఁగ వర్ధిల్లుమీశాశ్వతముగ॥

వ. అని . . . . . .

త్రిపుట . . . .

కులశైలాధిక గురుతరధృతికిఁ సలలిత వేంకటాచల నరపతికిఁ॥

వ. అభ్యుదయ పరంపరాభి వృద్ధిగా నే రచియింపంబూనిన పార్థసారథి విజయం బను యక్షగాన ప్రబంధంబునకుఁ గథా సంవిధాన మెట్టువలెనుండును.

End:

ద్వి. అనిశుకుఁడీరీతి నభిమన్యుతనయుఁ గనివివరించిన క్రమమెల్ల సూతుఁ

డామునీంద్రులతోడ నంతయుఁబల్కె వేమఱువారెల్ల వినిముదంబంది

* * * *

మరిమరియునుభక్తి మదిఁదళుకొత్త హరికథల్వేడ్కఁగా నాలించుచుండి

Colophon:

రని వేంకటేశ దయాన్వితు పేర జననుతాప్రతి మానచర్యుని పేర

* * * *

శ్రీవిలసితదయా సేవధి పేర శ్రీవేంకటాచలక్షితిపతి పేర

నరసింహ సత్కారుణాధురీణుండు సరసకస్తురిరంగ సత్కవిశిష్యుఁ

డవిరళకవితామహత్త్వ శోభితుఁడు నవనినాలూరి వంశాబ్ధిచంద్రుండు

గురునుతకౌశ్యప గోత్రపావనుఁడు సురుచిరాపస్తంబ సూత్రసంభవుఁడు

శ్రీవేంకటేశ్వరక్షితి దేవసుతుఁడు పావనినరసమాంబానందనుండు

వరబుధాశీర్వచో వైభవోన్నతుఁడు పరమపుణ్యుండు కుప్పనకవీంద్రుండు

లలితమై సాహితీ లక్షణలక్ష్య కలితమైరచియింపఁగా మహోన్నతిగ

జననుతంబగు పార్థసారథివిజయ మనుభాగవత దివ్యయక్షగానంబు

ధరలోన రవిచంద్ర తారకంబుగను వరుసగానెనలేక వర్ధిల్లుఁగాత॥

వ. అనుటయు.

* * * *

మాలిని . . . .

లలితనిజచరిత్రా లక్ష్మమాంబానుపుత్రా॥

గద్య. ఇది . . . . కుప్పన కవిరాజ ప్రణీతంబైన పార్థసారథి విజయంబను మహాభాగవత యక్షగాన ప్రబంధంబునందుc బ్రద్యుమ్న సంభవంబును . . . . ఆనుకథలc బ్రథితంబగు దశమస్కంధంబున నుత్తరభాగము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతకడుc జక్కనిది. తప్పులు నంతగాలేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములును లేవు.

బమ్మెరపోతన యాంధ్రభాగవత దశమస్కంధ కథానుసారముగా రెండుభాగములుగానీయక్షగానము గలదు. ఈరచనము మేలయినది. గ్రంథకర్త యాలూరికుప్పన కవి. ఆపస్తంబసూత్రుcడు కాశ్యపగోత్రుcడు, నరసమాంబా వేంకటేశ్వరార్యుల పుత్రుcడు, కస్తూరిరంగకవి శిష్యుడు. మఱియునీకుప్పనకవి తిరువల్లిక్కేణిపురమున వెలసిన నరసింహస్వామి భక్తుcడు. తానింతకుc బూర్వము రచియించిన రామాయణ యక్షగానమును గృతినందిన చోళపురము వేంకటాచల భూవిభునకే యీ కృతినిగూడ నీతcడంకితము చేసినాcడు. వెంకటాచల భూపాలునివంశవృత్తాంతముబాహ్యత పద్యములcబట్టి గుర్తింపనగును. 1840 సంవత్సరమున నీప్రతివ్రాయcబడెనని బ్రౌను దొరగారు తుదిని వ్రాసినారు.

No. 1908. పారసారథి విజయము.

PĀRTHASĀRATHI VIJAYAMU.

Substance, palm-leaf. Size $17\frac{3}{8} \times 1\frac{5}{8}$ inches. Pages, 664. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతమంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములుc జాల హెచ్చు.

పూర్వవర్ణితము. దానికిది మాతృకకూడ నగును.

No. 1909. పార్వతీ కల్యాణము.

PĀRVATĪ KALYĀṆAMU.

Substance, paper. Size, 12 × 7¾ inches. Pages, 147. Lines, 20 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good and fairly free from mistakes.

Begins on fol. 199 (*a*). The other work herein is.—Kalāpūrṇodayamu 1 (*a*).

Complete.

The story of the marriage of Pārvati as contained in Vāyupurāṇa, is described in this. Kūrapāṭi Amaralingāmātya is the author. He was the son of Śarabhamāmbā and Pedarāmalingayya ; and a Śaiva Brahmin by caste. Virabhadraswami of Vīpūru is the author's family God. The work has been dedicated to God Mallikārjunaswāmi (Śiva) worshipped at Śri Śaila.

Beginning :

క. శ్రీరజతాచలశృంగవి-హారాబ్జకలాపసింధు రాసురమదసం
హారభుజంగవిభూషణ-తారకరిపుజనకమమ్ముఁ గృతార్థులఁజేయున్ ॥

* * * *

వ. శ్రీమద్వీపూరి పట్టణాధ్యక్షుండగు భద్రకాళీ మనోహరుండైన వీరభద్రుని కొనియాడిన చందంబెటువలెను.

జంపె పంతువరాళి.

భద్రకాళీశుని క్షిద్రరౌద్రకృపాస-ముద్ర శ్రీమద్వీరభద్రు నినుతింతున్ ॥

* * * *

వ. మరియుమదీయవంశానుక్రమంబభివర్ణించెద॥ ద్విపద సావేరి.

* * * *

శ్రీమతుగూడూరి శిద్ధలింగయ్య-స్వామిహస్తాగ్రసంజాత పుత్రుండు
భాసురంబగు కూరపాటివంశాబ్ధి-ఆతనిఁ సుధాసూతియునమరలింగయ్య
ఆతని నిజపత్నియమరెవీరమ్మ-ప్రీతినిర్వ్వరకును బెంపొందుసుతులు
రామలింగయచిన రామలింగయ్య-వీరయ్య మల్లయ్య వీరభద్రయ్య
వారియెగురకును వంశవర్ధనుఁడు

* * * *

శరణీయమగు పెద రామలింగయ్య-కమలాక్షి నిజరాణికాంతశరభమ్మ
కుమతనిద్దరికని మక్కువసుతులు-అమరలింగయ్య వీరయ్యయనంగ
ఘనతగ్రజండను నమరలింగయ్య-భొంకుగా రచియింతుఁ బుణ్యచరిత్ర॥

వ అని కృతీశ్వరుండగు శ్రీ శైలమల్లికార్జున స్వామికి షష్ఠ్యంతంబులు చెప్పనట యొటులనెను.

అర్ధచంద్రికలు సంతవరాళి.

శ్రీనాథార్చిత శితికంఠునకును - పంచబాణసిత భసితాంగునకును ॥

* * * *

గ. అంకితంబుగా నాయొనర్పంబూనిన వాయుపురాణోక్తంబగు పార్వతీ కళ్యాణంబను యక్షగానంబునకుం గథాక్రమం బెటువలెను.

End :

వ అని గౌరీ వివాహోత్సవ క్రమంబు వాయుదేవుడు తెలియంజెప్పిన వినియమ్మహామునులానందభరితాత్ములై సుఖంబుండిరంత.

ద్విపద.

ఇదియ శ్రీ విభూతి వీరభద్రేశ - సదయలబ్ధ కవిత్వసారరసజ్ఞ ॥
వరియించు గూడూరి సిద్ధలింగయ్య - గురుమూర్తి శిష్యుండు కొమరొప్ప నేక
లింగనిష్ఠాపర శీలమానసుండు - జంగమ లింగప్రసాద సేవకుండు
వరికొంప శ్రీకూరపాటివంశాబ్ధి - పరిపూర్ణ చంద్రుండు భవ్యగుణుండు
అరుదొందనమరలింగయ్య పౌత్రుండు - వరరామలింగయాహ్వాయ సుపుత్రుండు
లీలశ్రీయుమ రేశలింగనామాత్య - మేలుగా రచించె మేదినియందు
రమణీయవాయుపురాణోక్తమయ్యు - క్రమమొప్ప పార్వతీకళ్యాణమనఁగ
గరిమతో డుతయక్షగానంబునందు

* * * *

సరయ సర్వముఁద్వృతీయాశ్వాసమయ్యె
భాసుర శీతాద్రి జాసతీమానసో - ల్లాసనుంద స్మిత భాసవిలాసా
శ్రీసకలేశవిభాసితకమలనివాసచిగురుపాటి యీశరామేశా॥

మంగళం మంగళం మహాదేవా మంగళం మంగళం.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

వాయుపురాణ కథానుసారముగాఁ బార్వతీ వివాహమిందు వర్ణింపఁబడినది. కూరపాటి యమరలింగామాత్యుఁడు దీనికిఁగర్త. శరభమాంబా పెదరామలింగయ్య లీతనితలిదండ్రులు. ఈతడు శైవబ్రాహ్మణుఁడు. వీభూతి వీరభద్రస్వామి యీతని యిలువేల్పు. గూడూరి సిద్ధలింగయ్య యీతని పితామహుని గురువు. ఈ గ్రంతము శ్రీశైల

మల్లికార్జునస్వామి కర్పింపఁబడినది. ఇందు అర్ధచంద్రికలు, రచ్చరేకలు, లఘువులు మొదలగు దేశిరచనాభేదములు గలవుగాని, రచనము సలక్షణముగాదు.

ఇందీ గ్రంథాంతరము గలదు.

1 కళాపూర్ణోదయము.

No. 1910. ప్రభావతీప్రద్యుమ్నము.

PRABHĀVATĪ PRADYUMNAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1½ inches. Pages, 81. Lines, 7 to 9 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Complete.

This is a Yakṣagāna adaptation of Piṅgaḷa Sūrana's poetic work Prabhāvatipradyumnamu ; the name of the author is Gōpāluni Singayakavi ; the work is dedicated to God Narasimha of Ahobila.

Beginning :

శా. శ్రీకాంతాల సద్భక్తచకోరములకున్ జెల్వంపు నైమ్మోహనే
రాకాశీతమరీచి రోచికతనన్ రంజిల్లఁగాఁ జేయుచున్
లోకాలోకపరీతవిశ్వము కృపాలోకాఙ్క చేనేలు సు
శ్లోకుండైన యహోబలేశుఁడు రమాలోలుండు నన్బ్రోవుతన్.

*   *   *   *

ద్విపద.

అనియిష్టదేవంబు నభినుతిచేసి - మును వాణి హృత్పీఠమున నిల్పి మొక్కి -

. . . .

కరమొప్ప మున్ను పింగళి సూరన కవి-వరుఁడు చెప్పిన ప్రభావతి ప్రద్యుమ్న (?)
మను ప్రబంధము మోదమావహిల్లఁగను - నను నేలినట్టి శ్రీ నరసింహదేవు
నకు నంకితంబుగా నా నేర్పుఫణితి - సుకవులెల్లనుమెచ్చ సొంపులుహెచ్చ
విను జనంబులకెల్ల వేడుకమించ - ఘనరీతులను యక్షగానంబుగాను
వరచిత్రశృంగార వర్ణనమీఱ - విరచింతునంతయు విస్ఫుటంబుగను.

End :

లలిత॥ జులువ తాళము.

దానవశిక్ష భక్తమానవ పరిరక్ష
భూనుతశీల వేణుగాన సంతతలోల
నేను నీకంకితముగ నీయక్షగానము
నేను నేర్చు గానరీతిఁబూని చెప్పినాను జే కోర॥ప॥

. . . .

మంజరి.

అని యిట్లు . . . .

. . . .

సిరులిచ్చి మమ్మేలు శ్రీమంగళాద్రి - నిలయుఁడైనూతకి నెలకొన్న వరద
రాజగోపాలుఁడై రమణీయలీల - జనులకెల్ల సకలసంపద లిచ్చు
శ్రీ యోబళాద్రి నృసింహునిపేరఁ - దద్వర భక్తుఁడై ధరలోన వెలయు
నతుల గోపాలాన్వయాంభోధిచంద్రుఁ - డనఘ భాస్కరమంత్రి యాత్మజుఁడైన
వీరనమంత్రికి వెలదియోబమకుఁ - గూరిమితనయుండు గుణరత్నరాశి

. . . .

నలువొప్పు సింగయనామధేయుండు - ఘనబుద్ధితో యక్షగానంబు చేసె
నా చక్రవాళశైలావనియందు - నా చంద్రనిత్య తారార్కమై వెలయ.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. గ్రంథారంభమునను ఇంక నక్కడక్కడను, శైథిల్యము కొంచెముకొంచెముగాఁగలదు. కొలఁది గ్రంథపాతములును గలవు.

పింగళి సూరనకవి రచియించిన ప్రభావతీ ప్రద్యుమ్న ప్రబంధమున కిది యక్షగాన రూప పరివర్తనము. సూరనార్యుని పద్యములెల్లనిందు పలుతెఱఁగుల గేయములుగా మార్చఁబడినవి. యక్షగానములలో నిది మేల్మి గలదియగును. గ్రంథకర్త గోపాలుని సింగయ కవి- వీరనమంత్రి ఓబమకవి తలిదండ్రులు - మంగళాద్రి నూతకి పురముల వెలసిన యహోబల నరసింహదేవునకిది సమర్పితము.

No. 1911. బసవమహిమామృత విలాసము.

BASAVAMAHIMĀMṚTAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 13⅞ × 1¼ inches. Pages, 109. Lines, 6 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, not old. Mode of writing, good but full of mistakes.

Complete.

Gives on account of Basavēśvara the chief exponent of Viraśaiva religion. The author is Virabhadrudu of Kānūru who was popularly known as Viyyanna. He was a disciple of Sitārāma Sāstri, a devotee of God Sōmēśvara worshipped at Kolanupāka.

Beginning :

ఉ. శ్రీ గురుసోమనాథువర శ్రీచరణాంబుజములఁ దలంచి

. . . .

రాగపరోపభోగు గతరాగును నాదరచెన్నయాహ్వయున్
వేగమె సంస్మరించి కడువేడుకఁ గక్కయగారిఁ గొల్చెదన్.

* * * *

ఉ. మ్రొక్కెద మాచిదేవునకు మోడ్చెదఁ జేతులు మోళిగయ్యకున్
దక్కెదఁ గిన్నరయ్యకును దాసుఁడనయ్యెద దాసమయ్యకున్
మిక్కిలి భక్తితోడ మిరుమిండయనారును జేరి కొల్చెదన్
మక్కువతోడ మల్లరసు మన్ననగాంతు ముదంబెలర్పఁగన్.

త్రిపుట తాళం.

శరణు శరణు శరణు హో
శరణు శ్రీ బసవేశమాంపాహి శరణు శ్రీ వృషభేశ్వరా !
శరణు శ్రీ గురుచరణ వరశరణాగ్రగణ్య పరాత్పరా !
శరణు శరణు శరణు హో !

* * * *

సీ. వీరభద్రారాధ్య వీరమాహేశుని - గురువుగా నమ్మిన గురుఁడనంగ
కొలనుపాకపురీశు నలిసోమనాథుని - గలిమిగా నమ్మిన ఘనుఁడనంగ
భక్తమాహేశ్వర భక్తిసంపన్నుఁడై - భక్తిమార్గముచూపు భక్తుఁడనఁగ
పరమతములఁబట్టి పరిమార్పఁజాలిన - కల్లినాథుని భద్రగజమనంగ
దండనాయకుఁ డుద్దండదండి ప్రమథ - మండనుండైన బసవనమంత్రివరుని
రాజమౌళినిఁగొల్చు సీతారామ శాస్త్రి - పరగ నెమ్మది నెప్పుడుఁ బ్రస్తుతింతు.

వ. ఇవ్విధంబున సీతారామ శాస్త్రులనుగాని యాడిబసవమహిమామృత విలాసంబను కథ శ్రీసోమేశ్వరస్వామి యనుజ్ఞచేతను రచియింపవలెనని సంతోషంబున గూర్చున్న సమయంబున నమ్మహాత్ముండేతెంచి । నన్నుఁజూచి యానందితుండై యిట్లనియె.

బసవగీతంబులు పద్యంబులు వచనంబులు నేలలు ననేకవిధంబులఁగూర్చి బసవ మహిమామృత విలాసంబు శ్రీ సోమేశ్వరస్వామికిఁ గృతియిచ్చి రచియించుటకు మాకు లింగానంద భరితంబయ్యెఁగావున రచియింపుమని యాజ్ఞాపించిన నా శరణుని మృదు మధుర వాక్యంబులకు సానందుండనై బసవేశ్వరుని సంస్తుతిగావించితిసది యెట్లనిన,

End :

ఇదిబసవాదిమాహేశ్వరదివ్య - పదపద్మ సౌరభ భ్రమరాయమాణ
లింగజంగమపాద లీనమ నస్క - సంగత సుఖసుధా శరధినిమగ్న
కరమొప్ప కానూరి వరవీరభద్ర - వరనామ వియ్యన్న సరసద్భక్తి
సుకవి ప్రణీతమై శోభిల్లి తనరి - యకలంక గుణనిధి యాదిబసవేశు
వరకృపాంచిత కవిత్వస్ఫూర్తిఁ బేర్చి - పరమసద్భక్తిచే వరబసవేశు

మహిమామృత విలాసమహిని విలిసిల్లి - సహజంగమలింగ సత్కృపచేత

చనుపురాతన భక్తఘన మహత్త్వంబు - అనుపమభక్తుల ఆనందమయ్యె.

గ్రంథాంతమందీ వ్రాతగలదు. "సర్వజిత్తునామ సంవత్సర మాఘబహుళ 6 బుధ. వారం వరకు పులిచేరిలో మాజేటి సర్వేశలింగం ప్రతిచూచి వ్రాసికొనెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాత తిన్ననిదేకాని తప్పులు చాలఁ గలవు శైథిల్యము గ్రంథపాతములు లేవు.

వీరశైవమత ప్రవర్తకుఁడగు బసవేశ్వరుని చరిత్రమిందు వర్ణితము. గ్రంథకర్త కానూరి వీరభద్రుఁడు. ఆతనికి వియ్యన్నయని వ్యవహారనామము. ఈతఁడు శ్రీ లనుపాక సోమేశ్వరస్వామి భక్తుఁడగు సీతారామ శాస్త్రుల శిష్యుఁడు. విశేషములకు దాహృత గ్రంథభాగములను జూచునది.

No. 1912. భక్తాంఘ్రిరేణు చరిత్రము.

BHAKTĀNGHRIRĒṆU CARITRAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 55. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good, but not quite free from mistakes.

Complete.

Describes the story of the Aḷwar known as Tondaraḍippodi Āḷwar, Vipranārāyana and Bhaktānghrirēnu. The author Uttararangakavi has dedicated this work to Ranganathāswāmi worshipped at Paścimaranga kṣētra.

Beginning :

శ్రీలలిత లీలావిలోల శుభవిశాల దృగ్జాల
పరిపాలిత జగత్కదంబే ! నీలనీలాలకవరా
లంకృతాంచత్కపోల పాళీజితస్ఫుటముకుర
బింబే ! సర్వానుజన సేవ్య పదారవిందే ! సదానం
దే త్రిపురసుందరి సుగుణబృందే ॥ వందే ॥

ప్రణతసురమకుట మణిగణ కిరణరంజితా
రుణసముజ్జ్వల పీఠికా వరోహ
రణిత కంకణ ఝుణాఝుణరవ ద్విగుణిత
క్వణిత వీణామృదుల వాదనోత్సాహే ॥ వందే ॥
హరవామభాగభాగమితానురాగసం
భరితనిరతస్థితి విభాసమానే

కరుణావిభూషణో త్తర రంగనిలయసో
దరితశో దరిభక్త పరమఫలదానే ॥ వందే ॥

వ. ఇవ్విధంబున విఘ్నేశ్వరునిఁ బ్రస్తుతించి తదనంతరమున నుత్తరరంగరంగ ధామునికి సమర్పితంబుగా నారయొనర్పఁబూనిన భక్తాంఘ్రిరేణు విలాసంబను నాటకంబు నకుఁ బ్రధాన గణ్యంబైన శ్రీరంగనగరం బెట్టిదనిన ;

వ. ఇట్లుచితస్థలంబుగాఁ జూచి వికటదాసరిన్ని తానున్ను తోటసేయ నారంభించిరట యెటువలెను.

ముఖారి - ఏకతాళం.

తోటకెల్లతవ్వటాము పెట్టివత్తాము రార
తోడుగాను పారచే బట్టి
అవునవునుసామి
మూటవిడు నెత్తిమీద జేటి యెవ్వారిక్షైన
కూయకుంటె యెట్లు కూడుపుట్టు!
ఓరయ్య సభ్యు -
గరికెవేళ్లు నుంటినంటవుంటే యే తీరుపైరుగావరా
లెస్సదియ్యకుంటే| అవునవునుసామి !
పెరికె బేరమాడుకుంట వుండెదోవ నుంకము
బెట్టవేట్లబోసిచ్చేరుకంటె, ఓరయ సభ్యు.

End :

వ. ఇట్లువినతులు సేయఁగా సంతోషించి శ్రీరంగనాయకులు విప్రనారాయణుతో నేమనుతున్నారు.—

క. తావకభక్తికి మెచ్చితి - నావాఁడవు నీవు విప్రనారాయణ నీ
వేవరమడిగిన నొసఁగెదఁ - గావలసిన కోర్కెదెల్పఁగానగు ననఘా !

వ. విప్రనారాయణుం డేమనుచున్నాఁడు.

ద్విపద. శ్రీరంగనాయక చిత్తాంబుజాత - సారంగరక్షిత సారంగరంగ
ధన్యుఁడనైతి నాదైన్యంబు దొలఁగె - నన్యమొల్లను భవదాశ్రితచరణ
రజము పేరొందవువరం బిమ్ముమమ్ము - భజియించి నిశ్చల భక్తినుండెదను

వ. అనిన విని మందస్మిత సుందరవదనారవిందుడై యిందిరావల్లభుండతనికి తొండరడిప్పొడి యాళ్వారని పేరొసంగి చోడరాజునుఁజూచి యేమనుచున్నాడు.

చ॥ క్షితివరదీనికింబ సిఁడి గిన్నియయిచ్చిన వాఁడనేనె యీ
యతివమదాజ్ఞచేఁ బోడమునచ్చర, వందనమాలికాంశజుం
డితఁడును నేను వేడ్కకయి యిర్వురిఁదూర్చితి నన్నుఁజూఁచిన
ట్లతులితభక్తిఁజూచి యనయంబు భజింపుము నాదుభక్తునిన్.

వ. అని శ్రీరంగనాయకుఁడు దృశ్యుండయ్యె

ద్విపద. అని శుభాకృతికి లోకాంచిత స్థితికి - దనచక్రధృతికి నుత్తరరంగపతికి
నర్పితంబుగఁ దదీయప్రసాద ప - సవ సమర్పిత గీతసాహిత్యహృద్య
తరతాళశాలి యుత్తర రంగసుకవి - ధరణి పైనాచంద్ర తారార్కముగను
పరిఢవిల్ల నొనర్చి భక్తాంఘ్రిరేణు - చరితనాటక విధి చదివి వ్రాసినను
శ్రీ సతీరమణుండు సిరులిచ్చుఁగాక.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగాలేవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు గలవు.

తొండరడిప్పొడియాళ్వారని, భక్తాంఘ్రిరేణువని, విప్రనారాయణుఁడని పేర్కొందిన యాళ్వారి చరిత్రమిందు వర్ణితము. పశ్చిమ రంగమున వెలసిన రంగనాథస్వామి కర్పితముగా నుత్తరరంగకవిదీనిని రచించెను.

No. 1913. భద్రకాళీ కల్యాణము

BHADRAKĀLI KALYĀNAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 42. Lines, 5 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Describes the story of the marriage of Bhadrakāli and Virēsvara at Murumulḷa. The author is Peddayāmātya of Veluvali.

Beginning :

శ్రీశు బాణంబుగాఁ జేసిచేకొనిన గౌ
రీశు మురుముల్ల వీరేశుఁ దలఁతుఁ.
అంతంతకు నుజాలసంతోషమువహించి
దంతిముఖుఁడగు నేకదంతు మదిఁ దలఁతుఁ.
సరవి బ్రహ్మేంద్రాది సురలు సన్నుతినేయ
వరము లొసగిన మంచుగిరి కూఁతుఁదలఁతుఁ.

* * * *

జంపె.

పొడలుచక్కని మేలు పుట్టంబు ధరియించి
తొడరు మదనవిభూతి యొడలెల్ల నించి

కడిమి మెఱయను బన్నగము శిరంబున జుట్టి
చిడిపిపాములనెల్లఁ జేకట్టుకట్టి
వెడఁదపాములఁ బెనుపివేసి జందెములుగను
కడఁగి సర్వేశ్వరుఁడు కంధరంబునను
మిన్నేఱుమకుటమున వన్నెమీఱఁగఁ గప్పి
యున్నతంబుగఁ జంద్రు నుంచె మకుటమున
చెలువుమీఱఁగ నిట్లు సింగారము వహించె
మలహరుఁడు బ్రహ్మాండముల వారు మెచ్చ.

End :

తనరంగ నరులు కీర్తనలిట్లు సేయ – ఘనుఁడు శంభుఁడు భద్రకాళియుఁదాను
సమితహూకట్నంబు లగ్గిరిచేతఁ – గొమరొప్పఁగా నందుకొని సంభ్రమమునఁ
కైలాసమున కేఁగి కడు సుఖంబున్న – వేళభక్తులు చాల విన్నవించఁగను
మురుముళ్ల యనుపురం బునకు వేంచేసి – యిరవుగా భద్రకాళీశ్వరితోను
సల్లాపములఁ బ్రొద్దు జరుపుచు జనులు – యుల్లంబు చల్లఁగా నొదువఁ బ్రోవుచును
ఋషభవాహనుఁడుండె.

*   *   *   *

కళ్యాణియా భద్ర కాళికా దేవి – కళ్యాణమిర వొప్పఁగా విరచించె
బెంపొంద వెలువలి పెద్దయామాత్యుఁ – డింపుగా నీకథ యెవ్వరైనగాని
వినిన వ్రాసిన జదివిననిచ్చువారి – కెనయంగ వీరేశుఁడీప్సితార్థములు.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

ఈ గౌరీకళ్యాణం వెల్లా నాగన్నగారి ప్రతిక్రమానను పైండిముక్కుల పుల్లయ్య మాదేటి సర్వేశలింగంకు సంపూర్ణంగా వ్రాసియిచ్చెను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. తొలిమూఁడాకులలో శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

మురుముళ్ల పురమున వెలసిన భద్రకాళీ వీరేశ్వరదేవుల కళ్యాణకథయిది. గ్రంథకర్త వెలువలి పెద్దయామాత్యుఁడు.

No. 1914. భల్లాణ చరిత్ర.

BHALLĀṆA CARITRA.

Substance, palm-leaf. Size, 11 × 1⅞ inches. Pages, 76 Lines. 6 on a page. Character, Telugu. Condition, injured and worm eaten. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

The story herein is the same as that described under No. 1915 ante. The author Jakkanna Sambayya has dedicated the work to God Guhēśvara.

Beginning :

క. శ్రీగురుదేవు గుహేశ్వర వాగీశ్వర కమలనేత్ర వాసవవరదున్
భోగివిభూషణుఁ గొలిచెద భీగరిమ వచింతు దేవ దేవుని ప్రీతిన్.

శా. ఓగౌరీపతి యో పురాంతక శివా యో భర్గ యోశాశ్వతా
యో గంగాధర యో లలాటనయనా యోచంద్ర చూడామణీ
యోగో రాడ్ధ్వజ యో సురేంద్రవినుతా యోసర్వ భూతాధిపా
వేగ న్నామది నోలలాడవె దయ న్వీక్షించవే వేఁడెదన్ .

త్రిభంగులు.

గిరికావాహన మెక్కి గిరికన్య ప్రోల, ముద్దు - పరుగులిడు గణాధిపతికీ జే జే !
గుజ్జురూపముతోడ గజ్జెలందెలు ప్రోయ - బొజ్జదిప్పుచు నాడు రజ్జుకు జే జే
మింటఁ జంద్రుని జాఘుంటగాఁ జేసిన - రెయింటికొమ్ముగణాధిపతికి జే జే !

*　　　*　　　*　　　*

రామ ఖిల్లి.

మిండాజంగమ లింగమూర్తీ ! యిది - మేరగాదువినుమీకుపకీర్తి !
ధనధాన్యములనిత్తునయ్యా, నీకు - ఘనవాహనాభరణ గంధ ప్రసూనా
కనకాంబరములిత్తునయ్యా అయ్యా - దినదినమును పళ్లు దెప్పింతునయ్యా॥మిం॥
మళ్లూ మాన్యాలిత్తునయ్యా, పెళ్లి - పెళ్లికి నిశ్చింతు పిన్నటంకంబు
ఇళ్లు గట్టించెదనయ్యా, నూరి - కళ్లకింపుగమేడ గట్టింతునయ్యా ॥మిం॥
మంచి మఠాలు గట్టింతు, నీకు - మంగళ ద్రవ్య సామగ్రి దెప్పింతు.

*　　　*　　　*　　　*

జో జో చిదానంద జోచిన్మయాంగా
జో జో భవాధీశ జో సుప్రకాశా ॥జో జో॥
జో జో గణాధ్యక్ష జో గరళభక్షా
జో జో పరంధామ జో దివ్యనామా ॥జో జో॥
సరవితో నిప్పునను జదలంటునట్లు - కరమొప్పు ఘనషడ్వికారములు లేకా
పరమపురుషుఁడవైన ప్రభులింగ మూర్తీ - చిరచిన్మద చిత్కళా పూర్తి !

End :

ద్విపద॥ శ్రీకరంబైనట్టి శ్రీవీరశైవ - ప్రాకట మతధర్మ పారీణమతుఁడు
ధరగుహేశ్వరలింగ వరకృపాలబ్ధ - ఖగమూర్ధ శివకవిత్వ ప్రభాన్వితుఁడు
శ్రీగురుబోధ విశేషశోభితుఁడు - నాగమనిగమోక్తి నభిరమ్యమైన

యనయంబుయోగ విద్యాభ్యాసరతుండు ఘననేతి నేతివాక్యస్ఫూర్తియుతుండు
ఘనసచ్చిదానంద కలితాత్మరతుండు - బనిగొని శివనామ పఠనాభిరతుండు
వలనొప్పి బుక్కమ వంశ వర్ధనుండు - నలువొందు సాంబయ్య నామధేయుండ
భయభక్తితో నిట్లు భల్లాణ చరిత - నయమొప్ప యక్షగానంబు చేసితిని
జక్షుశ్రవాభరణు చంద్రకిరీటు - అక్షయుఁడగు నీకు అర్పితంబుగను

* * * *

ప్రమథులు శివుఁడును బార్వతీసతియు - గ్రమమొప్పఁ గలయంత కాలమీకృతియు
మహితచిదానంద మహిమచేఁదనరి - స్థిరముగా ధరను వర్ధిల్లును గాత॥

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

"అంగిరసనామ సంవత్సర మార్గశిర శు 10 ఆదివారం వరకు ప్రతినున్నా ప్రమాణ భల్లాణ చారిత్ర యక్షగానం మాజేటి సర్వేశలింగం వ్రాసుకొనెను."

(వి-వి.)—

సంగ్రహము వ్రాత తిన్ననిదే కాని నిర్దుష్టముకాదు. శైథిల్యము గ్రంధపాతములు లేవు.

ఇది నె 1915 రున వర్ణితముగుదానిఁ బోలినదే. కథ యందలిదే కాని రచనము వేఱు, గ్రంథకర్త బుక్కమ సాంబయ్య. ఆతఁడీకృతిని గుహేశ్వరస్వామి కర్పించినాఁడు. ఇది మంచిరచనారీతిగల యక్షగానము

No. 1915. భల్లాణ నాటకము.

BHALLĀNA NATAKAMU.

Substance, palm leaf. Size, 16⅝ × 1¼ inches. Pages, 75 Lines 5 and 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearcnce old. Mode of writing, not bad and not free from mistakes.

Complete.

The story of Bhallāna a great devotee of Siva is described in this Alapaka Peddi, who was a disciple of Sivanjanaswami, a Saiva by religion and a potter by caste is the author. The work has been dedicated to God Bilvesvara. Kokilamba is the favourite goddess of the author.

Beginning:

క. శ్రీగురుకృప వెలయఁగ వే - దాగమయుతమైన శివకథామధురోక్తుల్
గాఁగ రచింపఁగ బూనెద - రాగరసంబుగ భల్లాణ రాయని చరితన్.

* * * *

ద్విపద॥ శ్రీపార్వతీశు దర్శించి సేవించి - నాపాలి శ్రీగణనాథుఁబూజించి
శరజన్ముఁ బ్రార్థించి సద్భక్తిగాంచి - వరదుఁడౌ మాధవు వర్ణించి మించి

భారతినర్చించి పరగఁ గీర్తించి - యారూఢి సత్కవులను నుతియించి
కులదేవతయిన యా కోకిలాంబకును - వలనొప్ప మ్రొక్కి యా వరముగైకొని
బరవసంబుగఁబూని భావంబులోనఁ - బరగంగనాబిల్వ పతికంకితముగ [యా
సరసమౌ భల్లాణచరిత నాటకము - వెలయింతుఁ దత్కథా విధమెట్టిదనిన.

End:

ద్విపద॥ భల్లాణ మెచ్చితి భళిరనీవలెను - నిల్లాలినిటులిచ్చు టెవ్వరీభువిని
అనిమదిఁ గొదవగా ననుమానపడకు - మనఘాత్మ మాతల్లి యాచల్లమయును
నీకును గులసతి నేను మీసుతుఁడ - మీకు నే నిఁక మోక్ష మిచ్చుచేతెస్న
ఆయున మీభక్తినే నరసితి నిఘడు - జయముగైకొంటివీ జగతిలో నీవు
ఆలోకమునఁ బ్రమ థాదులలోను - మేలునీవనిపట్టు మిచ్చితి నిదిగో
సతులిద్దరును నీవు సరివిమానముల - చతురత నెక్కించి చేరిరమ్మనుచు
బసవ వాహన మెక్కి పార్వతీశ్వరుఁడు - అసమానుఁడై రజితాద్రిఁగొల్వుండ
హరియు బ్రహ్మయు నింద్రుఁడందు సేవింప - గరుడ కిన్నర యక్షఖచరులుగొలువ
సుర లాలవట్టము ల్సముఖులై పట్టఁ - బరగ భల్లాణుఁడు ప్రమదుఁడైయొప్ప.

Colophon:

అని సూతముని మౌనులకు బల్కె ననుచు - విని కోకిలాంబికా విభుశంభు పేర
గనకబిల్వార్చిత కామేశు పేర - ననుఁ బ్రోచు నావైద్య నాథుని పేర
బరగు నలంకార భావమీ చరిత - వెలయొప్ప వ్రాసిన వినినఁ జదివిన
నీశుఁడిచ్చును జాల నీప్సితార్థములు - వాసిఁ బుత్రులు పౌత్ర వరులు సంపదలు
పొందుదు రనితన బుద్ధిఁజింతించి - ముందుగా సద్గురుమూర్తియైనట్టి
సంతోష శివజ్ఞాన స్వామిని మదిని - సంతతముఁ దలంచు సద్భక్తిపరుఁడు
అంగలింగాంగ శివాచార ధరుఁడు - జంగమ తీర్థ ప్రసాద సేవకుఁడు
శాలివాహన వంశ చరితుఁడీ భువిని - అలపాకను నూర సమరిన పెద్దు
పెద్దన లింగమాం బికసుతుం డయిన - వైద్దెప్ప పాపాంబ వరపుత్రు పెద్దు
లలితమై తనరు భల్లాణుని చరిత - వెలయు నాటకముగా వినిపించిదీని
సుకవు లెల్లనువిని సొంపొంది ధరను - బ్రకటింపు డాచంద్ర పరిపాలనముగ.

మంగళ హారతి.

మంగళం జగదేక మాతకును మంగళం - మంగళం బిల్వవన మందిరకును
మంగళం బాలేందు మౌళికిని మంగళం - మంగళం కామేశు నంగనకును
జయ మంగళం నిత్య శుభ మంగళం.

గ్రంథాంతమందీ వ్రాంత గలదు:—

"విరోధినామ సంవత్సర ఆశ్వీజ శు 10 ఆదివారం ఈ భల్లాణ నాటకం పుదుచేరిలో మాజెటి సర్వేశలింగం వ్రాసుకొనును"

“ ధాతువునామ సం॥ కార్తికీ నెల 21 తేది బుధవారం పర్వకాలం గ్రహణం పుణ్యకాలం వుదయమయిన పన్నెండు ఘడియలనరమీఁద వుదుచేరిలో ప్రాంసుకో॰ చేసినది. ”

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

భల్లాణుఁడను శివభక్తునికథ యిందు వర్ణితము. భల్లాణ చరిత్రము ద్విపద కావ్యము నె. 1165 రున వర్ణితమైనది. సంతోష శివజ్ఞానస్వామి శిష్యుఁడును, వీరశైవుఁడును, కుమ్మరి కులమువాఁడును నగు ఆలపాక పెద్ది యేతద్గ్రంథకర్త. ఈ గ్రంథము బిల్వేశ్వర దేవునకు సమర్పితమైనది. కోకిలాంబ గ్రంథకర్త కిష్టదేవత. విశేషముల కుదాహృత గ్రంథ భాగమును జూచునది.

No. 1916. భామావేష కథ.

BHĀMĀVĒṢA KATHA.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 8\frac{5}{8}$ inches. Pages, 360. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

Similar to the work described under No. 1899 ante. The name cf the author is not found in this.

Beginning:

ఉ॥ అంజలిఁజేసి మ్రొక్కెద మదంబకు దివ్యసరోజ మాలికా
పుఁజ సుగంధగంధకచ పుష్పరస భ్రమరీ కదంబకున్
రంజిత కంఠహార నవరత్న విడంబిత వజ్రకింకిణీ
మంజుల మేఘలావలయ మధ్యజ్జనితంబకు శారదాంబకున్ ॥

దరువు॥ వెలయ కన్నులచీకటి బాయుచెన్నాడు వెన్నెలారో
ఆ ! అజుడు నన్ను కారుణించ్చుచెన్నాడో వెన్నెలారో ॥

శా॥ రావే మాధవి రావే కుందరదనా రావె సరోజాన నా
జీవా తక్కకు మాయలాడి వినవేయోయక్క ప్రాణేశ్వరుం
డీవేళే చెలిగూడెనో యెవతె కోర్కెల్దీరెనో తెలియదా
నీ వెంధైనను వానిఁజూపవు గదా నీరే(జ) పత్రేక్షణా ॥

క॥ వినవమ్మ యేను జెప్పెద ఘనముగ శ్రీకృష్ణమాయె కాంతుని కొరకై
చనిబూని వెతుక వచ్చితి అనువందగ సత్యభామ యందురె నన్నున్ ॥

End:

సీ॥ తొడలపై నిన్నెలుంబడిసేయు రుక్మిణీ-రమణికి మ్రొక్కరా కమలనాభ
దక్కి చెక్కుల............మిత్ర-విందకు మ్రొక్కరా సుందరాంగ
బిగువు కౌంగిటిలోన సొగసు గుల్కెడు నీసు-దంతకు మ్రొక్కరా సుందరాంగ
అత్తయై చను మొనలొత్తి ముద్దాడునీ-రాధకు మ్రొక్కరా మా...
నిరతమరుదుగ మరయుచు మరునికేళి-గనుఁగొని రమించు చందన గంధులెవరొ
వారి కొనరించవయ్య నీ వందనములు-పూని యెడఁబాయకుందురుగాని కృష్ణ ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది నెం 1899 రున వర్ణితమయిన గ్రంథమును బోలినది. కర్త పేరిందుఁగానరాదు. ఇందుఁ గొన్ని సంస్కృత శ్లోకములకుఁ దెలుఁగుఁటీక కూడఁగలదు.

No. 1917. భామావేష కథ.

BHĀMĀVĒṢA KATHA.

Substance, palm-leaf. Size, 17⅛ × 1⅜ inches. Pages, 51. Lines, 6 **on** a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

Same work as that described under No. 1916 ante. with some variations in reading.

(వి.వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిది గాదు. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు. 19 నుండి 24 దాక గల యాకులు వ్రాఁత లేకయున్నవి.

ఇది నెం 1916 రున వర్ణితమయినదే కాని పాఠభేదము లెడనెడ గలవు.

No. 1918. భామావేష కథ.

BHĀMĀVĒṢA KATHA.

Substance, paper. Size, 7⅞ × 6¼ inches. Pages, 23. **Lines,** 13 **on a page.** Character, Telugu. Condition, good. Appearance, old. Mode of **writing,** fair, containg full of mistakes.

Begins on fol. 132 b.

The other works herein are Bhāskaraśatakamu (with com) 1b, Candravadanā śatakamu 254 b, Sampegamanna śatakamu 267 a, Dāśarathi śatakamu 279 a.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వముద్రితే.

ఇందలి గ్రంథాంతరములివి: 1b భాస్కర శతకము (సవ్యాఖ్యము), 254 బి చంద్రవదనా శతకము, 267 ఎ సంపెగమన్న శతకము, 279 ఎ దాశరథి శతకము.

No. 1919. భామావేష కథ.

BHĀMĀVĒṢA KATHA.

Substance, palm-leaf. Size, 15⅝ × 1⅝ inches. Pages, 17. Lines, 6 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair, but full of mistakes.

Begins on fol. 1 a. The other works herein are : Rādhāvēṣa katha 10 a. Pārijātadvipada 31 a. Hindustani songs 32 a. Mūrkha Pancakamu 33 a.

Incomplete.

Similar to the works described under Nos. 1916, 1899 ante.

Beginning :

మ॥ ధరసింహాసనమై నభంబు గొడుగై తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయములెల్ల వందిగణమై బ్రహ్మాండ మాగారమై
సిరి భార్యామణియై విరించి కొడుకై శ్రీగంగ సత్పుత్రియై
వరుస న్నీ ఘనరాజసంబు నిజమై వర్ధిల్లు నారాయణా ॥

. . . .

ఉ॥ శ్రీకరలీలచే నతి విచిత్రముగా మెలుపొందునట్టుగా
చేకొని నందగోపపురి శ్రీరఘురామ కటాక్ష వీక్షచే
జోకగ గీతవాద్యముల సొంపుగ నింపుగ వంచ ఇక్కనిన్
ప్రాకటమైన నాట్యరస భావముల న్వినిపింతు వేడుకన్ ॥

గుమ్మ కాంబోది॥ త్రిపుట॥

అంబావో | భ్రమరా॥ ప॥
అంభావో | భ్రమరా | నీ పా
దాంబూజాములు గొలిచె

టఖిల లోకమూలా వా॥ రంబావో భ్రమారా॥
అంబూజా సనూరాణి
హరి రాణి గొలూవాంగ అంబావో భ్రమారా ॥
నిన్ను । తుంబురూ నారదా
దులు హెచ్చి పాడెరో ॥ యంబావో భ్రమారా ॥

End:

ద్విపద॥

. . . .

హితవతులైనట్టి యింతులలోన
సతినీకు మిక్కిలి జాణలే దొకతె
కనకాంగి యిది యిచ్చ కముగాదు వేగ
వనజాక్షుఁదోడుక వచ్చిన యపుడె
మదిలోన నీమేలు మరుజనోయమ్మ
మదినొండు దలఁపక మరిపోయిరమ్మ ॥

వ॥ అనుచు నెచ్చెలివీడు కొల్పియంత నచ్చటి చెలులతో భామ యిట్లనియె ॥

క॥ ఎఱుకతనైనను బిలుచుక సరగున రారమ్మ సరసిజాక్షుం డిపు డే
తరళాక్షి యింటఁజేరెనొ యరయఁగ విభుజాడ శకునమడుగఁగ వలయున్ ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథ పాతములు లేవు.

ఇది నె 1916, 1899 రుల వర్ణితమైన గ్రంథములవంటిదే కాని రచనము లేదు.

ఇందలి గ్రంథాంతరము వేఱు :—

10 ఎ రాధావేషకథ, 31 ఎ పారిజాత ద్విపద, 32 ఎ హిందుస్తాని పాటలు, 33 ఎ మూర్ఖ పంచకము.

No. 1920. భారతము.

BHĀRATAMU.

Substance, palm-leaf. Size, 13⅜ × 1⅜ inches. Pages, 128. Lines, 5 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, bad and not quite free from mistakes.

Incomplete.

Although this work, containing dvipadas, songs and prose passages, is included among yakṣagānās, it is not suitable for staging. The entire work should have contained the story of Bhārata Virātaparva, complete, but the portion under notice contains only up to the return of Bṛhannala with Uttara from the battle field. The name of the author is not known.

Beginning :

ద్విపద॥

. . . . . . పాలసుతులు
వనమున ద్వాదశవర్షము ల్తెలఁగి
ముగిసినంతన కదిమూడవ యేఁడు
జగతి . . . . .
. . . లందియా శమన నందనుఁడు
. . . తో గాండీవిఁ గనుఁగొని పలుకె
. . దివించు . . . .
వదలక యొక యేఁడు వర్తించు టరిది
రూఢిఁగింపు దీనికి నేది కార్యంబు
ఎఱుఁగఁ దీఱదు నాకుఁ బృ . . . .
. . . . భుజఁజూచి యాసవ్యసాచి
తనశక్తి దీపింపఁగా విన్నవించె
నాకుఁ జూడఁగ మత్స్యనగరంబు మేలు
. . . . లకను
వినయ భూషణుఁ డందు విరటుఁడున్నాఁడు
మనుజుల తారతమ్యము లాతఁ డెఱుఁగు
. . . . . . లోఁ గొంక
గుణవంతుఁడగు వానిఁ గొలిచి యుండుదము
ఉండుఁబోయే రూపముచితంబు మనకు
. . . . . . డి మారు
వెలయ నా రూపులు వి . . . . . . డుఁ
బలుమాఱు మనకైన భ్రమ పుట్టవలయు
. . . . . . నుతుఁడు
మనసులోపల శోకమగ్నుఁడై యుండె
నక్కటా ధరణి నీయంత రాజునకు
మిక్కిలి యాప . . . . . .
. . . బుదినవాలు గజవిధిగాని ?

కృపయు నీతియు వేరై కీర్తింపనేల
మన్నించ నేర్తులు మంచివాఁ . . .
. . . . ఖమిను ?

* * * *

వ॥ అని యివ్విధంబునఁ గీచకు నిర్జించి సైరంధ్రికారూపంబుతెచ్చి చూపిన నేమను చున్నది.

జంపె॥ చెప్పుదువు పలుమారు చెక్కుగద్దలనిమాట
అప్పుడాడినమాట యిప్పుడెటు పోయెఁగా
తెలియఁ జెప్పిన వినక చలపోరితివి నీవు
తులువ తలకెక్కి నీవలపింత చేసెఁగా
నిదురకంటికి రాక నేఁడెంత బడలితివో
నిదురఁబో యిcకనైన నిశ్చలంబుగను,

వ॥ అని హాస్యంబుచేసి భీమునితో నేమనుచున్నది.

సింహమేనుఁగు నెక్కి చీల్చు చందమున నీ
సింహబలు నొంచితివి చిటుకుమన కుండఁగా
ఆ వేళ నాకోప మార్చితివి యొంటిమై
నీ వేళ నీ నీచు నేవు మారిపితివి
నీకె తగునా యోర్పు నీకె తగు నీ నేర్పు
గాక యితరుల కేల గలదె యీ మహిమ ॥

వ॥ అని యివ్విధంబున ద్రుపదసుతయు ననిలతనయుండును నాటకసాల వెడలి రయ్యవసరంబున.

* * * *

End :

అంత నాయుత్తరుఁ డారథం బెక్కి
సంతసంబునఁ దన సారథితాను
పట్టిణ . . . బు బాగుగాఁ జొచ్చి
నెట్టన వీథిలో నేతెంచునపుడు
మంగళాగతులును మహావాద్యతతులు
రంగుగా రమణీయమైన . . . ముల
నరుదెంచి నృపుని శిఖాపంగమరని (?)
సారిదిఁ దమ్ములలోనఁ గూర్చుండెనప (?)

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. కన్నడపోడి గలదు. తప్పులు చాలఁ గలవు. శైథిల్యము, గ్రంథపాతములు చాల హెచ్చు.

తెలుచుగా ద్విపదలు గల్గి దరువులు మొదలగు గేయమును, వచనమును గలసి యున్న యీ రచనము యక్షగాన మనఁదగినదే కాని ప్రదర్శనార్థముగా నున్నట్లు దోఁపదు. ఇందు విరాటపర్వ కథ యెల్లఁగూర్పఁబడియుండవచ్చును గాని యిక్కడ బృహన్నల యుత్తరునితో యుద్ధరంగమునుండి మరలి వచ్చుటదాకఁ గలదు. గ్రంథ కర్త పేరిందుఁ గానరాదు.

No. 1921. మృత్యుంజయవిలాసము.

MṚTYUNJAYAVILĀSAMU.

Substance, paper. Size, 12½ × 7¼ inches. Pages, 163. Lines 19 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 132*a*. The other works herein are : Virasaivadiksā-bodhamu 1 *a*. Mitravindaparinayamu 17*a*. Kāmēşvaricaritra 336 *a*.

Complete.

The story of the birth of Kumāra, War God, and the events leading to it, viz., the attempt of Manmatha, God of Love, to disturb the Penance of Śiva, the destruction of Manmatha by Siva, the penance of Pārvati and her marriage with Śiva form the theme of the work. Gōgulapāti Kūrmanāthakavi is the author. He was the son of Buccanāmātya and disciple of Sri Tirumala Peddinti Sampat-kumārācārya.

Beginning :

శ్లో. శ్రీకాంతాయ వరదాయ - చిదానంద స్వరూపిణే
వందితామర బృందాయ - ముకుందాయ నమో నమః.

ద్విపద॥ శ్రీరమణీలోల శ్రితజనపాల - కారుణ్య మయ శీలకాంచనచేల
వైకుంఠవామనవారి జనాథ - నీ కంకితముగ నేనేర్చిన రీతి
మృత్యుంజయవిలాస మృదుతర కావ్య - మత్యంత భక్తితో యక్షగానంబు
రచియించి నీకు నర్పణసేయఁబూని - ప్రచురమాతత్కథా ప్రక్రియమెట్టిదనిన.

End:

ద్విపద॥ బాలేందుధారియుఁ బార్వతిఁగూడి - చాలమోదంబున సౌఖ్యంబు నొందె
నొనర నంతటఁ గుమారోదయంబయ్యె - ఘనతార కాఖ్య రాక్షసవధమయ్యె
సకల లోకంబులు సంతోషమంది - ప్రకటన కళ్యాణపారంపర్యముగను
విజయనగరిని శ్రీ వేంకటేశ్వరుల - బుజగతిఁగూడి సమృద్ధ భాగ్యముల

మృత్యుంజయుండన మెఱసి భక్తాళి - కత్యంతబలధాతయై చెలువొందె
శ్రీరమాపతిపేర శ్రీహరిపేర - నారాయణునిపేర నాస్వామిపేర.
నత్యంత భక్తితో నంకింతంబైన - మృత్యుంజయ విలాస మృదుల నాటకము
హరికంకితంబౌట హరకథయౌట - హరిహరదాస హృద్యంబగుచుండు
సరసతనిక్కథ చదివిన విన్న - నరులకు నిహపరానందంబు దొరకు
వరపుత్త్రపౌత్త్రాదివైభవంబలరు ధరణి నాచంద్రార్కతారకంబుగను.

Colophon :

ఇది శ్రీమన్నారాయణ చరణదాస్య పవిత్ర గోగులపాటి బుచ్చనామాత్య పుత్త్ర శ్రీ తిరుమల పెద్దింటి సంపత్కుమార వేంకటాచార్య దేశికానుగ్రహసనాథ శ్రీ కూర్మనాథ ప్రణీతంబైన మృత్యుంజయ విలాసంబను శృంగార నాటక గేయ ప్రబంధంబునందుం దృతీయోల్లాసము.

ఒకటవ, రెండవ యుల్లాసముల తుద నీక్రింది పద్యము గలదు :—

తే. పరమభక్తిని గోగులపాటి కూర్మ - మంత్రి మృత్యుంజయ విలాస మధురకావ్య
మొనరరచియింప సన్నిధినుండి వ్రాసె - ధరణి నాదుర్తి హరిహరదాసఘనుఁడు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము. గ్రంథపాతములు కొలఁదిగాఁ గలవు.

మన్మథుఁడు శివతపో భంగము సేయఁజని శివఫాలాగ్నిచే నీఱగుటయు, పార్వతి తపస్సు, పార్వతీ పరిణయము, శివునికిఁ గుమారుఁడు జనించిరక్కసుల ద్రుంచి దేవతలకు విజయము కూర్చుటయుందలి యితివృత్తము. ఇదియక్షగాన ప్రబంధములలోఁ జేరెన్నికగన్నది. శ్రీ తిరుమల పెద్దింటి సంపత్కుమారాచార్య శిష్యుఁడు బుచ్చనామాత్య పుత్త్రుడునగు గోగులపాటి కూర్మనాథకవి యేతద్గ్రంథ కర్త.

ఇందలి గ్రంథాంతరము లివి.—

1a వీరశైవ దీక్షాబోధము, 17a మిత్రవిందా పరిణయము, 33 b a కామేశ్వరీ చరిత్ర.

No. 1922. మృత్యుంజయవిలాసము.

MṚTYUNJAYAVILASAMU.

Substance, palm-leaf. Size, 16 × 1 inches. Pages, 166. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమునోలె. ఈ ప్రతికిది మాతృక.

No. 1923. మృత్యుంజయవిలాసము.

MṚTYUNJAYAVILASĀMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅜ inches. Pages, 23, Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair, but full of mistakes.

(వి-వి).—

అసమగ్రము. ప్రథమోల్లాసము మాత్రమే కలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులు చాలా గలవు. శైథిల్యము గలదు.

పూర్వమునోలె.

No. 1924 మృత్యుంజయవిలాసము.

MṚTYUNJAYAVILĀSAMU.

Substance, paper, Size, 10 × 7¼ inches. Pages, 68. Lines, 28 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి.వి.)—

అసమగ్రము. తుది పట్టు కొంత లోపించినది. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథ పాతములు చాలఁగలవు.

పూర్వము నోలె.

No. 1925. మృత్యుంజయవిలాసము.

MṚTYUNJAYAVILĀSAMU.

Substance, paper. Size, 9⅞ × 6⅛ inches. Pages, 152. Lines, 19 on a page. Character, Telugu. Condition, slightly injured and worm-eaten. Appearance, very old. Mode of writing, fair but not quite free from mistakes.

Begins on fol. 196 *a*. The other works herein are: Hariscandropākhyānamu 1 *a*. Sugrīvavijayamu 276.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు చాల హెచ్చు.

పూర్వము వోలె.

ఇందీ గ్రంథాంతరములు గలవు—

1a హరిశ్చంద్రోపాఖ్యానము. 276a సుగ్రీవ విజయము:.

No. 1926. మృత్యుంజయవిలాసము.

MṚTYUNJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1¼ inches. Pages, 53. Lines 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తృతీయోల్లాసము మాత్రమే కలదు. దానను గూడఁ దుదిపట్టు కొంత లేదు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ముఖపత్రమున నీ వ్రాఁతకలదు: "చాగఁటి సుబ్బన్న అయ్యవార్లగారు శివార్పితంగా ఇచ్చెను."

No. 1927. మృత్యుంజయవిలాసము.

MṚTYUNJAYAVILASAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1¼ inches. Pages, 166. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above. But at the end of the third ullāsa, instead of the usual colophon, the following dvipada is introduced

End;

శ్రీసింహభూధర శ్రీరామతీర్థ - భాసురస్థల ముఖ్య బహుదేశములకు
నాచార్య లుభయ వేదాంతరహస్య - ధీచతురాత్ములు తిరుమలవంశ
కలశాంబురాశిరాకా చంద్రమూర్తి - సలలిత పెద్దింటి సంపత్కుమార
శ్రీ వేంకటార్య దేశికుల శిష్యుఁడను - పావన గౌరమాంబా బుచ్చిమంత్రి
వరపుత్రుఁడను సూరవరుని పౌత్రుండ - నిరవందఁ గాశిరామేశ్వరముఖ్య
సరసదివ్యక్షేత్ర సంచారభవ్య - కరుడైన వెంకన్న కామన్నయనెడు
నను జన్మలనుగూడి యలరినవాఁడ - వనజాక్షు పదభక్తి వశుఁడైనవాఁడ
శ్రీకూర్మదాసాఖ్యఁ జెందనవాఁడ - నాకుఁదోచిన యట్లు నవ్యకావ్యంబు
రచియించి వారికర్పణ చేసినాఁడ - ప్రచుర పాండిత్య సంభావితులార
గురుతర సత్కావ్యవిదులార - స్థిరతర వేదాంత దేశికులార
సరసత సుగుణలేశంబిందునెంచి - కరుణచే నానందకరులు గావలయు.

గ్రంథాంతమందీ వ్రాఁత గలదు :—

"వ్యయ సంవత్సర ఆశ్వీజ శు ౨౨ జయ వారం సర్కా విన్నకోట నరసింహులు వ్రాసి మాజేటి సర్వేశ లింగానకు ఇచ్చినాడు."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ఇది పూర్వవర్ణితమే.

కాని యిందు తృతీయోల్లాసాంతమున గద్యమునకు బదులుగా నిందు చాటువృత్త మగు ద్విపదము గలదు.

No. 1928. మైరావణచరిత్ర.

MAIRĀVAṆACARITRA.

Substance, palm-leaf. Size, 9¾ × 1¼ inches. Pages, 102. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete, but wants preface.

The story in this is the same as that described under No. 650 ante, viz., the victory of Hanuman over Mairāvana ; the name of the author is not known.

Beginning :

ద్విపద॥ శ్రీకరహృదయేశ శ్రితమనోల్లాస - వైకుంఠనాయక వైభవాకార
. . . . - ఈ ధరలోపలనే రీతి మీరు
ఎంత రక్షించితిరినకులాధీశ - . . . .
అని సన్నుతించిన నామానినాథుఁ - గనుఁగొని శ్రీరామఘనుఁడిట్లనియె.

క. మునినాథకుంభ సంభవ - యనిశము మాకష్టమెంత యాదట నెన్నన్
హనుమంతుని కష్టములో - నణుమాత్రము నేయఁగలరె యజహరులైనన్.

* * * *

ద్విపద॥ అనవిని మునినాథుఁ డారామవిభునిఁ - గనుఁగొని వినయోక్తి గ్రమ్మ నిట్లనియె.

వ. . . . . . ఈ మహాబలుండు మీ యెరుకమీఁదఁ జేసిన కార్యంబులకు మీరింత సంతోషించితిరి . . . . హనుమంతుండు మీరెఱుంగని మహాకార్యంబు నిర్వహించె.

* * * *

ద్విపద॥ పాతాళ హోమంబు భగ్నమౌనాటి - రాతిరి కపులతో రఘురామమీరు
పవళించియున్నారు పరమాత్మ రామ - భవనమోహనరామ పావనరామ.

. . . .

ద్విపద॥ అని యిట్లు చింతించి యారావణుండు - మనసులోపల నొక్కమాటదలపోసి
మై రావణునితోటి మా వార్తలన్ని - యారూఢి వినుపించి యాదైత్యవరునిఁ
దోడుకరమ్మన్న సంతోషించిపోయి - తోడుకవచ్చిరి వేగఁ దొడరి దానవుని
. . . .

End :

ద్విపద॥ . . . . రామునిరాజ్య భారంబులన్నియును
వేమరు తెల్పెదవిను ధర్మతనయ . . . .
మిక్కిలి శ్రీరాము మేదినిమీఁద నిక్కాగాఁ గలరయ్య యీ రీతివారు
ధనధాన్యములచేత దనిసి సంపదల॥

గ్రంథాంతమందీ వ్రాతగలదు : —

“ సర్వజిత్తునామ సంవత్సరము చైత్ర శు ౧ గు॥ నాంచు కురుసూరి వావంన్న వ్రాసిన మయిరావణ చరిత్ర.”

(వి. వి.)—

సమగ్రము. అవతారిక లేదు. వ్రాఁతతిన్ననిదే కాని తప్పులు చాలఁ గలవు.

మైరావణుఁడు అను రాక్షసుని హనుమంతుఁడు జయించు కథయిందు వర్ణితము. గ్రంథకర్త పేరెఱుఁగరాదు. ఇది నెం 650 రున వర్ణితమగు గ్రంథమును బోలినదే కాని యది పద్యప్రబంధము. ఇది యక్షగానము.

No. 1929. మైరావణచరిత్ర.

MAIRĀVAṆACARITRA.

Substance, palm-leaf. Size, $15\frac{1}{4} \times 1\frac{5}{8}$ inches. Pages, 65. Lines, 5 & 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు చాలఁ గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు—

"ఆంగిరస నామ సంవత్సర మార్గశిరశు . . వాసరం రోజున ఉదయమైన రెండు జాములవరకు శ్రీ జలధీశ్వరస్వామివారి కృపాకటాక్షంవల్లను మక్కపాటి అచ్చన్నగారి ప్రతిని వున్న క్రమానను ఘంటసాల సీతారాముడు మైరావణ చరిత్ర సంపూర్ణంగా వ్రాసుకొనెను."

No. 1930. భక్తాంఘ్రిరేణుచరిత్రము.

BHAKTĀNGHRIRĒNUCARITRAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{5}{8}$ inches. Pages, 50. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good, full of mistakes.

Complete.

Gives an account of a Srivaiṣṇava saint known as Tondaradippodiyālvār and Vipranarāyāna. Uttararangakavi is the author.

Beginning:

గౌ. ఆది.

జయజయ సేవక జనశుభదాయక

జయగౌరీ తనయ గణనాయకా ! జయ

సురనరవిద్యా, ధర గంధర్వకిం
పురుషోరగముఖ పూజితచరణా
కరిముఖ మౌంజీ, ధర కాంచన భా
స్వరనుషమాంచిత కరుణాభరణా ! జయ,

* * * *

అటతాళి - కాంభోది.

పడఁతియల్లదె పుష్పఁదోఁటా, వేగ
పదగదవెనమ్మి నామాటా,
మిడియొండవడదీరి నీపూటా, విశ్ర
మింతా మింపొందఁగనచోట్టా,
కలకలమను చిలుకలరవలు, శారి
కలగలగొనుచాలు కవకివలు,
వలయ క్రొవ్విరి తావులతీవలు, అం
చలు తేఁటిపాట సవసవలు.

End :

చ. క్షితివరదీనికింబసిఁడి గిన్నెయి నిచ్చిన వాఁడనేనె యీ
యతివదాజ్ఞచేఁ బొడమునచ్చర పద్యనమాలికాంశజుం
డితఁడును నేను వేడ్కకయి యిర్వురఁగూర్చితి నన్నుఁజూచిన
ట్లతులిత భక్తిఁజూచి యనిశంబుభజింపుము నాదుభక్తులన్.

* * * *

ద్విపద॥ అనిశుభస్థితికిలోకాంచిత తతికి - ఘనరమ్యమతికి నుత్తరంగపతికి
నర్పితంబుగఁ దదీయ ప్రసాదమున - సర్పిత సంగీత సాహిత్యహృద్య
తరకళా కోవిదోత్తర రంగసుకవి - ధరణిపైనాచంద్రతారార్కముగను
పరిఢవిల్ల నొనర్చె భక్తాంఘ్రిరేణు - చరితనాటక మిది చదివిన వినిన
వ్రాసిన చూచినవారలెల్లపుడు - శ్రీసతీరమణుండు సిరులిచ్చుగాత.

* * * *

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు .—

" కరసంవత్సరి మాఘ శు 5 ఆదిత్య వారం రోజుకు లక్ష్మీదేవీ సమేతా నారాయణార్పణంగా పరంగిబాబయ్య విప్రనారాయణ చరిత్ర సంపూర్ణంగా వ్రాసి సమర్పించెను. "

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథ పాత ములు లేవు.

తొండరడిప్పొడి యాళ్వారని విప్రనారాయణుఁడని ప్రసిద్ధిగన్న యాళ్వార్ల చరిత్ర మిందు వర్ణింపఁబడినది. ఉత్తర రంగ కవి గ్రంథకర్త.

No. 19311. భావనారాయణ విలాసము.

BHĀVANĀRĀYANA VILĀSAMU.

Substance, palm-leaf. Size, $8\frac{1}{4} \times 1\frac{1}{4}$. Pages, 90- Lines, 6 on a page. Character, Telugu. Condition, very injured. Appearance, old. Mode of writing, not good, but free from mistakes.

Complete.

A yakṣagana of high literary merit while describing the story of Ginni Govindudu, a great devotee brings ont tue greatness of god Bhāvanārāyana worshipped at Ponnūru in Guntur district. The author Ran͘acārya, son of Sēṣamu Çennubhaṭṭu, has not used much of indigenous composition in poetry.

Beginning :

వ. తొల్లి భావనారాయణుండు గోవిందునిచేత నుపాదితుండై పొన్నూరి పట్టణంబు కేతెంచె నదియే వివరించెద,

గీ. అలరు శ్రీకొండవీటి సీమాంతరమున - పొలుపు వాటించు నందూరి పురవరంబు
నందుఁ జెన్నొందు కించన తానువర్తి-విప్రవర్యుండు గూని గోవిందుఁడొకఁడు.

క. ఆనందూరి కులాగ్రణి - మానుగ గోవిందుఁడలరు మాన్యచరిత్రుఁడై
యా నరసింహుఁడు కరుణా - ధీనుఁడు తనమామయగుట తెల్లముగాఁగన్.

క. కారంచేటి కులాగ్రణి - వారక నరసింహుఁ డలరు వర్ధిత విహితా
చారుండై గోవిందుఁ డు - దారగతిన్ మేనయల్లుఁడై వర్తింపన్.

సీ. చక్రహస్తునికథా శ్రవణ మబ్బెడువేళ - కార్యాంతరా సక్తిగతుఁడుగాఁడు
సారసేక్షణ మహోత్సవము గాంచెడు వేళ - నతిభక్తి నచ్చోట నలరుచుండు
శ్రీనివాసునిమది ధ్యానంబు సేయుచో - నొడలుగల్గిననైన నూరకుండు
దురితభంజనుమది దూషించువారల - సాంగత్యమునకు నుత్సాహపడఁడు
అతిథులను గాంచి ప్రియమున నాదరించు - హరిపదంబు పరంబుగా నరయనేర్చు
సతత ధర్మకథా గోష్ఠిసలుప గలఁడు - విందులకు విందు గూని గోవిందుఁడతఁడు.

*   *   *   *

సీ. ఆలనాఁడు మామ కన్యక నిత్తునని పల్కె - వెరవుదప్పెఁగదయ్య విశ్వనాథ!
నరసింహుఁడలనాఁడు నమ్మఁబల్కినమాట - తొలఁగఁద్రోచెఁగదమ్మ తుంగభద్ర!
మొదలఁ జేసిన బాస తుదిఁగాన రాదయ్యె - వీనులారవినుండు వెలఁగులార
మున్ను మాతుల సూక్తి విన్నారుగద నేఁడు - తప్పెఁగా పంచభూతంబులార
పేరులేక మిగులఁ బెరిగిన తరులార - భావదేవగృహనివాసులార
ద్వారపాలురార ధర్మదేవతలార - శాల్యుఁడనుచు దెసలు కలయఁజూచి.

End :

సీ. ఒక విల్లు దునిమి వేడుక రామభద్రుండు - సీతామహాదేవిఁ జెందుటరుదె
ఒక మత్స్యయంత్రంబు తెకటార్చి గాండీవి - పాంచాల పుత్త్రిఁ జేపట్టుటరుదె
ఒక నేరమిడి దానవొంచి సత్రాజిత్తు - కృష్ణుండు సత్యవరించుటరుదె
అటులుగాకుండ గోవిందుఁడాటు నెలల - కన్నసమయంబుదప్పక హరిని సాక్షి
దెచ్చెనిటు నరమాత్రుండు దేఁ దరంబె - బెండిలాడిన నిటువలె నుండవలదె.

క. ఆదట గోవిందుఁడు సుజ - నాదరుఁడై కృతవివాహుఁడై సుగుణసుఖా
మోదముల యత్తమామల - ప్రోదింగనుపట్టెహర్ష పూర్తింగీర్తిన్.

Colophon :

ఇది శ్రీమన్నంద నందన చరణారవిందద్వంద్వ నిష్యంది మరందబిందు........ మదవ దిందిందిరాయమాన మానస శేషవంశాబ్ధి సుధాకర చెన్నభట్టారక కుమార రంగాచార్య ప్రణీతంబైన భావనారాయణ విలాసంబు సంపూర్ణము.

గ్రంథాంతమందీ వ్రాఁత గలదు :—

"చిత్రభాను నామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ 14 అంగారకవారం వరకు కప్పగంతు సుబ్బా భొట్లగారికి శనగవరపు శ్రీధర రామయ్య రామార్పణంగా వ్రాసియిచ్చిన భావ నారాయణ విలాసం సంపూర్ణం."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు చాల హెచ్చుగాఁ గలవు.

గుంటూరు మండలమునఁగల పొన్నూరు గ్రామమున వెలసిన భావనారాయణ స్వామి మాహాత్మ్య ప్రతిపాదకముగా గూని గోవిందుఁడను భక్తుని కథయందు వర్ణితము. శేషము చెన్నుభట్టు కుమారుఁడైన రంగాచార్యుఁ డీ గ్రంథమును రచియించినవాఁడు. ప్రశస్త రచనముగల యీ యక్షగానమున దేశిరచన లంతగాలేవు.

———

No. 1932. రాధామాధవ విలాసము.

RĀDHĀMĀDHAVAVILĀSAMU.

Substance, paper. Size, $8\frac{5}{8} \times 6\frac{1}{4}$ inches. Pages, 31. Lines, 13 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good, but not quite free from mistakes.

Begins on Vol. 222 *a* of the M. S. described under No. 1896 ante.

Incomplete.

The story described in the Rādhāmādhavavilasamu is followed in this. The love sports of Rādhā and Mādhava are herein described. The name of the author is not found here, but it is made out that he was a native of Cīrāla in Guntur district.

Beginning :

క. శ్రీ ద్వారక నిలయుండై - యాదరమున రుక్మిణీశిఖామణితోడన్
మోదంబందెడు సిరివరు - పాదంబులకేనొనర్తుఁ బ్రణతులు నేర్పున్.

వ. అని ద్వారకా వాసుండైన శ్రీకృష్ణునకుఁ బ్రణమిల్లి కృతికధీశ్వరుండైన చీరాల గోపాలస్వామి నేమని వినుతించుచున్నాఁడు :—

*　　*　　*　　*

వ. అవి యిష్టదేవతా ప్రార్థనంబుచేసి మహాలక్ష్మినిం గొనియాడి స్వాచార్య తిరుమేను తిరువడిఘళు నుతిచేసి సుకవి వందనంబాచరించి నా రచియింపఁబూనిన శృంగార కావ్యంబును నాటకాలంకారంబును సకల జనసంతోషకరంబునైన రాధామాధవ విలాసంబను యక్షగానంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన ;

End :

చిఱుత పాదములవని మెల్లన చేర్చి నడచువేళనె, చరణమరుదుగ ద్రొక్కు లేదా చెట్టుఁబట్టి నాడు నేయని యోచనేమియు నేడు గలదా మనసులో, కోడిగముగాదరయ చెప్పుడు గుణవిశాలా !

జంపె.

అదిగాక గురుపత్నియగు తారమరుకేళి
గదియడే సోముఁడని వాదనగ వలెనో,
అసురగురు పుత్త్రియగు నలదేవయానొక
వసుధేశుడు యయాతి వరియించలేదో
మనకేమిటికి యింత యనుమానమొందుటకు
చనియేమి నా పలుకు పాటించవయ్యా !

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతమంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాత ములు లేవు.

రాధామాధవ విలాస ప్రబంధధోరణి నీ యక్షగానము గలదు. ఇందు రాధా మాధవుల శృంగారవిహారములు వర్ణితములు. గ్రంథకర్త పేరిందుఁగానరాదు. కాని యాతఁడు గుంటూరు మండలమున సముద్రతీరమందున్న చీరాల యూరివాడని తెలియ నగును.

ఇందలి గ్రంథాంతరములకు నె 1896 రు చూచునది.

No. 1933. రాధా వేషకథ.

RĀDHĀVĒṢAKATHA.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 42. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 10 *a*. The other works heren are :—Bhāmavēṣakatha 1 *a*. Pārijata dvipada 31 *a*. Hindustani songs etc. 32 *a*.

Complete.

The love of Sri Krisṇa and Rādhā, in their separation is described in this. It is similar to the work described under No. 1936 ante.

Beginning :

ముఖారి॥ అటతాళ॥

మానరా సింహునకూ జయా
మంగళం జయ మంగళం॥ ప॥
మనసాతీతా రంహునకూ
మర్దితా దురంహునాకూ
మా నారాసింహునకూ జాయా
మంగళం శుభ మంగళం॥

* * * *

అనుపమోల్లాసూనాకూ
అంతర్వేది వాసునాకూ
ఘనచిద్విలాసూనాకూ
కాంచనా వాసూనాకూ

* * * *

ద్విపద.

నాపేరు రాధిక నావిభుఁడైన - గోపాలకృష్ణుండు కొమ్మరో నన్నుఁ
గొలఁదిమీఱినకూర్మిఁ గూడి జవ్వనపుఁ - గొలఁకుల విహరించి కూటమిమించి
తనివిదీఱను మానధనమెల్లఁగొల్ల - గొనిపోయి యే యింతిఁగూడెనో కాని
రాఁడాయె నెటువంటి రాతిరో నిమిష - మేఁడాయె నీజాలినేమిటఁగడతు
వానిఁజూచిన యిందువదనకెందైన - రానీయమనసౌనె రామరోయన్న॥

*　*　*　*

హాయిరి - అటతాళ.

కన్నె రావి కొమ్మక్రిందా - సన్న నూదులు నేదంచాగా
సన్న చేసి నున్నా మడిగేళ్ళు - గోపాలరాయా సన్న నేమంగా చిన్నా దానారా॥
రాతిరి నీవు వస్తానంటె - నీతితోడా నేనుండాగా
రాతిరి నీవు రాకపోతివి - గోపాలరాయా రాతిరీశివరాతియేరా॥
పంచదారావంటి యీ - మించు తేనియ మంచుగురియ
మంచు నాగుబ్బాలు దడిసెరా - గోపాలరాయా యెంచరాని మోహమాయెరా॥
వంచనా మాటలాభ్రమా - యించకాయిఁకనైన గారా
వించరా రతులా కౌఁగిటిలో - గోపాలరాయా మంచమెక్కదావూ వేలంరా॥

రేగుప్తి - ఏకతాళ.

కలికి నీ పలుకుముద్దు గులికెనిదేమి
హేతందనానా తందనానా హేతందనానా॥

*　*　*　*

శంకరాభరణం-ఆది.

సద్దు సేయకే యికనైన నా
వద్దరాయకే॥ ప॥
ముద్దులాడి నీ చక్కెర మోవియాన నీవె
యే ప్రొద్దొద్దు వాక్కొక్కవింత
సుద్దిమించకే మన
యిద్దారిసందానా పోదరిమెంత లేదుపోవే
యీ సుద్దులాకేమి నన్నా నీ సొమ్ముచేసికోవె॥ సద్దు సేయకే॥
మేలువాఁడనే మోహాంబుధిఁ దేలినాఁడనే
యీ జాలమేలనే నీతోటిదె జోలివాఁడనే
మది జాలిమీఱెనే మీఱినవెతలే లీలఁదీఱునే
కంత మేలవాలునే యీలాగైతే తాళఁజాలనే॥

Colophon :

నాలుగు స్త్రీ వేషములు కృష్ణవేషము జలక్రీడలు కూడా వ్రాఁత పుటలిరువై యొక్కటి.

(వి-వి.)

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు రాధాకృష్ణుల విప్రలంభ శృంగారమందు వర్ణితము. మఱియు శ్రీ కృష్ణుని యితర భార్యలకును నిందుఁ బ్రవేశము గలదు. ఇందుఁ గొన్ని కృష్ణస్తుతి శ్లోకము లర్థసహితముగాఁ గలవు. ఇది నె 1934 రును బోలినదే గాని వేఱురచనము.

ఇందీ గ్రంథాంతరములు గలవు :—

1*a* భామ వేష కథ, 31*a* పారిజాత ద్విపద, 32*a* హిందుస్తాని పాటలు వగైరా.

No. 1934. రాధావేషకథ.

RADHAVĒSAKATHA.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 7. Lines, 5 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 31 a. The other works herein are Kṛisṇavēsakatha 1a, Pārijātaharanamu 35a, Kālingamardanamu 45a.

Incomplete.

A portion relating to the character of Rādha, found in Bhāgavatayaksṣganamu. The name of the author is not known.

Beginning :

. . . . . ద్దుకృష్ణుఁడు
అల్లుఁడాయెను సుమ్మీ అరవిందనయన
పల్లవాధరివాని బాల్యంబునందు
చక్కనివాఁడని చాల మోహించి
మక్కువతోఁ డుత మమత రెట్టించి
. . . . పొలుపైన పొదరిండ్లయందు
కలయుచు మెలఁగుచుఁ గళలచే మున్ను
కామించి నన్నేలెఁ గలికి కృష్ణుండు
* * * *
మాధవుఁడుండఁగా మగువ వచ్చితిని
రాధికయందురే రమణి నా పేరు.

వ. ఓశమ్మా మాధవీ.

క. సిరికిరముగ శ్రీ కృష్ణుఁడు - కరమరుమగ నన్ను నేలి కాంతలకడకుక్
జరిగినవానిటుచూపుడి - సరసతొ నా పేరు రాధ సకియరొ వినవే!

(తెరవిడుచుట.)

గోపాలకృష్ణుని గంటిరా మీవాడలోను
గోపాలకృష్ణుని గంటిరా!
గోపాలకృష్ణుని వాడరేపల్లె తన యాదునాపాటి
చెలులనేలు భూపాలుడు రాడాయె చిన్ని గోపాల!
ములనూలిగజ్జెలు మెడను పులిగోరు పతకముమెఱయ
చెలువైన నల్లాని మేనిచాయల వొయ్యారి చిన్ని గోపాల॥

End:

కం. కీరావారములాకడు - ఘోరముగా బాధచేసి పోరెడఁగానే
సారెకుఁ దలఁకుచు నా మది - ఓ రమణీ నిమిషమింక నోరువలేనే.

ఓ యమ్మా నే నోర్వలేనమ్మా
ఓర్వలేనమ్మా సారెకుఁ జెలఁగి
కీరవారము నాతో పోరుచేసె నింక
ఓరువలేనే ఓ యమ్మా నే॥

క. కుమ్మని చిలుకతురంగుడు - యెమ్మెతుగాజంగి నైజ యెదపై మోదెక్
అమ్మోయదమ్మునఁ గ్రుమ్మిన తాలుడు - రమ్మా యని పిలువరమ్మ రాకేందువదనా.

చెలువుఁడు రాకయుండుట కదనా
కోకిలబలములు కేకిరవంబులు
జోకిన చెవులకు ములుకులై తోచెను
రాకేందువదనా॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. ఇందీ యితర గ్రంథములుగలవు. 1 a కృష్ణవేషకథ, 35 a పారిజాతహరణము, 45 a కాళింగమర్దనము.

భాగవతయక్షగానకథలో రాధావేషకథ యిది. కర్త పేరెఱుఁగరాదు.

No. 1935. రుక్మాంగదనాటకము.

RUKMĀṄGADANĀṬAKAMU.

Substance, palm-leaf. Size, 11½ × 1⅝ inches. Pages, 20. Lines 5 to 8 on a page. **Character, Telugu.** Condition, much injured. Appearance, very old. Mode of writing, very bad, full of mistakes.

Incomplete.

Describes the well known story of Rukmāngada and greatness of the religious observance of fasting on Ēkādasi i.e., the eleventh day in a fortnight in every lunar month. The name of the author is not known.

Beginning :

చెంగావి దుప్పటిమేను చెన్నుమీఱంగ గట్టి
బంగారు బెత్తములచేత బాగుగాఁ బూని
శృంగారశేఖర రుక్మాంగదుని వాకిటి
కటికచెన్నుఁడు వెడలెను, సభకడకు॥

వ. ఈ విధంబున కటికవచ్చి సభలో నేమనుచున్నాఁడు.

End :

వ. ఈ విధంబున మృగాదులు పయిరులను చెఱుపఁగా కాపులు రాజువద్దికివచ్చే మార్గం బెట్టువలెను.

ఒపలేక కోలలూనుక
వెఱ్ఱివెఱ్ఱిచూపులతో గూని వీపులతోను
తోపులు పడుకొంటు
త్రోపులాడి కాపులువచ్చిరి భూపాలు కడకు॥

(వి.వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది గాదు. తప్పులు గలవు. శైథిల్యము కాలఁ గలదు. గ్రంథపాతములు గలవు.

ఏకాదశీ వ్రతమాహాత్మ్య ప్రతిపాదకమయిన రుక్మాంగదునికథ యిందు వర్ణితము. ఇది ఆర్. నెం 205 రున వర్ణితమగు గ్రంథమును బోలినది. గ్రంథకర్త పేరిందుఁ గానరాదు.

No. 1936. రుక్మిణీవేషకథ.

RUKMINĪVĒSAKATHA.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 18. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, much injured and worm eaten. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 1a. The other works herein are Jalakrīda 9b. Savatulakayyamu 15a.

Complete.

The feelings of Rukmiṇi in separation from her lord, are herein described. Many of the verses in this are taken from Bhāgavata. The name of the author is not found in this.

Beginning :

అరేరామా గోవిందా రామకృష్ణా గోవిందా

శ్లో॥ వేణీమూలే విరచిత ఘనశ్యామపింఛావచూడో
విద్యుల్లేఖావలయితయివస్నిగ్ధపీతాంబరేణ
మామాలింగౕ మరకతమణిస్తంభగంభీరబాహుః
స్వప్నేదృష్ట స్తరుణతులసీభూషణో నీలమేఘః.

వ. ఆ కామధేనువా ! ఆ కల్పవృక్షమా ! ఆ చింతామణి, ఆ పరసవేది ! హరి నారాయణ గోవిందా !

* * * *

పిడికిట తెల్లని ఆకులు పట్టుకొ
వెలయపోక ముడి వేలనె చుట్టి
నడుము బెళుకగా అడుగులు తడబడి
కూడ నెడఁ దిరుగుచు నొందు జోడూవే
ఓమందయానా ! వోరాధా !

* * * *

దేవకి మాయత్త వసుదేవు మామ
బావ బలభద్రుండు భద్ర నా సవతి
రేవతి యేరాలు లేమరో వినవె
సాత్యకి నా మఱంది సరసీరుహాక్షి
గోపాలకృష్ణుండు కొమ్మ నా విభుఁడు
నా పేరు అడిగితివి నాతిరో వినవె
నాపేరు రుక్మిణి నలినాయతాక్షి !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇందు రుక్మిణీ విప్రలంభము వర్ణితము. ఇందలి పద్యము లనేకములు భాగవతాదుల నుండి గ్రహింపఁబడినవి. దీని కర్త పేరిందుఁ గానరాదు.

ఇందీ గ్రంథాంతరములు గలవు. 9b జలక్రీడ, 15a సవతులకయ్యము.

No. 1937. రుక్మిణీవేషకథ.

RUKMINĪVESAKATHA.

Substance, palm-leaf. Size, 1⅛ × 1⅜ inches. Pages, 16. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing fair but full of mistakes.

Begins on fol. 1a. The other works herein are Savatulakayyamu 8a, Jalakrīda 8 b, Ērukalavēśakatha 31a.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. క్రొంత తిన్ననిది గాదు. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

ఇందు గ్రంథాంతరములు గలవు. 8b జలక్రీడ, 8 a సవతులకయ్యము, 31a ఎఱుకులవేషకథ.

No. 1938. లక్ష్మణప్రాణరక్షణము.

LAKṢMANAPRAṆARAKṢAṆAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 40. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Complete.

The story of Hanuman getting the Sanjīvini mountain to bring Lakṣmana back to life, is described in this. Lingakavi, son of Prōlanārya is the author, and the work is dedicated to Gopalaswami at Pavanipuram.

Beginning :

క. శ్రీ గౌరీశునిఁ గొలిచియు - వాగీశు నుతించి శ్రీనివాసునిఁ దలఁచెన్
నాగేంద్రముఖుని వేడుక - ధీగౌరవకవులఁ బ్రస్తుతించుట వేడ్కన్.

వ. అని కృతీశ్వరుండగు పవని గోపాలస్వామి నేమని కీర్తింపుచున్నాఁడు.

జంపె. నరసురార్చనలోల నక్తంచరాఖిల
పరహితార్థసుశీల పవనిగోపాల.

* * * *

వ. అని యద్దేవున కంకితంబుగా నా యొనర్పంబూనిన లక్ష్మణప్రాణసంరక్షణంజను యక్షగానంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

ద్వి॥ శ్రీరామచంద్రుండు శ్రితపారిజాత
తారకబ్రహ్మమంత్రాధిదైవంబు
కార్యార్థమై మేటికరుణ వినుతుఁడు
పర్యాయమున ద్రోణ పర్వతంబునకు
పురములు దేశముల్ పుణ్యతీర్థములు॥

End :

ద్వి॥ అని కృపారసమూ_ర్తి యఖిలసమర్థ
వినుతపావన జగద్విఖ్యాతు పేర
అంకితంబుగఁ బరమానందు పేర
. . శహంతుఁడగు ప్రోల నార్యతనూజ
సురుచిరబుధజస్తుతలింగధీర
విరచిత శృంగార విప్రకుతిఁ దనరు॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు చాలఁ గలవు.

లక్ష్మణప్రాణరక్షణార్థమై హనుమంతుఁడు సంజీవిని దెచ్చు కథ యిందు వర్ణితము. కవి ప్రోలనార్యుని కొడుకు లింగకవి. పవనిపురమున వెలసిన గోపాలస్వామి కిది సమర్పితము.

No. 1939. విప్రనారాయణచరిత్ర.

VIPRANĀRAYANACARITRA.

Substance, palm-leaf. Size, 17 × 1¼ inches. Pages, 46. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not bad.

Complete.

The story in this is the same as that described under No. 1930 ante. The name of the author is not found in this, but it is made out that he was a disciple of Kandāla Doḍḍayācārya.

Beginning :

ఎనసి డెబ్బదినాల్గు సింహాసనులనందఱ వన్నెగాంచిన
యభినుతుండగు దొడ్డయార్యుల వినుతి సేతున్.
పెచ్చియుండిన పరమతంబుల నెల్లఁద్రుంచి ప్రఖ్యాతివడసిన
సచ్చరిత్రుఁడు దొడ్డయార్యుల సన్నుతింతున్.

వ. అని మఱిన్ని ఘటికాద్రి నారసింహునకు షష్ఠ్యంతాలు చెప్పెనట యెటు వలెను.

అర్ధచంద్రికలు.

నలినజు చదువులు నిలిపిన హరికిన్
మూపున కుధరము మోసిన హరికిన్
అరసి హిరణ్యుని నడఁచిన హరికిన్
కరుణఁ బ్రహ్లాదునిఁ గాంచిన హరికిన్.

* * *

వ. అంకితంబుగా నా యొనర్పంబూనిన విప్రనారాయణ చరిత్రంబను యక్షగా
. ౦బునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

* * * *

ఝంపె. ఇటువంటి పెద్దలను నీలాగు వలుక నీ
కెటువచ్చెనే మనసు ఇగురాకుఁ బోఁడీ
ధరలోనఁ గలుగు మునివరులవలెఁగాద యీ
పరమపుణ్యుఁడు రంగపతి సేవకుంఘు
ఇతనిఁ జూచినఁ బాయు నెట్టిదోషములైన
నతివేడ్క సకలశాస్త్రార్థ కోవిదుఁడూ

* * * *

అయ్య మీచేత నీ నపరంజిగిన్నె మా
కియ్యమని పంపంగ నేమి యీవేళ
అల్లుఁడని నగవులకు నన్న మాటలు తనకు
నుల్లమున నెగ్గుగా నుంచుకోఁ దగునె.

* * * *

End :

ద్వి॥ అని సర్వజీవదయాపరు పేర
. . . . . కమలాక్షు పేర
వనమాలి పేర భావజు తండ్రి పేర
వనజారి పేర మందరధారు పేర
సురపోషణుని పేర సుస్థిరముగను
వలనొప్ప ఘటికాద్రి వాసుఁడైనట్టి
. . . .
అలర వాధూలగోత్రాబ్ధి చంద్రుండు
చిరకీర్తి వెలసి యాశ్రిత హితోదయుఁడు
కరుణాపయోనిధి కందాళదొడ్డ
యాచార్యులకు శిష్యుఁడైనట్టి వైష్ణ
వాచారతత్వ

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

"ఈ విప్రనారాయణచరిత్ర అహోబళం జియ్యరువారి తిరువడిగ ఆశ్రయించిన శిష్యుండు యేవూరి తిమ్మి నాయుడు వ్రానుకున్న శ్రీ కొచం శ్రియప్పతియైన శ్రీ రంగధాముని కర్పితం."

(వి-వి.)—

సమగ్రము. కాని తుది పట్టు కొంచెము కొఱఁత. వ్రాఁత తిన్ననిది. శైథిల్యము గలదు. గ్రంథపాఠములు గలవు

తొండరడిప్పొడియాళ్వారని, భక్తాంఘ్రిరేణువని నామాంతరములుగల విప్రనారాయణుఁడను నాళ్వార్ల చరిత్రమిందు వర్ణింపఁబడినది. గ్రంథకర్త పేరుగల గ్రంథభాగమిందు లోపించినది. కాని యాతఁడు కందాళ దొడ్డయాచార్యుని శిష్యుఁడని మాత్రము తెలియనగుచున్నది.

No. 1940. వీరచోడవ్వ చరిత్ర.

VĪRACŌḌAVVA CARITRA.

Substance, paper. Size 12⅝×7⅝ inches. Pages, 45. Lines, 18 & 19 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, is good but not quite free from mistakes.

Begins on fol. 364a. The other works herein are : Pāṇḍuranga-māhātmyamu 1a, Sītārāmāñjanēyasaṁvādamu 104a, Mairāvaṇa caritra 162a, Rāmastavarājamu 208a, Bhānumadvijayamu 281a, Atmānandarasamañjari (dvipada) 328a, Akkamahādēvi caritra 399a, Gurunambi caritra 418a, Vēnkaṭēśvaramahātmyamu 435a, Vēnkaṭācala-mahātmyamu 467a.

Complete.

Gives an account of Vīracōḍavva, a female devotee of Śiva. The name of the author is Gurramu Cinapotayya and he wrote it on the lines of earlier popular songs and dedicated it to God Śankarēśvara at Rompi carla. For details see the extracts below.

Beginning :

సీ. శ్రీరాగలలిత సుస్థిరభావకల్యాణ
        చరిత గౌరీప్రియ సలలితాంగ
శంకరాభరణ భుజంగనీలాంబర
        సన్నుత భైరవ జనకభర్గ
మలహర యభవరామ క్రియాన్విత దేవ
        గాంధార యక్షలోకప్రసన్న
కాంభోజ సౌరాష్ట్ర గౌళభూపాల సం
        సేవితపాద రాజీవయుగళ
యనుచు ననురాగ మతిఁగొని యాడివిబుధ
జనమహీజాత నివహవసంతుఁడగుచు
సిరులు దయసేయుచును రొంపిచెరలపురిని
నిరత శోభిల్లు శంకరేశ్వరునిఁగొలుతు.

*　　　*　　　*

వ. అని . . . . . రాచవీటి వీరభద్రుని నేమని కొనియాడుచున్నాఁడు.

*　　*　　*　　*

వ. అని సుకవీంద్రుల నేమనిపొగడుచున్నాఁడు.

అటతాళము.

ఫాలలోచనుఁగొలుచు శరణుల లీలలెల్లఁజెప్పిన
పాలకురికి సోమనాథునిఁ బ్రస్తుతింతున్.

*　　*　　*　　*

ద్విపద. అని . . . .

సకలాధిపతియైన శంకరేశ్వరుని
వరలబ్ధమునను రేవణసిద్ధగురుని
కరుణచే నెల్ల సత్కవులుగీర్తించ
వీరచోడవగారి విమలచారిత్ర
మారూఢమతిఁబూని యక్షగానంబు
గావించెదను సుధాకర మౌళివంశ
పావనోదయుఁడైన పాలాంకవిభుని
సుతుఁడు గుజ్జము గణేశునికి సౌభాగ్య
వతి సోమమాంబకు వర్ణితలీల
నుదయించువాఁడఁ గులోద్ధారుడైన
పెదకపోదయ్యకుఁ బ్రియసహోదరుఁడ
ననఘ వర్తనుఁడ రాచయ్యకగ్రజుఁడఁ
జినకపోబాఖ్యుండ శివకవీంద్రుండ
గురులింగయతిగణ గుణసౌరభంబు
లెఱిఁగించుచందంబు లెల్లనుగూర్చి
కారుణ్య నిధికి శంకరునికిఁబుణ్య
చారిత్ర యొసఁగితి సద్భక్తివినుఁడి.

*　　*　　*　　*

సీ. కైలాసగిరిమీఁదఁ గఱకంఠుడొకనాఁడు
వేడుకతో జూదమాడుచుండి
నవ్విన హిమశైలనందన వీక్షించి
యెత్తుదప్పదు నవ్వ నేటికనిన
నిందులకై కాద యేణాక్షి వినుదక్ష
వాటిలోపల సానెవారలెల్ల
బాలికామణులతోఁ బరిణయంబొనరించి
నను నల్లుఁడని కొల్వ నవ్వువచ్చె

ననియెం గేలుమొగిచి యభవ మామీఁదటఁ
బరిణయంబునకును వెలయుగల్గు
నట్టివంశమందుఁ బుట్టి మీచిత్తంబు
వచ్చినట్లు మెలఁగ నిచ్చగలదు.

వ. అని యమ్మహాదేవునికీ లెఱింగి శైల తనయ తన నిజాంశంబునఁ గన్యచోడునకు వీరచోడునకుం బుట్టించెనట . . . .

* * * *

ద్విపద. అని యిట్లు పురజను లభినుతిసేయ
ననిశంబు వీరచోడవ్వ చాళుక్య
భీమేశుకథలును బిరుదుగద్దియలు
నేమించి చదివి బన్నిష నెఱింగి
వలనొప్పనిట్టి దైవతసార్వభౌముఁ
డిలు వెల్గు తనకని యిచ్చలోనమ్మి
యతనికిఁ దనదు ప్రాయముమీఁదుకట్టి
యతిమోదముననున్న యవసరంబెఱిఁగి
వెనుపరిమదనుండు భీమేశుమీఁది
కినుకఁజోడవ్వపైఁ గెరలెనో యనఁగ
సాహసంబున నిక్షుచాప మెక్కించి
మోహనాస్త్రము నేసి ముదలకించుటయు.

* * * *

వ. ఇట్లు శోభనంబులుపాడ నత్యంత వైభవంబున నన్య చోడు అల్లుని కరణంబు లిచ్చి కూతు నొప్పగించి బంధునివహంబులతో గృహంబునకుంజనియె.

* * * *

త్రిభంగులు॥ చోడకా సానెవాడక్కై యొక్క
వేడుక కాఁడు విచ్చేసెఁ ॥ ౧ ॥
ఎమ్మెలేకావు నోమ్మెల్లఁ బెట్టు
నిమ్ములనమ్మిక లియ్యఁబూనెఁ ॥ ౨ ॥
వేవేగ భీమభావకుఁజెప్పి
నీవు నావెంట నేతేవే॥ ౩ ॥

వ. అని యిట్లు పలికిన తల్లికి నక్కలికి యేమనుచున్నది.

జంపె॥ భీమనాయకుఁడింక నామనోనాయకుఁడు
భీమనాయకులనేఁ గామింప నేరఁ ॥ ౧॥

* * * *

వ. అటుమీఁదట వీరచోడు దృఢంబుగని భీమేశ్వరుం డిచ్చలో మెచ్చి విటరూ షంబుమాని యెప్పటియట్ల వర్తింపుచుండె మఱికొన్ని దినములను వీరచోడు మంచి ముహూర్తంబున సమర్తాడిన వార్తవిని పూజారులు చెలువుగాఁ జలువ చప్పరంబుఁ బన్నియం దునిచి యుచితకృత్యంబులు నడుపు సమయంబున మునుపటి కపటంబులుడిగి బంధుజనంబులుం దల్లియు నపరిమిత సంతోషంబునఁ బరిచర్యసేయవచ్చిరంట యెటు వలెను.

*　　　*　　　*　　　*

వ. ఇట్లు హితజనంబులు దెచ్చునవి యిష్టలింగంబునకొప్పించి తనవారల కభీష్టంబు లిప్పింపం దలంచి యొప్పుగా నప్పులగంబు తన మధురాధరంబు నంగీలుకొలిపి జిహ్వా గ్రంబున రుచిగొని యా సింహమధ్యయొక్క నెచ్చెలిం జూచి మచ్చికలతో నేమను చున్నది.

తే. రావెయోచెలి మీ భీమభావగారు
ఎంతయాసించియుండునో యిందులకును
అప్పులగంబు పంపినదనుచు నిమ్ము
ఆసయెఱిఁగినదనికొని యాడుఁగాని.

*　　　*　　　*　　　*

ద్విపద. అనియిట్లునెచ్చెలి యాడు వాక్యములు
విని భీమలింగంబు వికవికనగుచు
వీరచోడవగారి వీరశైవ ప్ర
చారంబు భువిఁబ్రకాశంబుసేయంగఁ
దలఁపుచుఁదలుపు చెంతకుఁజేరి హస్త
జలజాతములువాని సందుగాఁజూఁపి
కోరగ్గైకొని వట్టు గుజగుజల్మాని
యారగించుచుఁజాల నాలసించుటయు
మరఁదలు తలుపుల మాటుగాఁజూచి
కరమర్థితో భావగారికిట్లనియె.

*　　　*　　　*　　　*

వ. . . . . . . నెచ్చెలి వెండియు నడుగంగా నా వెండి కోరతో నార గించువాఁడై యుంచుకొని చోడుమీఁది వేఁడుకను భీమేశ్వరుండు తన పూఁజారులు పూజింపఁ దెచ్చిన బంగారుగిన్నె కంగున బైటవేయుటయుఁ బోడగని పుచ్చుకొని య చ్చెలువ యేమనుచున్నది.

*　　　*　　　*　　　*

వ. అని నేరంబు లెంచు పూజారుల వీక్షించి చిరునవ్వు నగి వీరచోడు వినుచున్నది.

మఱిమెరేకులు.

అన్నలారా నన్ను నేరమెన్ననేలా మంచివెండి
గిన్నెఁబుచ్చుకొన్నవాఁడు మున్నె భీమలింగము
గిన్నె దెచ్చి గిన్నె యడుగుకొన్న మేలుగాకదొంగ
వన్నె వెరసి యిచ్చినపుడు విన్నవారుమెత్తురా
దొంగతనముసానెవారి వంగడమున లేదు భీమ
లింగమునకుఁగద్దు వినుగొంగువి? ఇచ్చి తెలిపెద.

*　　　*　　　*　　　*

ద్విపద. అనికొనియాడెడు నవ్వీరచోడుఁ
గనుగొని భీమశంకరుఁ డిట్టులనియె
జలజాతగంధినీ సద్భక్తిఁజూచి
పులగంబు నేభుజింపుట నిక్కవంబు
భక్తవత్సలుఁడనై మరగెడునాకు
శక్తియుఁ గలిమి వంశంబు కారణమె

*　　　*　　　*　　　*

అటుగాన నీవు మహాభక్తురాల . . .
విటు నీ చరిత్రంబు లెల్లనుజూచి
మెచ్చితినో హెూహెూ మేలుమేలింక
నిచ్చెద నీకోర్కె లేమైననడుగు
మనుటయు వీరచోడవ్వ కారుణ్య
వనధియౌ పార్వతీశ్వరుని వీక్షించి

*　　　*　　　*　　　*

మెచ్చి వేఁడుమఁటన్న మేలయ్యెనిపుడు
ఇచ్చోటగూడిన యీ పౌరజనము
లందఱుగొలువ నత్యర్థి కైలాస
కందరంబుననుండఁగా వేట్కగలదు.

*　　　*　　　*　　　*

తో కొనిపొమ్మన్న ధూర్జటియప్పు
డాశాంతి వీర చోడవ్వనుబౌర

జనులను దోకొంచు సంభ్రమలీల
నని మిషుల్గాలువఁ దారాద్రికి నరిగె.

* * * *

క. చాతుర్యంబగు నీకథ, గీతార్థములందు మిగులఁ గీర్తనకెక్కఁగా
ఆతెఱఁగెల్లను నేను బురాతననివహంబు కరుణ రచియిస్తిఁజుమీ.

Colophon :

ద్విపద. అని . . . .

* * * *

చిరతరస్థితి రొంపిచెర్ల నత్యర్థి
నిరవు గైకొను శంకరేశ్వరు పేర
వరగుణోదయుఁడు రేవణ సిద్ధదేవ
గురు సేవకుఁడు శైలకుల పవిత్రుండు
అసమశీలుండు గబ్బయ కూర్మిసుతుఁడు
రసికశేఖరుఁడు గుఱ్ఱము కపోదయ్య
యవిరళభక్తిఁ జోడవ్వచరిత్ర
కవిజనంబులు మెచ్చఁగా రచియించె
నీచమత్కృతి శంకరేశ్వరుకరుణ
నాచంద్రతారార్కమైయుండుఁగాత
నిది విన్న వ్రాసిన నీప్సితార్థములు
సదమల మతులకు సమకూర్చు శివుఁడు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

వీరచోడవ్వ యను శివభక్తురాలి చరిత్ర మిందు వర్ణింపఁబడినది. గుఱ్ఱము చిన కపోతయ్య దీనికిఁ గర్త. ప్రాచీన గేయముల ననుసరించి కవి దీని రచించెనట! రొంపిచర్ల శంకరేశ్వరున కిది యంకితము. విశేషముల కుదాహృత గ్రంథభాగములఁ జూచునది.

ఇందలి గ్రంథాంతరము లివి :—

1 a పాండురంగ మాహాత్మ్యము, 104 a సీతారామాంజనేయ సంవాదము, 162 a మైరావణ చరిత్ర, 208 a రామస్తవరాజము, 281 a భానుమద్విజయము, 328 a ఆత్మానందరసమంజరి (ద్విపద), 399 a అక్కమహాదేవి చరిత్ర, 418 a గురునంబి చరిత్ర, 435 a వేంకటేశ్వర మాహాత్మ్యము, 467 a వేంకటాచల మాహాత్మ్యము.

No. 1941. వీరచోడవ్వ చరిత్ర.

VĪRACŌDAVVA CARITRA,

Substance, palm-leaf. Size 11⅛ × 1¼ inches. Pages, 80. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured and worm-eaten. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

Date of transcription :—Tuesday the seventh day of the first half of the month Caitra in the year Īśvara. Name of Scribe.—Mājēṭi Sarvēśa-lingam.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది నె 1940 రు ప్రతికి మాతృక.

పూర్వమువోలె.

గ్రంథాంతమం దీవ్రాంతగలదు :—

" ఈశ్వరనామ సంవత్సర చయిత్ర శు 7 జయవారం వర్కు మాజేటి సర్వేశలింగం వ్రాసుకున్నాడు."

No. 1942. శారదాకురవంజి.

SĀRADĀKURAVAÑJI.

Substance, palm-leaf. Size, 11¼ × 1⅛ inches. Pages, 20. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 13a of the Ms. described under No. 1849 ante.

Complete.

The story of the marriage of Rukmiṇi is described in this. Fore-telling of events by a soothsayer to Rukmiṇi plays an important part in this.

Vēnkatakṛṣṇaiah son of Pōluganṭi Ciṭṭaya is the author.

Beginning :

శ్రీరమ్యముగుచు వాసికి నెక్కినట్టి
ధారుణీస్థలిని విదర్భదేశమున

పొలుపొందఁ గుండిన పురవరంబనఁగ
నెలమి నాపట్టణం బేలు భీష్మకుఁడు

*　　　*　　　*　　　*

వ. ఇవ్విధంబున జనుదెంచిన యెఱుకతఁ గనుంగొని రుక్మిణీదేవి యెఱుకడుగవలసి శృంగారించుకొనెనటు యెటువలెను,

జంపె, అర్ధచంద్రిక, సౌరాష్ట్ర.

పన్నీట జలకంబు బాగుగానాడెన్
సరిగంచు చీరచుంగులు దీర్చికట్టెన్
తిన్నగా కస్తూరి తిలకంబుదిద్దెన్
తెలివిగలకనుల కంజనరేఖదీర్చెన్.

*　　　*　　　*　　　*

వ. అప్పుడు ఎఱుకత తన యిష్టదైవాలనే దలఁచెనటు యెటువలెను.

అటతాళం, భూపాళి.

శ్రీలముంచు మంచి సతా దవమ్మ
శ్రీరంగ నాంచాయి
పాలకడల ముద్దుపట్టి ఆదలక్ష్మి
బాగుగ వాకియ్యవే,
గొప్ప కన్నులుగల అలమేలుమంగమ్మ
గొబ్బున వాకియ్యవే.
కప్పురగంధిమా యదుగిరినాంచారు
గ్రక్కున వాకియ్యవే.
చక్కెరవిల్తుని గన్న పెరుందేవి
గ్రక్కున వాకియ్యవే.
అక్కర మమ్ముఁ గన్నతల్లి కనకవల్లి
అమృతంపు వాకియ్యవే
చల్లనికృపరంజిల్లెడి సౌందర్య
వల్లెమ్మ వాకియ్యవే.
కొల్లాపురమమ్మ యోకొమ్మకోరిక
కొనసాగ వాకియ్యవే.

End :

మంగళారతి.

కులుకుసిబ్బెపు గబ్బిగుబ్బ చన్నులపైఁట
తొలఁగఁగా గోపాంగనలు గొల్వఁగా

చెలఁగుచు నళ్ళువెన్నెలలు రుక్మిణీదేవి
వలాని పెండ్లాడు జలజాక్షునికిని,
జయమంగళా శుభమంగళా.
తొలుత అర్జునుచేత కలనజేరినయట్టి
చలము రాజులతో ! సారథనుచు
తులువలై గర్వించు దుర్యోధనాదులను
గెలిపించి ధరయేల సలుపుహరికి.
వనరాశిలోనలరు ద్వారకాపురమునను
తనయులును మనుమలును ననఁగిపెనఁగ
కనికరంబులుమాన్చి ననుఁగొల్చువారికిని
దినకోరికల నిచ్చు దేవునికిని జయమంగళం.

ద్విపద.

అనియిట్లు శ్రీరాఘువాధీశుపేర
వనజాతబాంధవ వంశ్యునిపేర
పంకజాక్షునిపేర భవ్యాత్ముపేర
దేవదేవునిపేర దివ్యాత్ముపేర
రావణాంతకుపేర రఘురాముపేర
కోమరొప్ప కేశవగురు మృదుపాద
కమలసేవకుఁడ రాఘవభక్తియుతుఁడ
ధరపోలుగంటి చిట్టయమంత్రిసుతుఁడ
నరసమాంబాత్మజా ? తనూభవుఁడ
వెంకటకృష్ణయ్య విరచించెననఁగ
ప్రచురశారద కొరవంజికట్టణయా
నాచంద్రతారార్కమై యొప్పఁగాక.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇందు రుక్మిణీ కల్యాణ కథ వర్ణింపఁబడినది. పోలుగంటి చిట్టయకుమారుఁడగు వెంకటకృష్ణయ్య దీనికిఁ గర్త. ఇందు రుక్మిణికి ఎఱుకతయెఱుక సెప్పుటకలదు. 'కొరవంజి' యను పేరుగల యక్షగాన భేదములం దెల్లకొఱుకత యెఱుకయుండును.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1849 రు చూచునది.

No. 1943. శారదాకురవంజి.

SĀRADĀKURAVAÑJI.

Substance, palm-leaf. Size, $11\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 20. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1 of the Ms. described under No. 1849 ante.

Incomplete.

Describes the story of the birth of (Bala) Rāma and Kṛṣṇa as sons of Devaki. The name of the author is not known.

Beginning :

. . . ఱుకతబుట్ట చంకను బెట్టుకో - కదియనురువున బురుకనురుపై
గదియవెంటను బెట్టుకో ! వచ్చె నెఱుకతహా.

ద్విపద.

మెఱుఁగులసొమ్ములు మేననటింప - చిఱునవ్వుమొగమునఁ జెంగలింపఁగను
సన్నంపుఁజీరలో జారుఁబయ్యెటలా - చన్నులకాంతిదాఁ జౌకళింపంగ
తిన్ననిమాటలఁ దేనెలూరంగ - నన్నువనడుము దా నసియాడుచుండ

*　　　*　　　*　　　*

వ. మెచ్చుమింగేవునుమ్మి, మీ అవ్వకూతుర, ఆడదైతే కమ్మ, మొగన్న గడ్డమ్ము, వెన్నెతోడఁబుట్టువు, కడుపే సంతానమ్ము, కన్నులే తల్లిదండ్రి, పురుషుఁడే తాళిబొట్టు, చూపుదునే అవ్వ.

End :

ఏకతాళి, పంతువరాళి.

అంతనా నారాదముని అతివేగమునా
కొంతదైన్యమందే దెలిపి అంతరమ్మునా
పల్లజడలు శిరసునందు ఖవిరిగడ్డమూ
తెల్లని మేనికాంతితో నరిగెను దివికీ.

ద్విపద.

అని లోకభక్తమందారుఁడై వెలసి - జనులఁబాలించుచు సరగగూరి
కేశవుండైన క్రైదాశ ? చెన్ననికి - పొసఁగించి తంకితంబుగను శారదకు
కొరవంజి కట్నదాకుంభినిలోన - సరసనత్కవులెల్ల సన్నతించగను
నాచంద్రతారార్కమై యొప్పుఁగాక !

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథారంభ భాగము లేదు. తప్పులు చాలఁగలవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

రామకృష్ణులు దేవకికి జనించు కథ యిందు వర్ణితము. గ్రంథకర్త పేరిందుఁ గానరాదు.

ఇందలి గ్రంథాంతరములకు నె 1849 రు చూచునది.

No. 1944. శివపారిజాతము.

SIVAPĀRIJĀTAMU.

Substance, palm-leaf. Size, 14⅞ × 1¼ inches. Pages, 136. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

The marriage of Siva with Gāuri forms the main theme of the work. The dispute between Ganga and Gauri so common in works of this kind, is found in this, also, and as the yaksaganas are written on the lines of Pārijātāpaharana, they are styled as ' pārijātamu. One Lingamūrti is the author.

Beginning:

ఉమాశంకరా ఉరగభూషణా - కామితఫలదా గంగాధరా
సోమకళాధర శృంగారవైభవా - కామరూపజిత కామహరే
ఇందేలవచ్చేవు అందేలవచ్చేవు - రమ్మనవేవాని రమ్మనవే.

End:

భక్తజనార్తినివారణ శూలధారణ యోగీంద్రహృదయవిహార-జయ, జయ
రమణీయ ఫణిరాజభూషణ పాపశోషణ - కాంచనశైలవాసా, జయ, జయ.

* * * *

కైలాసశైలనికేతనా వృషభకేతనా - కరిచర్మకలిత శరీరా, జయ, జయ
శ్రీలింగమూర్తికవే రిదంకురుతే - ముదముజ్జ్వల మంగళశతం, జయ, జయ.

గ్రంథాంతమందిట్లు గలదు :—

" విశ్వావసునామ సంవత్సరం భాద్రపద శు 6 శుక్రవారం సర్కారు తాళా భక్తుల ఋచ్చి తమ్మునికి నండూరి ఋచ్చన్న శివపారిజాతం వ్రాసి శ్రీ శివార్పితంగాను యిచ్చెను. "

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

శివుఁడు గౌరిని వివాహమాడుట యిందలి ప్రధాన కథ. గంగా గౌరుల సాపత్న్య వివాదాది విషయములు సాధారణముగా యక్షగానములందుండునవి యిందును గలవు. పారిజాతపహరణ కథ ననుకరించి వెలసినవి గావున యక్షగానములు గొన్ని 'పారిజాత' నామాంకితములుగా నున్నవి.' లింగమూర్తి కవి యే తద్గ్రంథ కర్త.

No. 1945. శివపారిజాతము.

SIVAPĀRIJĀTAMU.

Substance, palm-leaf. Size, 12 × 1 inches. Pages, 46. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, too old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

This is not the same as that described under No. 1944 ante. A few Sanskrit verses are found in this.

Beginning :

. . . .

చక్కఁదనముల సౌజన్య శైలకన్య.

సీ. పగడాలజిగిడాల పగడాలతోఁ జేయు - తావిమించిన కావిమోవిగలది
తెలిదమ్మివెలిజిమ్మి బలునెమ్మితోఁగలతో - నీడుగానాడు కెంజాడగలది
వండ్లతో గజనిమ్మపండ్లతో బంగారు - గిండ్లతో బెరయుపాలిండ్లుగలది
సిరిమించి నీలాల సిరివుంచితమ్ము? - పెన్నెరులుగలది?
యింతి ముత్యాలదొంతి చామంతిబంతి - కంతుమదదంతి చెలులమేల్బంతి యీవు
డంతి.

End :

చూర్ణిక.

శ్రీమద్వరశరద భ్రమిభ్రమ భ్రమాపాదిత
రంగదభంగ శృంగారాంగ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు చాలఁగలవు. శైథిల్యము గ్రంథ పాతములు గలవు.

ఇందు శివుఁడు గౌరిని వివాహమాడు కథ వర్ణింపఁబడినది. సంస్కృత శ్లోకము లక్కడక్కడ గలవు. నె 1944 రున వర్ణితమయిన గ్రంథము వేఱు. ఇది వేఱు.

గ్రంథాంతమందీవ్రాఁత గలదు.

"పరాభవనామ సంవత్సరం చిత్రి నెల 16 బుధవారం మధ్యాహ్నం మీఁదట వ్రాశినది."

No. 1946. సముద్రమథనము.

SAMUDRAMATHANAMU.

Substance, plam-leaf. Size, 16⅝ × 1⅜ inches. Pages, 56. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 15 *a*. The other works herein are-Gollavēṣakatha 1 *a*, Sankirnageyamulu 43 *a*.

Complete.

It is similar to the works described under the titles "గొల్ల వేషకథ" "గొల్ల కలాపము." In this a close similarity is brought about between the churning of curds, and selling of buttermilk by the shepherd girl and the churning of the ocean of milk by Dēvas and Asuras and the distribution of nectar by Mohini. The name of the author is not known.

Beginning :

ద్విపద.

గొనకొని చెలి నేఁడు కోరియడిగితి - వరవింద దళనేత్రి యాదికాలమున
సుఱుతుగా మాయింటిగోవులు పెక్కు - గలవన్ని వర్ణింపఁగమలజుకైనఁ
గొలఁదిగాదోయమ్మ కొమరొప్పవినుము - మరిమాకు నాపాడి మొదవులఁ జేరి
పితుక నశక్యమై పేర్మిని మిగులఁ - జెలరేగి పొదుగులు చేపులుపుట్టి
తొలఁగక పాలన్ని తొడలపైఁ గుఱియ - నవి నేలయేఱులై యవనిపైఁ బాఱఁ
బాలజలధియనంగఁ బ్రఖ్యాతిగాంచె - బాలరో మఱితేట పడవివరింతు
నంతటఁ గొన్నాళ్ల కసురులు సురలు - మంతనంబునఁ జాల మది నూహచేసి
యమృతార్థులై వ్రాని యాయబ్ధిదరువ - చలరేగి మందరా చలకవ్వమూన
పురికొల్పి దుగ్ధమున భూరిభుజంగ - వాసుకి త్రాడుగా జుట్టి దట్టంపుగమాని
గూడు కాదుగ్ధాబ్ధి గుభగుభదరూచ - నందులో జనియించె హాలాహలంబు
పొందుగా భూతేశు పుచ్చుకొనెనపుడు - అందులో జనియించె నాదిలక్ష్మియును
గందువతో విష్ణుగనుఁగొనెనపుడు - అందులో జనియించె నతిసుందరముగఁ
జందమామనువాఁడు జగతిభాసిల్లె - అలరంగనుచ్చైశ్ర వైరావతంబు
కామధేనువు మొదల్గలయప్సరసలు - ఇంద్రుండుగనుఁగొనె నిందుముఖులార
అందులో జనియించె నలరంగఁదార - వాలిసుగ్రీవులు వరుసఁగైకొనిరి
అందులో జనియించె నమృతంబయపుడు - అందుకై కలహించి రసురులు సురలు
అదిమాన్ప విష్ణుండు ఆక్షణమునందు - అందముగ మోహినై యచటికివచ్చి
అసురులకేటించి అమృతంబయపుడు - సురలకుయిచ్చెను చోద్యంబుగాను.

End :

క. దానవు లమృతముద్రావం - బూనిపయోరాశి దరచిపొంగలినమాడ్కిన్
శ్రీనాథుపరాఙ్ముఖులగు - హీనులుపొందంగఁజాల రిష్టార్థములన్.

క. శోధించె జలమునమృతము - సాధించి నిలింపవైరి చక్షుర్గతులన్
బాధించి సురలకిడిహరి - బోధించి ఖగేంద్రు నెక్కిపోయెన రేంద్రా.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

గొల్లలు పిదిపికినపాలే క్షీరసముద్రము కాగా దానిని దేవాసురులు మథనముచేయుట, అందు అమృతము ఉద్భవించుట అను కథ యిందు వర్ణితము. గొల్ల కలాపము గొల్ల వేష కథ అను పేరఁగల యక్షగానరచనలలో నిది యొకటి. పాలుపెరుగులను మథించి గొల్లపడుచు చల్లచేసి విక్రయించుట క్షీరసముద్ర మథనముచేసి అమృతముఁబుట్టించి మోహిని పంచిపెట్టుట పోల్కి గాఁగానఁబడును. గ్రంథకర్త పేరిందుఁగానరాదు.

ఇందలి గ్రంథాంతరములు.

1*a* గొల్లవేష కథ, 43*a* సంకీర్ణగేయములు.

No. 1947. సముద్రమథనము.

SAMUDRAMATHANAMU.

Substance, palm-leaf. **Size**, $16\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. **Pages**, 18. **Lines**, 5 on a page. **Character**, Telugu. **Condition**, injured. **Appearance**, very old. **Mode of writing**, fair but full of mistakes.

Begins on fol. 15 *a*. The other work herein is-Gollavēṣakatha 1 *a*.

Incomplete.

Similar to the work described under No. 1946 ante. But this is written in Dvipada and does not contain songs (daruvulu). Timmaya of Ātrēyapuram is supposed to be the author.

Beginning :

తే. కప్పురపుపల్కులాకకొన్నిగల్పినట్టు - పరిమళించెడి మాచల్లధరణిలోన
విదితముగఁజుట్టు విధముచెప్పెదను వినవె - యంతకంతకు భాగవతార్థముగను.

ద్విపద.

శ్రీకనత్కనకచిత్రిత రత్నకాండ - చాకచక్యోజ్జ్వలత్స భనిభకామ
ధేనువుల్నందినీ ధేనువుల్తేచ - రీ నిర్జరీకిన్నరీ నాగకీను
ద్రదులపంచక మునర్ణవనదీనదము - లుద్రులహర్నిశ లాసంధ్యపృథ్వి
యప్పులుతేజో నిలాకాశములును - దప్పకమూర్తివంతంబులై కొలువ
హితపురోహిత సమాహితచిత్తగురువులు - జతజయంతుఁడు దేవసంఘములెసఁగ
నిచ్ఛావిహారార్థ మింద్రుఁడావేళ - స్వచ్ఛమా గుజరాతిజాతిరత్నాల
బాహుపురుల్ బాజుబందులుగట్టి - మోహనమాలిక ముత్యాలపేరు
నింద్రనీలపుపేరు లెన్నికయైన - చంద్రహారాలు వజ్రపుపల్కసరులు

కెంపురాపచ్చల కీలుకడాలు - తంపివేసినపైఁడి తగటుకటారి
మగరాల్కిరీటము మణికుండలములు - పగతోజరీశాలు పలెవాటువేసి
సొగసుగాఁబచ్చి కస్తురిబొట్టుపెట్టి - వేగము(గ) నొకచేత వేత్రంబుఁబట్టి
కొలువునవింతగాఁ గూర్చున్నయెడను - నేఁమిఁదా దూర్వాసుఁడేతేర.

End :

ద్విపద.

అది లయకాలఫాలాక్షి శతము - తదపసరాగ్ని శతద్వమత
వేత్రాగ్రముగు పగల్వెలుఁగులరేని - లక్షలరీతి దుర్లక్ష్యంబునగుచుఁ
దుదిరేయిరేఁగిన తోల్కార్మొగిళ్ల - రొదఁబడు పిడుగులట్లుద్భుదర్బుదముల
కాజీవపంచ మహాభూతములును - దేజోమయంబైన తీరునఁబెటిలి
గభగుభ చిటచిట పొగమిడుంగురులు - భగభగ మంటలేర్పడఁగల్కికాండ
దిగుచోట జనియించి తీవ్రకీలలును - దెరగప్పినిట్లు దిగ్దేశదేశములు
వడవడవడఁక దేవవ్రజాసురలు - ముడివడ . . . . .

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

ఇది నెం 1946 రున వర్ణితయిన గ్రంథమును బోలినదే. ఇందు భాగవతమందలి సముద్రమథన కథాభాగము ద్విపదరచనమును గూర్చఁబడినది. ఇది నెం 1946 రున వర్ణితమగు గ్రంథమున నున్నట్లిందు దరువులు లేవు. గొల్లవేష కథతో దీనికి సంబంధముగలదు. ఇది బహుశః ఆత్రేయపురపు తిమ్మయ రచియించినది యగును.

ఇందలి గ్రంథాంతరము

1a గొల్లవేష కథ.

No. 1948. సముద్రమథనము.

SAMUDRAMATHANAMU.

Substance, paper. Size, 11¾ × 8¼ inches. Pages, 15. Lines, 27 on a page. Character, Telugu. Condition, fair. Appearance, not old. Mode of writing, good but full of mistakes.

Begins on fol. 263 *a* of the Ms. described under No. 1861 ante.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తుద పట్టు కొంత కొఱఁతగా నున్నది. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతములకు నెం. 1861 చూచునది.

No. 1949. సముద్రమథనము.

SAMUDRAMATHANAMU.

Substance, palm-leaf. Size, $16\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 43. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but too full of mistakes.

Begins on fol. 15a.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1950. సముద్రమథనము.

SAMUDRAMATHANAMU.

Substance, palm-leaf. Size, $12\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 22. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair, but full of mistakes.

Begins on fol. 8b. of the Ms. described under No. 1946.

Incomplete. Leaves 9, 10, 11, 12 & 15 are wanting.

The churning of the ocean of milk by Dēvas and Asuras is described herein. The name of the author is not found in this.

Beginning :

స్రగ్ధర. శ్రీమద్గౌరీశ మీశం శ్రితజనవిలస త్కల్పభూజం వృషాంకం
నామస్తుత్యైక దేవాద్యఖిలవృజినవిచ్ఛేదదక్షం శుభాక్షమ్
భీమం భీమాట్టహాసం వరదమభినవేందూజ్జ్వలాకారదేహం
శ్యామాంభోవాహ కంఠచ్ఛవిమనిశమహం రాజలింగం భజామి.

*　　　*　　　*　　　*

మ. విను మున్నేటికిదర్పపాలకడలి న్విష్ణుండు కూర్మాకృతిన్
వనధింజొచ్చి యదెట్లు మోసె బలుకవ్వంబైన శైలంబు దే
వనికాయం బమృతంబునెట్లు వడసెన్ వారాశి నేమేమి సం
జనితంబయ్యె మునీంద్ర చోద్యముగదా సర్వంబుఁ జెప్పంగదేఁ.

వ. అనిపల్కి కొల్వుకూటంబున ససుర నికర పరివృతుండై నఖిలలోకరాజ్యలక్ష్మీసమేతుండై యఖిల విబుధవిజయాహంకారనిజాలంకారుండై సుఖంబున్న విరోచననం

దనుంగని శచీవిభుండు పరమసంచిత్రుండునుంబోలె సాంత్వనవచనంబుల శాంతిం బొం దించె.

. . . .

క. ఎడమ కుడిమునువు దిరుగును - గుడినెడమల వెనుకc దిరుగుc గులగిరి కడలిన్
కడలెడల సురలు నసురలుc - దొడితొడి ఫణిగుణము మొదలు తుదియును దిగు వన్.

దరువు॥ ఎడమా కుడిమునుపూ దిరుగూనమ్మా యా మందరాద్రి
కుడియెడమా వెనుకా దిరుగూనమ్మా॥ ఎడ॥
వడిగొని కులగిరి నుడివడి దిరుగcగ.
బెడిదపురవమునc బుడమి వడంకcగ॥ ఎడ॥
సారసమునకై క్షీరసాగరము
కోరికతో సుర లసురలు దరువcగ॥ ఎడ॥

. . . .

End :

క. ఒలపగు సురవునc బిలుcదను - నెలితోcకయు ముఖమునిరియు నిర్మలజరముల్
కులుచ చెవులుc దెలిగన్నులు - తెలుచగు నందంబుతోడc దగునా హరికిన్.

వ. అంతనా పాలకుప్పయందు.

క. దంతచతుష్టాహతిశైలాంతంబులు విఱిగిపడcగ నవధూతకు భృ
త్యాంతంబగు నైరావత - దంతావళముద్భవించె ధరణీనాథా !.

(వి.వి.)—

అసమగ్రము. గ్రంథపాతములు చాలc గలవు. 9, 10, 11, 12, 15 ఆకులు పోయినవి. వ్రాcత తిన్ననిదే. తప్పులు హెచ్చు.

దేవాసురులు క్షీరసాగరమును మథించు కథ యిందు వర్ణితము. కర్త పేరిందుc గానరాదు.

ఇది నెం 1946 రున వర్ణితమయిన గ్రంథమును బోలినదే.

No. 1951, సవతులకయ్యము.

SAVATULAKAYYAMU.

Substance, palm-leaf. Size, 15⅛ × 3⅛ inches. Pages, 15. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, not bad but full of mistakes.

Begins on fol. 18 a. The other works herein are. Rukmiṇīvēṣakatha 1a. Jalakrīda 8b. Erukulavēṣakatha 31a.

Complete.

The quarrel common between two co-wives (Rukmiṇi and Satyabhāma) is described herein. The name of the author is not known.

Beginning:

నీకంటెన్ నైనరాత్మ నాకుఁ గలదా నిక్కంబు లెల్లప్పుడున్
రాకాపూర్ణశశాంకబింబవదనా రామామణీబాలికా
ఓ కంజాక్షిరో మన్మథుండెటులు పై నోర్వంగనుం జాలఁడే
కాకీకోకిలచందమాయెఁగదవే కాంతా మన స్నేహముల్ !

*   *   *   *

పణఁతి రుక్మిణి సత్యభామను జూచి
చిడిముడిపాటుతోఁ జెయ్యెత్తి పిలిచి
ఓసి నా ముందఱ నోడక నిలిచి
వాసిగలదానివలె వదరెద వీవు !
కయ్యాన కిప్పుడు కాలుదువ్వుచును
మొగునిచేఁ గాళ్లకు మ్రొక్కించుకొనుచు
శాపనగొట్టువా సవతివా నీవు
నన్ను నిన్నునుజూడ నరులకే తెలును
పుడమిలో నెక్కడ పుట్టుట యెఱుఁగ
అనిన రుక్మిణిదేవి యాడుమాటలకు
విను సత్యభామ తా వెలఁది కిట్లనియె
మావరుస మాగుణము మా పెద్దతనము
చపలాక్షి నీతోడఁ జెప్పితినటవె
వచ్చె పాతరకత్తెవలెను వచ్చెదవు !

వి-వి.)—

అసమగ్రము.

End :

ఎన్నడూ సేవించలేదిత డెవ్వరే ఓ అక్కరో
తిన్ననీమా దీవికొండా చెన్నకృష్ణుడె చెల్లెలా :

*   *   *   *

చెన్నుమీర చేతనంటు కున్నదేమే యక్కరో
వెన్నుడూ వెలయాపూరించే వేణునాదమె చెల్లెలా !
భుజములా మెరయూచున్నవియేమె అక్కరో
శరణంటే కాచేటి శంఖుచక్రమూలె చెల్లెలా !

ఎక్కువైనా సుందరూడూ ఈతఁడెవరే అక్కరో
చక్కనీ విడియాపూరి చెన్నకృష్ణుఁడె చెల్లెలా !
నీటుగా తొడలయందూ నీలచున్న డె యక్కరో
మానకలలెన ? శ్రీ లక్ష్మిఅమ్మవారెవో చెల్లెలా !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సవతుల (రుక్మిణి సత్యభామల) సంవాదమిందుఁ గలదు. కర్త పేరెరుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములివి :—

1a రుక్మిణీవేషకథ, 8b జలక్రీడ, 31a ఎరుకులవేషకథ.

No. 1952. సవతులకయ్యము.

SAVATULAKAYYAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 11. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, not bad but full of mistakes.

Begins on fol. 15a. The other works herein are Rukminīvēṣakatha 1a, Jalakrīda 9 b.

Complete.

The dispute between Rukmini and Satyabhāma is described in this The name of the author is not known.

Beginning :

కాకః కృష్ణఃపికః కృష్ణః
కో భేదః పికకాకయోః
వసంతకాలే సంప్రాప్తే
కాకః కాకః పికః పికః॥

. . . .

ద్వి॥ పడతి రుక్మిణి సత్యభామనుజూచి
చిడిముడిపాటుతోఁ జేయెత్తి పిలిచి
యాసి నాముందర నోడక నిలిచి
బాసికలదానివలె వదరెద వీవు
ఏయ్యాని కిప్పుడు కాలుద్రవ్వుచును
ముగని చేతాళ్లకు మ్రొక్కించుకొనుచు
కాపనగొట్టువా సవతివా నీవు
నన్నునిన్నునుజూడ నరులకే తెలియు

End :

మంచిదికానిత్యో రుక్మిణీ
వేలుఁంచలేవు సత్యభామరో
తుంగాలు దూలాలౌనటే, ఓసి
పరిగడ్డివాసాలౌనటే, మా
ధవునిచెంతకు జేరనియ్యవేలాగు
తాళవేనను సడ్డసేయవా
కొన్నాళ్లు నా పంచ నీగుచుపొంచు
లున్నదానవుగావ త్రాగుచు
గదిమితె నాగుండె లదరునా ఆదిమి
గదసి తాకిన కొండలదరునా॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

రుక్మిణీసత్యభామల సాపత్న్య వివాదమిందు ససిగా వర్ణింపఁబడినది. గ్రంథకర్త పేరెరుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములివి :—

1a రుక్మిణీవేషకథ, 9a జలక్రీడ.

No. 1953 సాంబశివవిలాసము.

SAMBAŚIVAVILĀSAMU.

Substance, paper. Size, 12¾ × 8 inches. **Pages, 25. Lines, 21 on a page. Character, Telugu.** Condition, fair. Appearance, old. **Mode of writing, good but not free from mistakes.**

Begins on fol. 180a of the ms. described under No. 1762 ante.

Complete.

The marriage of God Lakṣmaṇēśvara (Siva) with Ganga, the dispute between Ganga and Gauri, the two wives of Śiva and how Śiva settles their dispute form the theme of the work. Lakṣmanēśvaramu is a village at the meeting of Vasiṣṭha, a branch of river Godavari, with the sea.

Beginning :

శ్రీలు మెఱయఁగ భక్తజనపరి
పాలుఁడనఁదగు పట్టిసాచల
మేలుసామిని భద్రకాళీ లోలుఁదలఁతుఁ

*　　*　　*　　*

వ. అని యిష్టదేవతాప్రార్థనంబు చేసి నాపచరింపంబూనిన సాంబశివవిలాసంబను సంగీతప్రబంధంబునకుం గథాక్రమం బెటువలెను.

ద్వి॥ . . . .

ఉన్న లక్ష్మణుకోర్కి నొనగూర్పఁ దలఁచి
వన్నెమీఱఁగ నందివాహనారూఢుఁ
డైవచ్చి యతనిఁ గృతార్థుఁ గావించి
యీ వసుంధర లక్ష్మణేశ్వరుం డనఁగఁ
జనువసిష్టాతీర సంగమప్రాంత
మునవొప్పు పట్టణంబునను శ్రీ లక్ష్మ
ణేశ్వరంబనఁగఁ బేరన్నికకెక్కి
శాశ్వతైశ్వర్య ప్రశస్తిమీఱంగ
* * * *
అని శంబుదుర్గాసమన్వితుండగుచు
ననురూపభోగంబు లందుచునుండె

End:

ఈలాగు కలహించు నిర్వురఁ జూచి
శ్రీ లక్ష్మణేశుండు చిరునవ్వునవ్వి
యేల వాదించెద రెలనాఁగలార
మీలోన మీకిట్లు మెఱమెఱల్ దగునె
ఒకచోట జనియించి యొక్కనిఁ జెంది
యకట మీ రొద్దికయై యుండవలదె
అనుచు నిద్దరును గాఢాలింగనమున
* * * *
తప్పక గంగను దలయందు నిలిపి
యప్పుడు గౌరికి నర్థాంగ మొసఁగి
యొలమితో నర్థనారీశ్వరవేష
మలరారఁ గ్రీడించె నాశ్చర్యలీల
* * * *

వ. ఇట్లు లీలావినోదపరాయణుండైన సాంబశివు నెదుట రంభాదికాంతలు వినోదంబున నృత్యంబులు సలిపిరందు నవతాళకు యెటువంటిది.

గోపీ కాంభోది.

తానెల్లా దధిమిధిమికి తక్క తకుందధికిటతక్క॥ తానెల్లా॥
వారణదనుజనివారణ మోక్షకారణ
హాలాహలవిదారణ తక్కతం తంబానతంబాన

తంధనా హరినందనా తనుభూతిచందనా
పావనము నీకృప భావనా నందివాహనా
విలసితపావనా॥ తానెలో॥

* * * *

గీ. గౌరికిని గామవైరికిఁ గలహమొకటి - తారసిలఁజేసి యంతటఁ దనివిసనక
గంగనెసకొల్పి గౌరిపైఁ గవయఁజేతు - ననుతలంపున నారదుం డతిరయమున.

వ. గంగ సమీపంబునకు వచ్చుచు.

. . . .

నిను నిట్లు మోహంబునిధిపాలు చేసి
చనినయామాయల జంగంబు తెలియఁగు
తెలుపవచ్చితి నీకుఁ దేటతెల్లముగ
లలనరో యాతండు లక్ష్మణేశ్వరుఁడు
కపటవేషమున నీకడ విహరించి
ఇపుడలచోటను హిమగిరికన్యఁ
దవిలియున్నాఁడు నిన్ దలఁపఁడింతైన
నవుఁగాని మో యమ్మ యతఁడేమి సేయు
నాగౌరిమాట గా దనఁగ శక్యంబె
యాగర్వమేమని యనవచ్చుఁ దనకు
నైనవచ్చు వనితలే జెల్లలోకముల
ననుచుఁ గేరుచుఁ బగ్గెలాడుచునుండు
నదిగాన నీవిపు డచటికి నేఁగి
మదిరాక్షి గర్వంబు మాన్పి నీ ప్రియుని
వేగమే వశముగావించుకొమ్మింక
జాగు వద్దని చెప్పి చనియె నా తపసి

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. మదరాసు జర్నల్ 30 వ సంచిక 71 పుటలో 'టేలర్' వ్రాసిన యీ గ్రంథచరిత్రకలదనియు, ఈ ప్రతి 1842 వ సం॥ జూలై 8 వ తేదిని ముగిసినదనియు, బ్రౌనుదొరగారు పెన్సిలుతో ఎడనెడ వ్రాసిరి.

లక్ష్మణేశ్వరస్వామియను పేరఁ బరగిన శివుఁడు గంగనువలచి వివాహమాడుటయు, గంగాగౌరుల సవతిపోరాటమును శివుఁడు వారల సమాధానపరుచుటయు, నీ యక్షగాన మందలి కథ. వశిష్ఠాసాగరసంగమప్రాంతమునఁగల లక్ష్మణేశ్వరమను గ్రామమున వెలసిన

లక్ష్మణేశ్వరస్వామి యేతత్కృతినాయకుఁడు. పశ్చిమ గోదావరీ నదిపాయలలోనొక్కటి లక్ష్మణస్వామికోర్కి దిర్పవచ్చినవాఁడు గాన యా స్వామికి లక్ష్మణేశ్వరుఁడని పేరయ్యె నట.

ఇందలి గ్రంథాంతరమును నెం 1762 రున జూచునది.

No. 1954. సాంబశివ విలాసము.

SAMBAŚIVA VILASAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 41. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

గ్రంథాంతరమందిట్లు వ్రాఁతగలదు :—

" సాంబశివ విలాసం సంపూర్ణంగా పైడిముక్కుల సర్లయ్య వ్రాసెను. "

No. 1955. సత్రాజితీ పరిణయము.

SATRĀJITĪ PARIṆAYAMU.

Substance, palm-leaf. Size, $10\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 26. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

The marriage of Sri Kṛṣṇa with Satrājiti is described in this. The name of the author is not known.

Beginning:

ద్విపద.

జలజాక్షి వినవేనా జన్మదేశంబు-నయమైన ద్వారకా నగరంబునందు
దయశాలి గలఁడు సత్రాజిత్తుడనఁగ - నతనికి వరపుత్త్రినైయుండు నేను
అతిభక్తి సూర్యునియందు మా తండ్రి - నిరతుఁడై నడవంగ నెమ్మి సూర్యుండు
వర శమంతకమణివరదుఁడై యిచ్చె.

End:

అవునయ్యా ! శ్రీకృష్ణ ! అవతారమూర్తి - నవమన్మథాకార నవనీతచోర
ననుకాల నమ్మించి ననువిడనాడి - దానితోఁ గూడుండఁదగునయ్యా నీకు
పదివేల వనితల భ్రమతలఁ జెంది.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది గాదు. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సాత్రాజితిని శ్రీకృష్ణుఁడు పెండ్లియాడు కథయిందు వర్ణితము. కర్తపేరెఱుఁగరాదు.

No. 1956. సారంగధర నాటకము.

SĀRANGADHARA NĀṬAKAMU.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 8\frac{1}{4}$ inches. Pages, 41. Lines, 30 on a page. Character, Telugu. Condition, fair, Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 114 (*a*) of the ms. described under No. 1847 ante. Complete.

The well-known story of Sārangadhara is described in this. One Subbarāyadu, son of Venkataramayya of Haritasagotra is the author.

Beginning :

ద్విపద. శ్రీరమానాథు సిత్క్షేపకందరుని - సారెకు నుతియించి సారంగధరుని
చారిత్రమంతయు సరినాటకముగఁ - గోరినే వినిపింతు ధారుణీశ్రేణిన.

వ. అని తన కభీష్టవర వరప్రముఖులైన గణనాయక వెంకటేశ్వరుల నేమని వర్ణింపుచున్నాడు.

నాటరాగం॥ దర్వు.

శరణుశరణు సురేంద్రవందిత - శరణు శ్రీహరివందితా
శరణు పార్వతి తనయ నీకును - శరణు శ్రీగణనాయకా
వేదశాస్త్రపురాణభరతము - వివిధనాటకములకునూ
ఆదిగాగల విద్యలకు గురు - వౌదు శ్రీగణనాయకా॥ శరణు.
యెన్నగలప్రహ్లాదముఖ్యులు - యెలమితో మిము గొలువగా
విన్నపము వినవయ్య శ్రీహరి వెంకటాచలవల్లభా॥ శరణు.

. . . .

వ. అనిన యివ్విధంబున గణనాయక వెంకటేశ్వరులనుతియించి ఆదిమహాకవుల దలంచి నా నేర్చుతెరంగున నే కావించు నీ సారంగధరుని నాటకంబునకు కథాక్రమం బెట్టిదనినా.

ద్విపద. రాజిల్లు తన నగరంబులోపలను – రాజనరేంద్రుండు రాజులుకొల్వ

. . . .

నా యడచెయికాళ్లు నపుడు తియ్యగను – మాయపై శిద్ధులు మతియందువచ్చి

. . . .

కని యిట్టి కథనాటకంబుగా నేను – వినుపింతు భువిలోను విఖ్యాతిగాను.

వ. అపుడా సమయంబున యెలాగంటె ఆయొక్క రాజమహేంద్రపురి పట్టణమందు వుండేటి క్షత్రియ వంశంబులోన శంతనమహారాజు, ఆ శంతన మహారాజు గర్భసుధాకరుడు చిత్రవిచిత్ర మహారాజు . . . . . రాజనరేంద్రుని గర్భసుధాకరుడు చక్కని సారంగధరుడు, ఆ సారంగధరుని చరిత్రంబు నాటకంబుగా వినుపిస్తున్నాను, యీ సభలోవుండే మహానుభావులెల్లా, తప్పులుండినగాని వొప్పుకుని చూడ నవధరించరయాసభా.

ఆ సమయంబున రాజనరేంద్రుని ఆస్థానంబునకు పిన్న, పెద్దయైన కోలగీతడొచ్చె మార్గంబెట్టువలెను.

ద్విపద. పట్టెనామము బెట్టు భాగుగారగను

. . . .

కట్టికకువాడొచ్చె కడువేడ్కతోను.

దర్వు. . . . .

వ. హాహా రారా వోరియన్న కోలగీత యెక్కడానుంచి యెక్కడికి వచ్చినావు చెప్పరావోరి, అయితె చెప్పెనుగాని మీరెవ్వరోయీ, మేము విద్వాంసులుకాదటరా, ఛీఛీ నిత్యానస్తువైతె మీ మొఖమె చూడరాదు, పోరోయి మేము భాగవతులు కాదటరా, అయితె కాస్త తిరగండిచూతాము, యెందుకురావోరి, కోతులంటిరె తోక వున్నందో లేదో చూతాముగాని, ఛీ భ్రష్టా అదేమిమాటలు నీవు యెందుకువచ్చినావు చెప్పరావోరి, ఆయొక్క రాజనరేంద్రుండు కొలువుకు వస్తున్నాడని కొలువుకూటం చేయించవస్తినో యన్నా.

End :

మంగళం.

జయమంగళం నిత్యశుభమంగళం.

మంగళము శృంగార మహేంద్రనిలయునకు

మంగళం కరుణాంత రంగునకును
మంగళం బహుకీర్తి సంగరోజ్జ్వలునకును
మంగళం మకుటోత్త మాంగునకుసూ॥ జయ॥
రాజవంశాగ్రణికి రాజీవనేత్రునకు
రాజనరేంద్రునికి రాజమణికి
తేజరిల్లు రత్నాంగి దేవితోడనుగూడి
భూజనంబులబ్రోచు భూమిపతికి॥ జయ॥

* * * *

Colophon :

ద్విపద.

ఆనిత్రిలోకేశు గంగాధరుపేర - వనజాక్షుసఖుపేర వరదునిపేర
నందివాహనుపేర నలినా(క్ష)క్షుపేర - బృందారకేశుకు భీమేశుపేర
బరగునంకితముగా భావించి దీని - కరమొప్పగాజూడ కడుసంభ్రమునను
అరియ హరితస గోత్రోద్భవుడైన - రయ వెంకట్రామతనయుడు అంత
సురచిరముగనండ్లు సుబ్బరాయుడునూ - విరచించినాడనే వేడ్కతోడుతను
సాటిలేనట్టి యీ సారంగధరుని - మేటిచరిత్రంబు నాటకంబుగను
మనమున సంతోష మహిమలుప్పొంగ్గ - వినిపించినాడను విఖ్యాతిగాను
యీ నాటకముబాడ యెవ్వారాడినాను - ఆ నీలకంఠుండు అఖిలపరంబు
లొసగును మరియు భూలోకంబునందు - పొసగిన యీ కథ పొలుపొందు
[చుండు.

(వి.వి.).—

సమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ప్రసిద్ధమైన సారంగధరోపాఖ్యాన కథ యిందు వర్ణితమయినది. హరితసగోత్రుండును వేంకటరామయ్య కుమారుఁడును నగు సుబ్బరాయఁడు దీనికిఁ గర్త.

ఇందలి గ్రంథాంతరములకు నె 1847 రు చూచునది.

No. 1957. సారంగధర నాటకము.

SĀRANGADHARA NĀTAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 84. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు చాల హెచ్చు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమునందీవ్రాఁత గలదు:—

